Pubilshed from Kakinada

PRGI NO : APTEL/25/A1471

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 256 Issue No.256 | శనివారం Saturday | నవంబర్ 1, 2025 1 November 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## పటేల్ అభిప్రాయాలను గౌరవిస్తే ఆర్ఎస్ఎస్‌ను నిషేధించాలి

### కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

ప్రజాభూమి ప్రతినిధి,న్యూఢిల్లీ : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను నిషేధించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మరోసారి పిలుపునిచ్చారు. భారతదేశంలో ప్రస్తుత శాంతిభద్రతల స్థితికి బిజెపి, ఆర్ఎస్ఎస్‌లే కారణమని ఆయన విమర్శించారు. ప్రధాని నరేంద్రమోడీ నిజంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ అభిప్రాయాలను, ఆదర్శాలను గౌరవిస్తే.. ఆయన ఆర్ఎస్ఎస్‌ని నిషేధించాలని నిర్ణయం తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. శుక్రవారంయ ఆయన మీడియాతో మాట్లాడుతూ..

# రాజధానిలో రాజీలేదు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఐదు కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నిర్మాణం ఆలస్యం కాకుండా చూడాలని నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం చాలా వేగవంతం గా జరగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. నిర్దేశించుకున్న లక్ష్యానికి నిర్మాణాలు పూర్తి కావాలని చెప్పారు.

- నిర్మాణ పనులు ఆలస్యం కాకూడదు
- సమయానికి పనులు పూర్తి కావాలి
- పెండింగులో ఉన్న రిటర్నబుల్ ప్లాట్లను త్వరగా రిజిస్ట్రేషన్ చేయాలి
- సీఆర్డీఏ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



రాజధాని నిర్మాణ పనుల పురోగతి, బ్యూటిఫికేషన్, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఏయే నిర్మాణాలను ఎంత వరకు పూర్తి చేశారు..? వర్క్ ఫోర్స్ ఏ మేరకు ఉంది..? నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్, మెషినరీని ఆయా సంస్థలు ఏ మేరకు సమకూర్చుకున్నాయనేదానిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

2 పేజీలో..

# భారత్, అమెరికాల మధ్య 10 ఏళ్ల రక్షణ ఒప్పందం

### రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్



ప్రజాభూమి ప్రతినిధి, కౌలాలంపూర్ : భారత్, అమెరికాల మధ్య 10ఏళ్ల రక్షణ ఒప్పందం కుదిరింది. ఇరుదేశాల మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక సంబంధాలకు ఇది ఒక సంకేతంగా రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం పేర్కొన్నారు. మలేషియాలో ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం జరుగుతున్న సంగతి తెలిసిందే. కౌలాలంపూర్‌లో రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్‌లు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు రక్షణ ఒప్పందంపై సంతకం చేశారు. 10ఏళ్ల అమెరికా -భారత్ ప్రధాన రక్షణ భాగస్వామ్యం కోసం ముసాయిదాపై సంతకం చేశామని, ఇది ఇప్పటికే బలమైన మా రక్షణ భాగస్వామ్యంలో కొత్త శకానికి నాంది పలుకుతుందని సమావేశం అనంతరం రాజ్‌నాథ్ సింగ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ ఒప్పందం భారత్-అమెరికా రక్షణ సంబంధాలన్నింటిలోనూ విధాన దిశానిర్దేశం చేస్తుందని రక్షణ మంత్రి అన్నారు. ద్వైపాక్షిక సంబంధాల్లో రక్షణ మూల స్తంభంగా ఉందని,

2 లో..



### షార్ నుండి ఎల్వీఎం3 మిషన్ 5


# రాకెట్ ప్రయోగం

ప్రజాభూమి ప్రతినిధి, సూళ్లూరుపేట : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ నవంబర్ 2న ఎల్వీఎం3 రాకెట్ ప్రయోగానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తుంది. శ్రీహరికోట నుండి జరిగే ఎల్వీఎం3 రాకెట్ ప్రయోగం ద్వారా ఇస్రో సీఎంఎస్ 03 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించనుంది. సిఎంఎస్ 03 అనేది బహుళ బ్యాండ్ కమ్యూనికేషన్ ఉపగ్రహం. ఇది భారత భూభాగంతో సహా విస్తృత సముద్ర ప్రాంతంలో సేవలను అందిస్తుంది. దాదాపు 4400 కిలోల బరువు ఉన్న సిఎంఎస్03 భారత్ నేల నుండి జియో సింక్రోనస్ ట్రాన్స్ ఫర్ ఆర్బిట్( జిటిఓ)కి ప్రయోగించబడే అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం అవుతుంది. చంద్రయాన్ 3 ప్రయోగానికి కీలకంగా పనిచేసిన మొదటి ఎల్ వి ఎం 3 రాకెట్ ను ఈ ప్రయోగంలో ఉపయోగిస్తున్నారు. ఉపగ్రహాన్ని రాకెట్ తో అనుసంధానం చేసి ఫ్రీ లాంచ్ ప్రయోగ వేదికకు తరలించి అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నారు.

2 పేజీలో..

# రైతన్నకు ఏ కష్టం రాకూడదు

- రైతు శ్రేయస్సు ముఖ్యం
- పంటపొలాల్లో యుద్ధప్రాతిపదికన నీటి నిల్వలు మళ్లింపు చేయాలి
- శాటిలైట్ చిత్రాలతో గుర్తించండి
- 24 గంటల్లో పూర్తి కార్యాచరణ అమలు చేయాలి
- ఆస్తి నష్టంపై కేంద్రానికి ప్రాథమిక నివేదిక సమర్పించండి
- తుఫాన్ విధుల్లో ప్రతిభ చూపిన 100 మందికి సన్మానం
- టెలి కాన్ఫరెన్స్‌లో అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం



ప్రజాభూమి ప్రతినిది,అమరావతి : దేశానికి పట్టడన్నము పెట్టె రైతన్నకుఏ కష్టం రాకుండా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు మొంథా తుఫాన్‌తో నీట మునిగిన పంట పొలాలను యుద్ధప్రాతిపదికన కాపాడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తుఫాన్ తదనంతర చర్యలపై శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

2 పేజీలో..

### చిత్తూరు నగర మాజీ మేయర్ దంపతుల

## హత్యకేసులో 5 మందికి

# ఉరిశిక్ష



### రూ. 70 లక్షల రూపాయల నష్టపరిహారం విధింపు



ప్రజా భూమి ప్రత్యేక ప్రతినిధి,తిరుపతి: చిత్తూరులో సంచలనం రేపిన చిత్తూరు నగర మునిసిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శ్రీమతి అనురాధ మరియు ఆమె భర్త కటారి మోహన్ హత్య కేసులో 5 మంది దోషులకు ఉరిశిక్ష, (కటారి కుటుంబానికి 50 లక్షలు, ఫిర్యాదు దారుడు సతీష్ నాయుడుకి 20 లక్షలు ఇవ్వాలని) 70 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని శుక్రవారం తీర్పునిచ్చిన చిత్తూరు 9వ అదనపు జిల్లా కోర్ట్ జడ్జ్ శ్రీనివాస రావు. ఈ కేసు నేర విచారణ సమయంలో కేసును తప్పుదు దోవ పట్టించేందుకు అపద్దపు సాక్ష్యాలు చెప్పిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కేసు పూర్వాపరాలు : 2015 నవంబర్ 17వ తేదీన నిందితులు ఏ1 నుంచి ఏ6 మరియు ఏ8 ముద్దాయిలు, ఏ1 యొక్క కార్యాలయ ప్రాంగణంలో సమావేశమయ్యారు. అనంతరం ఉదయం సుమారు 11:05 గంటల సమయంలో, ముందుగా పన్నిన పథకం ప్రకారం, ఏ6 ఫోన్ ద్వారా ఏ1 కు మేయర్ గదిలో కటారి అనురాధ మరియు కటారి మోహన్ ఉన్నారని ఇచ్చిన సమాచారం మేరకు వెంటనే ఏ1 మరియు ఏ2, తమ కదలికలు ఎవరూ గుర్తించకూడదని నిర్ణయించి, ప్రత్యేకంగా ముస్లిం మహిళలు ధరించే నల్ల బురా?లు ధరించి, ఏ1 ఒక లేడీస్ హ్యాండ్‌బ్యాగ్ ను, ఏ2 మాత్రం కూరగాయలు, కరివేపాకు ఉన్నట్లుగా కనిపించే స్టిక్ హ్యాండిల్ బ్యాగ్ ను పట్టుకొని పిటిషనర్లు అని మేయర్ కార్యాలయానికి వచ్చి, సాధారణ ప్రజల్లో కలిసిపోయారు. వీరికి కొంత దూరంలో ఏ3 నుంచి ఏ5 వరకు ఉన్న నిందితులు వీరిని అనుసరించారు. ఏ6 మాత్రం బయట కారులో అప్రమత్తంగా ఉంటూ, ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే వెంటనే తప్పించుకోవడానికి సిద్ధంగా ఉన్నాడు.

2 లో



## ప్రపంచ పర్యాటక కేంద్రంగా ఎపి

- 4నుంచి 6 వరకు లండన్ పర్యటన
- రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ప్రపంచ పర్యాటక యవనికపై ఏపీని నిలబెడుతామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ వ్యాఖ్యానించారు. నవంబరు 4వ తేదీ నుంచి 6 వ తేదీ వరకు లండన్‌లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 2వ తేదీన లండన్ పర్యటనకు బయలు దేరుతున్నట్లు చెప్పుకొచ్చారు. వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యూటీఎం) -2025 ప్రదర్శనలో పాల్గొంటున్నట్లు వివరించారు.

2 లో..

# ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలి

### కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించండి

- తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక
- పంట నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం జరగాలి
- పిఠాపురం నియోజక వర్గంలో పరిస్థితిపై ఆరా
- ఏలేరు కాలువ గట్టు పటిష్టతకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు
- మల్లవరం పత్తి రైతులకు న్యాయం చేయాలి
- కాకినాడ జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్
- తుపాను అనంతర ఉపశమన చర్యలపై దిశానిర్దేశం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ స్వాంతన కలిగించి, న్యాయం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా అధికారులను ఆదేశించారు. పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ప్రకటించిన సాయం నష్టపోయిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగు నీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు.



సముద్రానికి ఆనుకుని ఉన్న మత్స్యకార గ్రామాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ఆదేశించారు. శుక్రవారం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఆర్ఓ, ఆర్డీవోలు, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ, విద్యుత్ శాఖలతోపాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తుపాను అనంతర పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు.

2 పేజీలో..

# సంపాదకీయం

## వరద సహాయక చర్యల్లో వైఫల్యం !



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, అజారుద్దీన్‌కు మంత్రి పదవి..ఈ రెండే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండాలో ఉన్నాయా అన్న అనుమానం కలుగుతోంది. మొంథా తుఫాన్‌తో రాష్ట్రం విలవిల్లాడినా, వరంగల్ నగరం మునిగి ప్రజలంతా నీటి పాలయినా ఎక్కడా సహాయక చర్యలు సక్రమంగా లేవు. రెండు రోజులపాటు, ఇల్లూ వాకిలి వదిలి వెళ్లిన ప్రజలు ఇంటికి వచ్చే వరకు సర్వం కొట్టుకు పోయింది. అయినా వారి ఇళ్లను శుభ్రం చేసు కోవాలంటే నీరు లేదు. తాగడానికి నీళ్లు లేవు. భోజనం సంతగి వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఉన్నదంతా ఊడ్చుకుపోయినా వారిని ఆదుకునేందుకు ఎవ్వరూ కానరాలేదు. గోపాలపురం, భీమారం పరిధిలోని కాలనీ ప్రజల వ్యధ అంతాఇంతా కాదు. ఎపిలో సిఎం చంద్రబాబు, ఆయన మంత్రులు, అధికారులు నిముష నిముషానికి సమీక్షించి ప్రజలకు అండగా నిలిచారు. తుపాన్ తీరం దాటిన తెలలవారే చంద్రబాబు బాధజత ప్రాంతాల్లో పర్యటించారు. మంత్రులు పర్యటించారు. కానీ ఓరుగల్లులో అలాంటి పరిస్తితి కానరాలేదు. తెలంగాణలో మాత్రం అలాలేదు. మంత్రులు అందరూ జూబ్లీహిల్స్‌లో ఊరేగితే రాష్ట్రంలో పాలన పరిస్థితి, ప్రజల పరిస్థితి ఏంటని వరంగల్ ముంపు ప్రాంతాలను చూస్తే అర్థం అవుతుంది. మంత్రులు కోరుకుంటే హెలికాప్టర్లు వస్తాయి.. ప్రజలు ఆపదలో ఉంటే మాత్రం రావా అని ప్రజలే నిలదీస్తున్నారు. హనుమకొండ, జులైవాడలో భారీగా కురిసిన వర్షానికి నీట మునిగిన కాలనీలతో పాటు అమరావతి నగర్, సమ్మయ్య నగర్, 100 ఫీట్ రోడ్డులో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించేందుకు మంత్రులు ఎవ్వరూ రాకపోవడం వింతే. మొంథా వరద బీభత్సంతో గ్రేటర్ వరంగల్ పరిధిలోని అనేక కాలనీలు నీటి మునిగి, నగరం జల దిగ్బంధం అయింది. నిత్యావసర వస్తువులు సహా, విలువైన టీవీ, బీరువాలు సైతం నీట మిగిని ఆస్తి నష్టం వాటిల్లింది. వృద్ధులు, వికలాంగులు, బాలింతలు రాత్రంతా నీటమునిగిన ఇళ్లల్లోనే గడిపారు. తుఫాన్ తీవ్రతను ముందస్తుగా గ్రహించి అంచనా వేయడంలో, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం లో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. తక్షణమే నీటి మునిగిన ప్రాంతాల్లో ఆస్తి నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది.సమ్మయ్య నగర్ పూర్తిగా నీట మునిగి ప్రజలు సర్వం కోల్పోవడం జరిగింది. ఆవులు, గేదెలు, పశువులు అరుస్తూ వరదల్లో కొట్టుకుపోవడం వాటి యజమానులను కలిచి వేసింది. ఆస్తి నష్టంతో పాటు పశు పక్షాదుల ప్రాణ నష్టం కూడా భారీగా వాటిల్లే ప్రమాదం ఉంది. మొంథా తుఫాన్ దూసుకొస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినాముందస్తు చర్యలు తీసుకోవడంల ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సమయంలో ఒక్క జిల్లాకు ఒక్కో మంత్రి ఇంచార్జీగా ఉండి.. వరద ప్రాంత ప్రజలకు రక్షణగా ఉండాలి. ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న వారితో సహా జిల్లాలకు చెందిన మంత్రులు కూడా పెద్దగా ప్రభావం చూపలేదు. లోతట్టు ప్రాంతాల ప్రజల జీవనం కూడా దుర్భరంగా మారింది. శివనగర్, మైసయ్య నగర్, ఆర్‌ఎస్ నగర్, చింతల్ ప్రాంతాల్లోని అనేక కాలనీలు పూర్తిగా జలమయమయ్యాయి. ముఖ్యంగా శివనగర్ మరియు మైసయ్య నగర్లలోని ఇళ్లలోకి వరద నీరు భారీగా చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్లలోని గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు అన్నీ నీటిలో తడిచి ముద్దయ్యాయి. రాత్రంతా నిద్రలేని రాత్రులు గడిపి, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. వరద బాధితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు శివనగర్‌లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముంపు ప్రాంతాల్లో బల్దియా పారిశుధ్య కార్మికులు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. రోడ్లమీద, డ్రైనేజీ, నాలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఇకపోతే భారీ వర్షాలు, వరదలతో భీభత్సం సృష్టించిన మొంథా తుఫాన్ అన్నదాతల ఆశలపై పిడుగు

పాటుగా మారింది. చేతికొచ్చిన పంటలు నేలపాలు కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. కేవలం పంటలే కాక, లోతట్టు ప్రాంతాల ప్రజల జీవితాలు కూడా వరదనీటిలో చిక్కుకుపోయాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 17వ డివిజన్‌లోని విలీన గ్రామాల రైతులను తుఫాన్ నిండా ముంచింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట పొలాలన్నీ చెరువులను తలపిస్తూ పూర్తిగా నేలకొరిగాయి. అలాగే, ఖిలా వరంగల్‌లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. వందల ఎకరాల్లో పండించిన ఆకుకూరలు, కూరగాయల తోటలు ఏకంగా 6 అడుగుల నీటి కింద మునిగిపోయాయి. కోట ప్రాంతంలో రైతులు తమ సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. కళ్ల ముందు పంట నాశనం కావడంతో, వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కష్టపడి సాగు చేసిన పంట వారం రోజుల్లో చేతికి వస్తది అనుకున్న అన్నదాతల ఆశ ఆడియోసలైంది. మొత్తం తుఫాన్‌కు ఆహుతి కావడంతో, ఆపదలో ఉన్న తమను ఆదుకోవాలని, కనీసం పెట్టుబడికైనా సాయం చేయాలని వారు కోరుకుంటున్నారు. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. పరిస్థితి ఇలా ఉంటే శుక్రవారం వరంగల్ పర్యటనకు సిఎం రేవంత్ రెడ్డి వస్తున్నారు. అయితే మంత్రులు ఇటుపై దృష్టి పెట్టి ముందస్తు హెచ్చరికలు చేసివుంటే..ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించివుంటే నష్టం తగ్గించగలిగే వారు. ఇప్పటికైనా ఆపన్నులను ఆదుకోవాలి. సర్వం కోల్పోయిన వారికి వంటసామాన్లు సహా అన్ని కొని ఇవ్వాలి. రైతులను ఆదుకోవాలి.తడిసిన ధన్యం వెంటనే కొనుగోలు చేయాలి.

# రాజధానిలో రాజీలేదు

మొదటి పేజీ తరువాయి

జ ఏయే భవనాలను ఎప్పటిలోగా పూర్తి చేయాలో నిర్ధిష్ట సమయాన్ని నిర్దేశించుకున్నామని... ఆ మేరకు పనులను పూర్తి చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణాల్లో వేగంతో పాటు.. నాణ్యత ప్రమాణాలను పక్కాగా పాటించాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ప్రతి 15 రోజులకోసారి సమీక్షిస్తానని చెప్పారు. ప్రస్తుతం వర్షాల కారణంగా నిర్మాణ పనుల్లో కొంత మేర జాప్యం జరిగినా.. రానున్న రోజుల్లో దాన్ని భర్తీ చేసేలా నిర్మాణాల్లో వేగం పెంచాలని చంద్రబాబు సూచించారు. ఇంకా కొన్ని నిర్మాణ సంస్థలు వర్క్ ఫోర్స్, మెషీనరీని పూర్తి స్థాయిలో కేటాయించలేదని... ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక రాజధాని భవనాల నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ మేరకు గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు.

**రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో రైతులకు ఇబ్బందులు రానివ్వొద్దు**

రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతవరకు పూర్తైందని సీఎం ఆరా తీశారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల విషయంలో రైతులకు ఏ మాత్రం ఇబ్బందులు రానివ్వొద్దని మంత్రి నారాయణ, అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వివరాలు అధికారులు అందించారు. ఇంకా 2,471 మంది రైతులకు రిటర్నబుల్ ప్లాట్లను రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉందని.. ఇవి కూడా చిన్నపాటి సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల కారణంగా పెండింగులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. తాను కూడా త్వరలోనే రాజధాని రైతులతో సమావేశమవుతానని ముఖ్యమంత్రి తెలిపారు. రాజధానిలో నిర్మాణాలకు ఎంతటి ప్రాధాన్యమిస్తున్నామో..గ్రీనరీ, సుందరీకరణ, పరిశుభ్రతకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానుల గార్డెనింగ్, బ్యూటిఫికేషన్ వంటి వాటిల్లో ఎలాంటి రాజీపడొద్దని సూచించారు. ఇక ప్రైవేట్ సంస్థలు చేపట్టే నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్లో ఉండేలా చూడాలని ఆయా సంస్థల ప్రతినిధులను కోరాలని అధికారులకు సూచించారు. అమరావతికి వరల్డ్ క్లాస్ సిటీ లుక్ రావాలంటే హైరెయిజ్ బిల్డింగులు ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఫైనాన్స్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, వివిధ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలి



కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో జరిగిన నష్టం వివరాలపై ఆరా తీశారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తుపాను అనంతరం తీసుకుంటున్న ఉపశమన చర్యలు, ఆస్తి, పంట నష్టం అంచనాలపై దిశా నిర్దేశం చేశారు. కాకినాడ జిల్లా పరిధిలో మొత్తం 21 మండలాలు, ఏడు మున్సిపాలిటీలు ప్రభావితం అయినట్టు కలెక్టర్ షాన్ మోహన్ వివరించారు. మొత్తం 61 ఇళ్లు దెబ్బ తినగా, 41,932 కుటుంబాలపై మొంథా ప్రభావం చూపినట్టు తెలిపారు. అందులో 27,624 మత్స్యకార, 313 చేనేత కుటుంబాలు ఉన్నట్టు చెప్పారు. 21, 711 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లిందని, 668 ఎకరాల్లో అరటి, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. మొత్తం 33,596 మంది రైతులు తుపాను కారణంగా నష్టపోయినట్టు తెలిపారు. విద్యుత్ పరికరాలు, రోడ్లు కూడా పెద్ద ఎత్తున దెబ్బతిన్నట్టు వివరించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే వరి, ఉద్యాన పంటలు కలిపి 2,500 మంది రైతులు వరకు పంటలు నష్టపోయినట్టు చెప్పారు. అంతటా ఉపశమన చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పంట చేతికి వచ్చే సమయానికి తుపాను బారినపడింది. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి రాకుండా పోయింది. తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకీ ప్రభుత్వం నుంచి పరిహారం అందాలి. కష్టంలో ప్రభుత్వం మాకు తోడుందని రైతు సంతృప్తి చెందేలా యంత్రాంగం చర్యలు ఉండాలి. ముఖ్యంగా పంట నష్టం అంచనాలు రూపొందించే సమయంలో రైతుల పక్షాన నిలచి పక్కాగా నివేదికలు రూపొందించాలి. దీంతోపాటు ఆస్తి నష్టం వివరాలు కూడా రూపొందించాలి. దెబ్బ తిన్న ఇళ్లకు తక్షణం పరిహారం చెల్లించే ఏర్పాటు చేయాలి. తుపాను అనంతరం గ్రామాల్లో పల్లపు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. గ్రామాల వారీగా పారిశుధ్య కార్యక్రమాలు ఎంత వరకు వచ్చాయో ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించండి. ఎంత మేర రోడ్లు దెబ్బతిన్నాయో గుర్తించి, పాక్షికంగా దెబ్బ తిన్న చోట వెంటనే మరమ్మతులు చేపట్టాలి.

**తీర ప్రాంతం మొత్తం తాత్కాలిక రాళ్ల గోడ నిర్మాణానికి చర్యలు :**

ఉప్పాడ తీర ప్రాంతంలోని సుబ్బంపేట వద్ద సముద్ర కోత నుంచి రక్షణకు రాళ్లతో తాత్కాలిక రక్షణ గోడ ఏర్పాటు చేశాం. ఇది సముద్రపు కోతను నిలువరించగలిగింది. మిగిలిన తీర ప్రాంత గ్రామాలకు కూడా ఈ రాళ్ల గోడ నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటాం. శాశ్వత రక్షణ గోడ నిర్మాణం పూర్తయ్యే వరకు ఇది తీర ప్రాంత గ్రామాలకు రక్షణ కల్పిస్తుంది. తీర ప్రాంత గ్రామాల రక్షణకి ప్రత్యేక ప్రణాళిక చేపట్టాలి" అన్నారు.

**పిఠాపురం నియోజక వర్గంలో పరిస్థితులపై సమీక్ష...**

ఈ సందర్భంగా మొంథా తుపాను అనంతరం పిఠాపురం నియోజకవర్గంలో పరిస్థితులపై పవన్ కళ్యాణ్ సమీక్షించారు. కోతకు గురవుతున్న ఉప్పాడ, మూలపేట, కోనపాపపేట, అమీనాబాద్, సుబ్బంపేటల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయని అధికారుల ద్వారా తెలుసున్నారు. 'మొంథా తుపాను పిఠాపురం నియోజక వర్గం మొత్తం ప్రభావం చూపింది.. తుపాను అనంతరం కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీట మునిగినట్టు సమాచారం వచ్చింది. పిఠాపురం పట్టణం పరిధిలోని కరివేపాకు పేట ప్రాంతం వద్ద పల్లపు ప్రాంతాల్లో వర్షం నీరు ఇంకా నిలిచి ఉన్నట్టు తెలిసింది. ఆ నీటిని తక్షణం బయటికి పంపే ప్రయత్నం చేయాలి. దోమలు పెరిగి, వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యపు చర్యలు చేపట్టాలి అంటు వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్న చోట వైద్య శాఖను అప్రమత్తం చేయాలి. ఏలేరు కాలువ గొర్రెకండె గట్టు వద్ద కొంత బలహీనంగా ఉన్నట్టు తెలిసింది. ముంపు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన కాలువ గట్లు పటిష్టపరచండి. తుపాను కారణంగా మల్లవరం ప్రాంతంలో పత్తి పంటకు నష్టం వాటిల్లింది. పత్తి పంట నష్టంపై తక్షణం అంచనాలు రూపొందించి వారికి న్యాయం జరిగేలా చూడాలి' అని అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు.

# ప్రపంచ పర్యాటక కేంద్రంగా ఎపి

మొదటి పేజీ తరువాయి

లండన్ పర్యటనలో 30 మంది విదేశీ ప్రతినిధులతో ఏపీ పర్యాటక రంగ అభివృద్ధిపై చర్చలు జరుపుతామని వెల్లడించారు మంత్రి కందుల దుర్గేష్. శుక్రవారం మీడియాతో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. ఏపీని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా విదేశీ పర్యటన ఉంటుందని పేర్కొన్నారు. డబ్ల్యూటీఎం వేదికగా ఏపీ స్టాల్‌ను ఏర్పాటు చేసి రాష్ట్ర పర్యాటక ప్రదేశాలకు ప్రాచుర్యం



కల్పిస్తామని తెలిపారు. లండన్ పర్యటనలో భాగంగా పలు దేశాల్లో పర్యాటక రంగం ఎలా అభివృద్ధి చెందుతున్నదో అధ్యయనం చేస్తామనిపేర్కొన్నారు మంత్రి కందుల దుర్గేష్. ఏపీ పర్యాటకానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. ఏపీకి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పర్యాటకులు పెద్ద సంఖ్యలో రాష్ట్రానికి తరలి వచ్చేందుకు కృషి చేస్తామని వివరించారు. ఏపీ పర్యాటక రంగాన్ని విశ్వవ్యాప్తం చేయడం వల్ల విదేశీ పర్యాటకుల తాకిడి పెరిగి పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించారు. తద్వారా ఏపీలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సైతం పెరుగుతాయని భావిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# చిత్తూరు నగర మాజీ మేయర్ దంపతుల హత్య కేసులో 5 మందికి ఉరిశిక్ష



మొదటి పేజీ తరువాయి

మేయర్ గది ప్రవేశ ద్వారం వద్దకు చేరినప్పుడు, ఏ2 తన చేతిలోని స్టిక్ బ్యాగ్ నుంచి మూడు వేట కొడవళ్ళు తీసి ఏ3, ఏ4, ఏ5 లకు ఇచ్చాడు. అలాగే ఏ1 తన వద్ద ఉన్న ఎయిర్ పిస్టల్ ను ఏ2 కు ఇచ్చాడు. ఆ తరువాత ఏ1, ఏ2 మేయర్ గదివైపు ముందుకు వెళ్ళారు.

అప్పుడు కిషోర్, మరణించిన మోహన్ గారి బావమరిది, వీరిని చూసి అనుమానంతో ఎవరు మీరు అని అడగగానే, ఏ1 చందశేఖర్ ఏ చింటూ తన ముఖం మీదున్న బురా? కప్పు తీసి అతనిని పక్కకు తోసేసి మేయర్ గదిలోకి దూసుకెళ్లారు. ఆ సమయంలో మేయర్ కటారి అనురాధ, ఆమె భర్త కటారి మోహన్ మరియు ఇతరులు జనచైతన్య యాత్ర కార్యక్రమంపై చర్చిస్తున్నారు. అంతలోనే ఏ1 తన పిస్టల్‌ను మేయర్ తలవైపు గురిపెట్టి కాల్పులు జరిపాడు. అనురాధ క్షమించమని వేడుకున్నా కూడా వినకుండా కాల్పులు జరపగా బుల్లెట్ గాయమై ఆమె అక్కడికక్కడే చనిపోయింది. తర్వాత ఏ1, ఏ2 తమ ఆయుధాలతో మోహన్ పై దాడికి యత్నించగా అక్కడే ఉన్న ఫిర్యాదుదారు మోహన్ గారిని రక్షించడానికి ముందుకు రావడంతో, ఏ4 తన వేట కొడవలితో అతని వెనక భాగంలో కోసి గాయపరిచాడు, అలాగే ఏ2 తన ఎయిర్ పిస్టల్‌తో మోహన్ పై కాల్పు జరిపాడు. మోహన్ ప్రాణభయంతో కౌన్సిల్ కాన్ఫరెన్స్ హాల్ వైపు పరుగెత్తగా ఏ1 నుంచి ఏ5 వరకు అందరూ ఆయనను వెంబడించి, కౌన్సిల్ హాల్‌లో వేట కొడవలితో ఆయన మెడపై కోయగా మోహన్ తీవ్రమైన గాయాలతో కుప్పకూలిపోయారు.

నేరం చేసిన తరువాత, ఏ1 నుంచి ఏ5 వరకు అందరూ క్రమంగా అక్కడి నుండి బయటకు వచ్చి, భవనం క్రింద ఉన్న హెల్త్ ఆఫీసర్ కార్యాలయం వైపు పరుగెత్తి, అక్కడ కంపౌండ్ వాల్ ఎక్కి పారిపోయారు. బయట ఏ6 తన నల్ల రంగు మారుతి స్విఫ్ట్ కారులో సిద్ధంగా ఉన్నాడు. ఏ1 మరియు ఏ5 ఆ కారులో ఎక్కి పారిపోయారు. మిగతా ఏ2 నుంచి ఏ4 వరకు బస్ స్టాండ్ వైపు వెళ్లి దాక్కున్నారు. సంఘటన జరిగిన వెంటనే, బాధితులను వాహనాల్లో చిత్తూరు జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు మేయర్ కటారి అనురాధ మరణించారని ప్రకటించగా, తీవ్ర గాయాలపాలైన ఫిర్యాదుదారు మరియు కటారి మోహన్ ని వేలూరు సీఎంసీకి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మోహన్ రాత్రి 9.00 గంటలకు మరణించాడు. దీనిపై సతీష్‌కుమార్ నాయుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అప్పటి చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ.నిరంజన్ కుమార్ కేసు నమోదు చేసి, సంబంధిత అధికారులకు ఎక్స్‌ప్రెస్ ఎఫ్.ఐ.ఆర్‌లు పంపించి దర్యాప్తు ప్రారంభించారు.

చిత్తూరు జిల్లా అప్పటి ఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు చిత్తూరు డీఎస్పీ ఎం. లక్ష్మీ నాయుడు ఈ కేసు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు సమయంలో 69 వరకు ఉన్నవారి వాంగ్మూలాలను నమోదు చేసి, దర్యాప్తు ప్రక్రియలో ఏ2 నుంచి ఏ23 వరకు ఉన్న నిందితులను అరెస్ట్ చేసి, వారి ఒప్పంద వాంగ్మూలాలు నమోదు చేసి, నేరానికి ఉపయోగించిన అన్ని వస్తువులను సీజ్ చేసి, జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు. 2015 నవంబర్ 30న ప్రధాన నిందితుడు ఏ1 చంద్రశేఖర్ ఏ చింటూ చిత్తూరు –అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో లొంగిపోయాడు. తరువాత అతన్ని 15 రోజులపాటు పోలీసు కస్టడీలోకి తీసుకోని విచారించగా మృతులైన కటారి అనురాధ మరియు కటారి మోహన్‌లతో ఉన్న పరిచయం, వారితో ఉన్న వైరం, ఈ నేరానికి ఉన్న ఉద్దేశ్యం, కుట్ర పన్నిన విధానం, నేరం నిర్వహించిన విధానం, నేరం అనంతరం తాను దాక్కున్న ప్రదేశాలు మరియు కోర్టులో లొంగిపోయిన విషయాలను వివరించాడు. విచారణ సమయములో అతి సుదీర్ఘ కాలంలో సుమారు 59 మంది సాక్షులను విచారించారు. ప్రత్యేకంగా దర్యాప్తు అధికారైన డి.ఎస్పీ లక్ష్మి నాయుడుని 2 నెలల పాటు కోర్ట్ వారు విచారించారు. విచారణలో అందరు సాక్షులు నిందితులపైన సక్రమంగా సాక్ష్యాలు చెప్పినందు వలన శిక్ష పడడానికి అవకాసం ఏర్పడింది. శుక్రవారం చిత్తూరు 9వ అదనపు జిల్లా కోర్ట్ జడ్జ్ శ్రీనివాస రావు 5 మంది దోషులకు ఉరిశిక్ష విధించి బాదిత కుటుంబాలైన (కటారి కుటుంబానికి 50 లక్షలు, ఫిర్యాదు దారుడు సతీష్ నాయుడు కి 20 లక్షలు ఇవ్వాలని) 70 లక్షల రూపాయలు నష్టపరిహారంగా ఇవ్వాలని జరిమానా విధించారు.

**ముద్దాయిల వివరాలు :**

**ఏ1 - శ్రీరామ్ చంద్రశేఖర్ ఏ చింటు, 55 సం.లు, తండ్రి - సుబ్రహ్మణ్యం, కన్నయ్యనాయుడు కాలనీ, చిత్తూరు జిల్లా**

**ఏ2 - ఎం.వేంకటేశు ఏ గంగనపల్లె వెంకటేష్, 49 సం.లు, తండ్రి - మునిరత్నం, గంగనపల్లి, చిత్తూరు జిల్లా**

**ఏ3 - కొట్టేవల్ల జయప్రకాశ్ రెడ్డి ఏ జయపరెడ్డి, 33 సం.లు, తండ్రి - మునిరత్నం, గంగనపల్లె, చిత్తూరు జిల్లా**

**ఏ4 - తోటి మంజునాథ్ ఏ మంజు, 37 సం.లు, తండ్రి - మునిచౌడప్ప, మారేడుపల్లి గ్రామం, గంగవరం మండలం, చిత్తూరు జిల్లా**

**ఏ5 - వేంకటాచలపతి ఏ ముల్బగల్ వెంకటేష్ ఏ రేజర్ వెంకటేష్, 61 సం.లు, తండ్రి - శ్రీనివాసయ్య, ముల్బాగల్, కోలార్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం**

ఈ కేసులో ముద్దాయిలకు శిక్ష పడుటకు కృషి చేసిన అప్పటి చిత్తూరు సబ్– డివిజనల్ డి.ఎస్పీ లక్ష్మీ నాయుడు, అప్పటి 1 టౌన్ ఇన్స్పెక్టర్ నిరంజన్ కుమార్, ప్రస్తుత చిత్తూరు సబ్– డివిజనల్ డి.ఎస్పీ టి.సాయినాథ్, 1 టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్, స్పెషల్ పి.పి. శ్రీమతి శైలజ, కోర్టుకు సాక్షాలను సకాలంలో హాజరు పరచిన 1 టౌన్ పోలీస్ స్టేషన్ కోర్ట్ కానిస్టేబుల్, కోర్ట్ మానిటరింగ్ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, కోర్ట్ మానిటరింగ్ సెల్ సిబ్బంది హరి కుమార్, పీసీ 3253 ని చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు.

## రైతన్నకు ఏ కష్టం రాకూడదు

శాటిలైట్ చిత్రాల ఆధారంగా ఎక్కడెక్కడ పొలాలు నీట మునిగాయో గుర్తించి శనివారం కల్లా మొత్తం నీటిని మళ్లించాలని సీఎం స్పష్టం చేశారు. నియోజకవర్గం వారీగా శాటిలైట్ చిత్రాలను విడుదల చేసి... ఎక్కడైతే నీళ్లు నిలిచిపోయాయో అక్కడకి స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. అందరూ కలిసి సమన్వయంతో పని చేయడం ద్వారా క్షేత్ర స్థాయిలో ఫలితాలు రాబట్టాలని సీఎం సూచించారు. శాస్త్రవేత్తల సూచనలు తీసుకుని... పంటలు నీట మునగడం వల్ల దిగుబడి తగ్గకుండా తగు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా ఎక్కువగా 60 శాతం మేర బాపట్ల జిల్లాలోని వ్యవసాయ క్షేత్రాల్లో నీరు నిలిచిపోయిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బాపట్ల జిల్లాలో మాత్రం ఆదివారం నాటికి నీటి నిల్వలు లేకుండా చేస్తామని విన్నవించారు.

**కేంద్రాన్ని తక్షణ సాయం కోరండి**

మొంథా తుఫాన్‌తో రాష్ట్రానికి జరిగిన నష్టంపై కేంద్రానికి వెనువెంటనే ప్రాథమిక నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందాన్ని ఆహ్వానించాలన్నారు. తుది నివేదిక సమర్పించేలోగా తక్షణ సాయం అందించేలా కేంద్రాన్ని కోరాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయమై తాను ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడతానని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే కృష్ణా నదిలో ప్రస్తుతం కొనసాగుతున్న నీటి నిల్వల వివరాల గురించి ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయితే కృష్ణాలో వరద ఉధృతి తగ్గిందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. అలాగే మొంథా తుఫాన్ రక్షణ చర్యల్లో అత్యుత్తమంగా పనిచేసిన వారిని సన్మానించాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. శనివారం ఉదయం 10 గంటలకు సుమారు 100 మందిని గౌరవించుకునేలా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు.

## పటేల్ అభిప్రాయాలను గౌరవిస్తే ఆర్ఎస్ఎస్‌ను నిషేధించాలి



'ఇవి నా వ్యక్తిగత అభిప్రాయాలు. ఆర్ఎస్ఎస్‌ని నిషేధించాలని నేను బహిరంగంగా చెబుతున్నాను. వల్లభాయ్ పటేల్ అభిప్రాయాలను ప్రధానమంత్రి గౌరవిస్తే కచ్చితంగా ఇది చేయాలి. దేశంలోని తప్పులకు, శాంతి భద్రతల సమస్యలకు బిజెపి, ఆర్ఎస్ఎస్‌లే కారణం అని ఖర్గే ఆరోపించారు.కాగా, భారత ఉక్కు మహిళ ఇందిరిగాంధీతోపాటు, దేశ ఐక్యతను కాపాడటానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నివిధాలా కృషి చేశారు. సంఘ్ వ్యక్తుల ప్రసంగాలు విషంతో నిండి ఉన్నాయి. గాంధీజీ హత్య తర్వాత వారు స్వీట్లు పంచుకున్నారు. అలాంటి ఆర్ఎస్ఎస్‌ను నిషేధించడం తప్ప వేరే మార్గం లేదని సర్దార్ వల్లభాయ్ పటేల్ న్యాయవాది, భారత రాజ్యాంగ సభ మాజీ సభ్యుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీతోపాటు, గోల్వాల్కర్‌కు కూడా లేఖ రాసిన విషయాన్ని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ సీనియర్ నేత సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించారు. కాంగ్రెస్‌నే ఆయన అభిప్రాయాలను పట్టించుకోలేదని మోడీ ఈ సందర్భంగా తీవ్రంగా విమర్శించారు.

## భారత్, అమెరికాల మధ్య 10 ఏళ్ల రక్షణ ఒప్పందం

స్వేచ్ఛాయుతమైన, బహిరంగమైన మరియు నిబంధనల ఆధారిత ఇండో–పసిఫిక్ ప్రాంతాన్ని నిర్ధారించడంలో తమ భాగస్వామ్యం చాలా కీలకమని అన్నారు. ఈ ఒప్పందం రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళుతుందని అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ పేర్కొన్నారు. ప్రాంతీయ స్థిరత్వం, నిరోధానికి ఒక మూలస్తంభం అని అన్నారు. సమన్వయం, సమాచార భాగస్వామ్యం, సాంకేతిక సహకారాన్ని పెంచుకుంటున్నామని అన్నారు. ఇరు దేశాల మధ్య రక్షణ సంబంధాలు ఎన్నడూ లేనంత బలంగా ఉన్నాయని అన్నారు.




# జగ్గయ్యపేట కౌన్సిల్ సమావేశంలో తీవ్ర వాగ్వివాదం

-గతం గురించి మాట్లాడే అర్హత ఎవరికీ లేదన్న వైసిపి కౌన్సిలర్ వట్టెం మనోహర్
-చైర్మన్ పైన కౌన్సిలర్ల పైన అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ తెలుగుదేశం కౌన్సిల్ సభ్యుల ఆగ్రహం ,చైర్మన్ పోడియం ముందు బైఠాయింపు

-వైయస్సార్ పార్టీ కౌన్సిలర్ వట్టెం మనోహర్ ను మూడు నెలలు బహిష్కరించిన చైర్మన్ రాఘవేంద్ర

ప్రజాభూమిప్రతినిధి,జగ్గయ్యపేట :-
గతం గురించి మాట్లాడే అర్హత చైర్మన్ కాని కౌన్సిలర్లకు గాని లేదంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ సభ్యులు వట్టెం మనోహర్ చేసిన వ్యాఖ్యలు కౌన్సిల్లో తీవ్ర దు మారానికి, వాగ్వివాదానికి దారితీసాయి. కౌన్సిలర్ వట్టెంమనోహర్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తెలుగుదేశం సభ్యులు చైర్మన్ పోడి యం ముందు బైఠాయించి మనోహర్ ను సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేశారు. చేసిన వ్యాఖ్యల కు క్షమాపణ చెప్పాలంటూ చైర్మన్ రాఘవేంద్ర పలుమార్లు కోరినా కౌన్సిలర్ మనోహర్ అంగీకరించకపోవడంతో మూడు నెలల పాటు కౌన్సిల్ నుంచి వట్టెం మనోహర్ ను బహిష్కరిస్తున్నట్లు చైర్మన్ రాఘవేంద్ర ప్రకటిం చారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన శుక్రవారం జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో శానిటరీ సామాన్లకు సంబంధించి నాలుగు విడత లుగా ఐదు లక్షల చొప్పున 20 లక్షలకు సామాన్ల కొనుగోలుకు చేసిన ప్రతిపాదనలపై వట్టెం మనోహర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై చైర్మన్ రాఘవేంద్ర వివరణ ఇస్తూ పొరపాటున పెట్టడం జరిగిందని అధికారులు తెలిపారని ఇవన్నీ కలిపి కేవలం 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని దీనిని ఎజెండా నుంచి మారుస్తామని తెలిపారు. దీనిపై కౌన్సిలర్ మనోహర్ మాట్లాడుతూ తప్పు జరిగినప్పుడు గుర్తిస్తే వెంటనే సరిదిద్దాలని కౌన్సిల్ లోకి ఎందుకు తెచ్చారంటే ప్రశ్నించారు. అలానే గత ఏడాది తీవ్ర వర్షాలు సంద ర్భంగా 50 లక్షల ఖర్చులు చూపారని మరో 30 లక్షలకు ప్రతిపాదనలు పెడుతున్నారని వాటర్ ట్యాంకులు వార్డుల్లో తిప్పామంటూ బిల్లులు పెట్టారని ఏ వార్డులో ఎన్ని సార్లు తిప్పారం టూ మనోహర్ ప్రశ్నించారు. చైర్మన్ రాఘవేంద్ర సమాధానమిస్తూ భారీ వర్షాలకు వచ్చిన నిధులు సరిపోలేదని అందుకోసమని అదనపు ప్రతిపాదనలు చేయా ల్సి వచ్చిందని తెలిపారు వార్డులలో మంచి నీటి సరఫరాకు ఇబ్బంది కలిగి ట్యాంకులతో నీటిని సరఫరా చేసామని తెలిపారు. ఈ అంశంపై కౌన్సిలర్ మనోహర్ చైర్మన్ రాఘవేంద్రాల మధ్య చర్చ జరుగుతున్న సందర్భంలో తెలుగు దేశం పార్టీ కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు మాట్లాడుతూ మంచి నీరు రాక వార్డుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మంచినీటి ట్యాంకర్లను పెడితే ప్రశ్నిస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు, తెలుగుదేశం పార్టీ సభ్యురాలు కన్నెబోయిన రామలక్ష్మి మాట్లాడుతూ గతం మర్చిపోయి విమర్శలు చేస్తు న్నా రని అన్నారు. దీనితో కౌన్సిలర్ వట్టెం మనోహర్ గతం గురించి మాట్లాడే అర్హత చైర్మన్ రాఘవేంద్రకు గాని కౌన్సిలర్లకు గాని లేదని అనటంతో చైర్మన్ రాఘవేంద్ర తో సహా తెలుగుదేశం కౌన్సిల్ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాగ్వివాదం కి దిగారు. కౌన్సిలర్ మనోహర్, చైర్మన్ రాఘవేంద్ర తెలుగుదేశం కౌన్సిల్ సభ్యుల మధ్య వాదనలు తీవ్రస్థాయిలో వాగ్వివాదం జరిగింది. . చైర్మన్ కు కూడా మాట్లాడే అర్హత లేదంటూ కౌన్సిలర్ మనోహర్ అనడాన్ని, చైర్మన్ రాఘవేంద్ర తీవ్రంగా పరిగణిస్తూ ఈ అంశంపై క్షమాపణ చెప్పాలని పలుమార్లు డిమాండ్ చేశారు. చేర్మన్ రాఘవేంద్ర కౌన్సిలర్ మనోహర్ తో చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసినా మనోహర్ అంగీకరించకపోవడంతో తెలుగుదేశం సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ మనోహర్ సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. తమ స్థానాల నుంచి లేచి చైర్మన్ పోడియం ముందుకు చేరి నినాదాలు చేస్తూ మనోహర్ ను సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పేందుకు ససేమిరా మనోహర్ అంగీకరించకపోవడంతో చైర్మన్ రాఘవేంద్ర కౌన్సిల్లో అనుచిత వ్యాఖ్యలు చేసినం దుకు, చైర్మన్ ను అగౌరవ పరిచేలా మాట్లాడటం,పార్టీల పేర్లు ఉదాహరిస్తూ సభ్యులను అగౌరవ పరిచేలా మాట్లాడినందుకు మూడు నెలల పాటు కౌన్సిలర్ మనోహర్ ను సస్పెండ్ చేస్తున్నట్లు చైర్మన్ రాఘవేంద్ర ప్రకటించారు. సభను ఐదు నిమిషాలు పాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి సభ నుంచి చైర్మన్ రాఘవేంద్ర వెళ్ళిపోయారు. సానిటరీ సామాన్ల కొనుగోలుకు సంబంధించిన అంశాలపై డీసెంట్ ను ఇస్తున్నట్లు ప్రకటిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ సభ్యులు వట్టెం మనోహర్ మున్సిపల్ కమిషనర్ కు డీసెంట్ కాపీని అందించి సభ నుంచి వెళ్లిపోయారు.



# ప్రతి రైతు ఉద్యానవన పథకాల ప్రయోజనం పొందాలి

-ఫారం పాండ్స్ ప్యాక్ హౌస్ దరఖాస్తులకు నవంబర్ 5వ తేదీ చివరి గడువు
-వర్షపు నీటిని నిల్వ చేసుకోండి పంటల నాణ్యత పెంచుకోండి
- మంత్రి సత్యకుమార్ యాదవ్



ప్రజాభూమి, ధర్మవరం
ధర్మవరం నియోజకవర్గ రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఉద్యానవన శాఖ పథకాల నుండి పూర్తిస్థాయిలో ప్రయోజనం పొందాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రైతులకు పిలుపునిచ్చారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ .. "రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత. ఇందుకోసం ఫారం పాండ్స్, ప్యాక్ హౌస్ పథకాలకు దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయి. ఈ దరఖాస్తుల చివరి తేదీ నవంబర్ 5వ తేదీగా నిర్ణయించబడింది. ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి రైతు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్ కే ) వద్ద ఈ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి" అని తెలిపారు. "ఫారం పాండ్స్ రైతు పొలంలో త్రవ్వబడే చిన్న నీటి నిల్వ చెరువులు. ఇవి వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంలో, ఎండాకాలంలో పంటలకు సాగునీటిని అందించడంలో, భూగర్భ జలస్థాయిని పెంచడంలో ఎంతో ఉపయోగపడతాయి. ఈ పథకం కింద ప్రభుత్వం రైతులకు 50 నుండి 75 శాతం వరకు సబ్సిడీని అందిస్తోంది. పండు తోటలు, కూరగాయల పంటలు పండించే రైతులకు ఈ పథకం ఎంతో మేలు చేస్తుంది." అలాగే "ప్యాక్ హౌస్ వ్యవసాయ ఉత్పత్తులను శుభ్రపరచడం, గ్రేడింగ్ చేయడం, ప్యాకింగ్ చేయడం, నిల్వ చేయడం వంటి కార్యక్రమాలకు అవసరమైన మౌలిక వసతులు కలిగిన కేంద్రం. దీని ద్వారా పండ్లు, కూరగాయలు నాణ్యతగా మార్కెట్లోకి చేరి మంచి ధర దక్కుతుంది. రైతుల ఆదాయంలో గణనీయమైన పెరుగుదల సాధించవచ్చు. ఎం ఐ డి హెచ్ ( మిషన్ ఫర్ ఇంటర్ గ్రేట్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్) పథకం కింద ప్యాక్ హౌస్లకు 50 శాతం వరకు సబ్సిడీ లభిస్తుంది. చిన్న మరియు మార్జినల్ రైతులకు ఇది మరింత అనుకూలంగా ఉంటుంది," ఆయన వివరించారు. "ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి రైతు ఈ పథకాల ద్వారా లాభపడాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేసుకోవడమే కాకుండా, పంటల నాణ్యతను మెరుగుపరచి మార్కెట్లో మంచి ధర పొందే దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నవంబర్ 5వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు."

# భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ సంస్కృతి

-ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ




ప్రజాభూమి, హిందూపురం టౌన్
భారతదేశ సంస్కృతిలో భిన్నత్వంలో ఏకత్వం అంటే విభిన్న సంస్కృతులు, భాషలు, మతాలు, సంప్రదాయాలు ఉన్నప్పటికీ, ఒకే దేశంగా, ఒకే జాతిగా కలిసికట్టుగా ఉండటం భారతదేశం యొక్క విశిష్టత అని వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో జాతీయ సమైఖ్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలతో పాటు ఆచారాలనుసారం దుస్తులు ధరించి పాఠశాలకు వచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ సమైఖ్యతను చాటుతూ చేసిన నృత్యాలు అందరిని అకట్టుకున్నాయి. పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐ రాజగోపాల్ నాయుడు మాట్లాడుతూ, విశాల భారతదేశంలో భౌగోళిక విస్తీర్ణం, విభిన్న మతాల ఉనికి, వివిధ భాషల వ్యాప్తి, పండుగలు, నృత్యాలు, సంగీతం, వంటకాలు వంటి సాంస్కృతిక అంశాలు. ఈ వైవిధ్యం దేశం యొక్క సామాజిక నిర్మాణాన్ని బలోపేతం చేస్తుందన్నారు. దీంతో పరస్పర గౌరవం, సహనం, ఐక్యతా భావాన్ని పెంపొందిస్తుందన్నారు. దేశంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ, సిక్కు, బౌద్ధ, జైన వంటి అనేక మతాలు ఉన్నాయని, అయినప్పటికీ, ఈ మతాలన్నీ ఒకదానితో ఒకటి కలిసి జీవిస్తారని చెప్పారు. ఈద్, క్రిస్మస్, గురుపురబ్, దీపావళి, హోలీ వంటి పండుగలను వివిధ మతాల ప్రజలు కలిసి జరుపుకుంటారని, ఇది జాతీయ సమైఖ్యతకు నిదర్శనమన్నారు. అందరూ కలిసి కట్టుగా జీవించడమే భిన్నత్వంలో ఏకత్వం యొక్క సారంశమన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల పాఠ శాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నంద కుమార్, హెచ్ఎం గాయత్రి. ఎఓ భాస్కర్, సూప రింటెం డెంట్ విజయేంద్ర, ఏహెచ్ఎంలు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐదో రోజుకు చేరిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



ప్రజాభూమి, హిందూపురం టౌన్
స్థానిక ఎన్ ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో స్థానిక గుడ్డంలో జరుగుతున్న యన్ యస్ యస్ ప్రత్యేక శిబిరం శుక్రవారం నాటికి ఐదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక గుడ్డం దేవాలయ పరిసర ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రమదానం నిర్వహించి పరిశుభ్రం చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో హిందూపురం మండల విద్యాశాఖ అధికారి గంగప్ప భక్తి పాటలను పాత పాటలను పాడి వాలంటీర్లలో పారవస్యం నింపారు . అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఐక్యత పరుగును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రగతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, అధ్యాపకులు సుమంగళి, నందిని, హేమ, మారుతి, అనూష, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటలు మానసిక, శారీరక దృఢత్వానికి దోహదపడతాయి

మునిసిపల్ కమిషనర్ రాముడు



ప్రజాభూమి,పులివెందుల
ఆటలు మానసిక శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయని మున్సిపల్ కమిషనర్ రాముడు అన్నారు శుక్రవారం స్థానిక నారాయణ పాఠశాల లో నారాయణ ప్రీమియర్ లీగ్ ని నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మునిసిపల్ కమిషనర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఆటలు ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటలు ఆడటం విద్యార్థి దశ నుండే అలవాటు చేసుకోవాలని, ఇలా ఆటలు ఆడటం వలన మానసిక, శారీరక దృఢత్వానికి దోహదప డతాయని,విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా ఇలా గేమ్స్ లో కూడా పాల్గొని ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు.అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతు లు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం కిరణ్ కుమార్ రెడ్డి , పాఠశాల ప్రిన్సిపాల్ హరిత రెడ్డి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాగునీటి మురుగు కాలువలకు అడ్డంకులు తొలగింపుకు చర్యలు

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
మొంథా తుపాను కారణంగా ముంపుకు గురైన పొలాలలోని నీటిని బయటకు పంపేందుకు మురుగు కాలువలకు అడ్డంకులు తొలగించే విధంగా అవసరమైన చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం అమరావతి నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఐటీఈ అండ్ సి,రియల్-టైమ్ గవర్నెన్స్, హెచ్ఆర్డి విభాగం కార్యదర్శి కాటమనేని భాస్కర్ జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.తుపాను కారణంగా ముంపుకు గురైన పంట పొలాల్లోని నీరు బయటకు పోయేందుకు జిల్లాల్లో తీసుకుంటున్న చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ జిల్లాలోని పరిస్థితులను వివరించి వ్యవసాయ, ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల అధికారులను అప్రమత్తం చేసి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయనకు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తో పాటు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, ఏడి మణిధర్, ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముద్దిరెడ్డిపల్లిలో వైభవంగా నాగుల ప్రతిష్ట

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లి డ్వాక్రా కాలనీలో వెలసిన ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం నాగుల ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి దేవాలయంలో సుప్రభాత సేవ, ప్రత్యేక అలంకరణ చేశారు. మూల విరాట్ ఆంజనేయస్వామి ఆంజనేయస్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ప్రత్యేక హోమాల అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ నాగుల విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట చేశారు. విగ్రహాలకు అర్చన, అభిషేకాలు అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన కాలనీలో దేవాలయ విగ్రహాల ప్రతిష్ట వంటి పుణ్య కార్యక్రమాలు నిర్వహించుకోవడం వల్ల ప్రజలు ఆధ్యాత్మిక చింతనతో ఉంటే కాలనీవాసులకు మంచి జరుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో డ్వాక్రా కాలనీకు శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ విడుదల చేయించిన రూ.92.50 కోట్లతో అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవిన హళ్లి ఆనంద్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ భారతీ, పి.హరీష్ , చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఘన నివాళి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని సప్తగిరి జూనియర్ కళాశాలలో శుక్రవారం ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. సప్తగిరి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మంజునాథ్, సప్తగిరి కళాశాల ఏఓ బి. గంగిరెడ్డి, ఎన్.ఎస్.ఎస్ పిఓలు ప్రకాష్ రెడ్డి తదితరులు వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ 1875 అక్టోబర్ 31 గుజరాత్ లోని నాడియర్ లో జన్మించారని తెలిపారు. పటేల్ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడే కాకుండా స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో అనేక సంస్థానాలను విలీనం కావడానికి కృషి చేసి విజయం సాధించి భారతదేశం ఉక్కు మనిషిగా పేరుగాంచారని కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంగ్లాండ్ లో బారిష్టర్ పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగి వచ్చి దేశంలో జరుగుతున్న జాతీయ ఉద్యమానికి ఆకర్షితుడై బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో పాలుపంచుకున్నారని చెప్తారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశానికి మొట్టమొదటి ఉప ప్రధానిగా ,మొదటి హోమ్ మినిస్టర్ గా అనేక సంస్థానాలను విలీనం చేసి భారతదేశాన్ని ఏకతాటిపై నిలిపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు విక్రయాలపై సమగ్ర విచారణ జరిపించాలి



-ఎక్సైజ్ అధికారుల వ్యాఖ్యలు శోచనీయం-వినతిపత్రం అందజేసినప్రజా సంఘాల ఐక్యవేదిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం ప్రాంతంలో కల్తీకల్లు జరగలేదని, కల్తీకల్లు సేవించిన వ్యక్తులు అలా వ్యవహరించడం సర్వసాధారణమని ఎక్సైజ్ ఉన్నతాధికారులు పేర్కొనడం సిగ్గుచేటని ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు విమర్శించారు. ఎక్సైజ్ ఉన్నతాధికారుల వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు శుక్రవారం రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేసి కల్తీకల్లు విక్రయాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, కల్తీ కల్లు విక్రయాలపై చర్యలు తీసుకొని విక్రేతలను కఠినంగా శిక్షించాలని రాజకీయ పార్టీలు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిఐకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఆ తర్వాత ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ గోవింద నాయక్, సీఐ లక్ష్మి దుర్గయ్యలు కల్లు కల్తీ జరగలేదని చెప్పడం సిగ్గుచేటుగా ఉందన్నారు. రెండు రోజులపాటు కల్లు తాగిన పేదలు విచిత్రమైన వింతగా ప్రవర్తిస్తుంటే బాధితుల పక్షాన ఉండాల్సిన అధికారులు ఇలా చెప్పడం శోచనీయమన్నారు. కల్తీ లేకపోతే హిందూపురం సమీపంలోని పులమతి రోడ్డు లోపక్కన సర్వే నంబర్ 463 -6 గల తోటలో కల్లు తయారీ కేంద్రం ఉండడం వాస్తవం కాదా, అక్కడ కల్తీగా తయారు చేయడం వాస్తవం కదా అధికారులుగా మీరేం చేస్తున్నట్టు ప్రశ్నించారు. ఎక్కడో ఈత కల్లును తీసుకొచ్చి శాంపిల్ పంపించి అంతా బాగా ఉందని చెప్పడం ఎవరిని మభ్యపెట్టడానికని దుయ్యపట్టారు. బాధ్య త కలిగిన అధికారులు కల్లులో కల్తీ జరగలేదని చెప్పడం తగదన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎక్సైజ్ సూపరింటెండెంట్, సీఐపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా కల్లును కల్తీ చేసిన యజమానువపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని రాజకీయ, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి.పి జిల్లా కార్యదర్శి ఏ. శ్రీనివాసులు, ఎంఐఎం పార్టీ కార్యదర్శి మున్నా, ఆంధ్ర ప్రదేశ్ ఎరుకుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు కే.బి శంకరయ్య, ఆల్ ఇండియా బి ఎస్ పి పార్టీ జిల్లా అధ్యక్షులు హరికుమార్, జై భారత్ భీమ్ రావు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఊటుకూరు నాగరాజ్, ఆర్ వై ఎఫ్ జిల్లా నాయకులు ఊటుకూరు నరసింహమూర్తి, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శనివారం 1, నవంబర్ 2025

# చేనేత వర్గాలను పట్టించుకోలేని జగన్

## తుఫాన్ సాయంగా 65 చేనేత కుటుంబాలకు 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేసిన మంత్రి రామానాయుడు

**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

వైసిపి ఐదేళ్ల పాలనలో చేనేత పరిశ్రమ, కార్మికుల అభివృద్ధి, సంక్షేమాన్ని జగన్ పట్టించుకోలేదని..... కనీసం తుఫాను భారీ వర్షాలు సమయంలోను 100 గ్రాముల బియ్యం, ఒక రూపాయి కూడా సాయం అందించలేదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం దగ్గులూరు గ్రామంలో నందు తుఫాన్ ప్రభావిత 655 చేనేత కుటుంబాలకు 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు తుఫాన్ తీరం దాటిన మరుసటి రోజు నుంచే పెద్ద ఎత్తున సాయం అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని , గతంలో వారం పది రోజులు దాటిన పట్టించుకున్న నాథుడే లేదన్నారు. భారీ వర్షాలకు చేనేత మగ్గం దెబ్బతిని, పనిలేని చేనేత కుటుంబాలను ఆదుకునేల కూటమి ప్రభుత్వం సాయం అందిస్తుందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలోనూ సాయం అందిందని, మళ్లీ కూటమి ప్రభుత్వంలో అందుతుందన్నారు. కూటమి ప్రభుత్వానికి



అండగా ఉండే చేనేత కార్మికుల కుటుంబాల్లో కొత్త వెలుగును తీసుకువచ్చేలా చేనేత వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చేలా చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. పవర్ లూమ్ లకు 500 యూనిట్లు, హ్యాండ్లూమ్ లకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు అమలుతో చేనేత పరిశ్రమకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోందని... రాష్ట్రంలో 93 వేల మంది చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూరనుందన్నారు. 50 ఏళ్ళకే చేనేత కార్మికులకు 4వేల రూపాయల పెన్షన్, చేనేత కార్మికులకు ఉచిత భీమా అందించడంతో పాటు, ప్రత్యేకంగా చేనేత క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒక్కసారి ఛాన్స్ ఇవ్వండి అని అధికారంలోకి వచ్చిన జగన్, రాష్ట్రాన్ని 20 ఏళు వెనక్కి తీసుకువెళ్లాడని... మళ్లీ అధికారం కోసం అబద్ధాలు, అసత్యాలతో కల్లబొల్లి మాటలు నమ్మితే రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కు వెళ్ళిపోతుందన్నారు. పనిచేసే మంచి కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, పనిచేయని పనికిమాలిన వైసీపీని భూస్థాపితం చేయాలని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, పాలకొల్లు తాసిల్దార్ వై దుర్గా కిషోర్, మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, కూటమి నాయకులు ఉన్నమట్ల కబర్ధి, పాములు రజిని కుమార్, కలిదిండి రామచంద్ర రాజు, తులా రామలింగేశ్వరరావు, కాపిశెట్టి అయ్యప్ప నాయుడు, సాగ సత్యనారాయణ, ఇంటి శ్రీరాముడు, నెక్కంటి ఆదినారాయణ,రాయి ప్రసాద్, వద్దే సోమచంద్రశేఖర్, బోడపాటి వెంకటనారాయణ,అందె కోటి రామభద్రం,గ్రామ కార్యదర్శి కానూరి రాజేష్ కుమార్,సివిల్ సప్లై డిటి నాగ తేజ, మండల వీఆర్వోలు, వీఆర్ఏలు, గ్రామ ప్రజలు తదితరు నాయకులు పాల్గొన్నారు.

## హేలపురి ఘనచరిత్ర కు తార్కణంగా నిలిచే తూర్పు వీధి గంగానమ్మ జాతర

### ఎమ్మెల్యే బడేటి చంటి

**ప్రజాభూమిప్రతినిధి - ఏలూరు**



హేలాపురి ఘన చరిత్రకు తార్కాణంగా నిలిచే తూర్పువీధి గంగానమ్మ అమ్మవారి జాతర మహోత్సవానికి అంకురార్పణ చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి,దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఏలూరు తూర్పువీధిలో వేంచేసియున్న శ్రీ గంగానమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ పోతురాజుబాబుల జాతర మహోత్సవానికి అంకురార్పణగా ముడుపు కట్టే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి,మీనా దంపతులు,దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌లు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం వారిని తూర్పువీధి కొలుపుల కమిటి కన్వీనర్ వంకినేని భానుప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏలూరు, దెందులూరు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ హేలాపురి చరిత్రలో ప్రత్యేక గుర్తింపును, ఖ్యాతిని పొందిన తూర్పువీధి గంగానమ్మ జాతర మహోత్సవం వైభవోపేతంగా జరగాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అలాగే అందరూ కలిసికట్టుగా జాతరను నిర్వహించుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసి విజయవాడ జోన్ - 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మమిళ్ళపల్లి పార్థసారధి, కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టాలను నమోదు చేస్తే ధాన్యం కొనుగోలు చేయమనే నిబంధన అన్యాయం

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ విమర్శ

**ప్రజాభూమి ప్రతినిధి - దెందులూరు**



తుఫాను నష్టాలను నమోదు చేస్తే ఆ భూమికి సంబంధించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయదని నిబంధనలను రూపొందించడం అన్యాయమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం దెందులూరు మండలంలో కొవ్వలిలో తుఫాను పంట నష్టాలను రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ తుఫాను అన్నదాతలకు నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రైతును ఆదుకుంటామని చెప్పిన ప్రభుత్వం ఆచరణలో పంట నష్టాలను నమోదులో అనేక నిబంధనలు పెట్టడం, రైతులను కౌలు రైతులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. పంట నష్టాల నమోదు ఎన్యుమరేషన్ నిబంధనలు సడలించాలని కోరారు. దేవాలయ కౌలు రైతు కట్టా కృష్ణ మాట్లాడుతూ దేవాలయ భూములకు ముందే కౌలు చెల్లించామని, తుఫాను వల్ల నష్టపోయామని కాబట్టి దేవాలయ భూముల కౌలు రద్దుచేసి పంట నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌలు రైతులు, రైతులు పాల్గొన్నారు.

## కె. కోట డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం





**ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట**

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయ బాబు సూచనల మేరకు కళాశాల విద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నేడు రాజనీతి శాస్త్రం, ఎన్. ఎస్. ఎస్ విభాగముల సంయుక్త ఆధ్వర్యంలో "జాతీయ ఐక్యతా దినోత్సవం" వేడుకలను నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వర రావు "వల్లభాయ్ పటేల్ " చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ప్రసంగిస్తూ స్వతంత్ర భారతదేశాన్ని ఏకం చేయడానికి పటేల్ ఎంతో కృషి చేశారని పటేల్ కృషిని కొనియాడారు. అనంతరం రాజనీతి శాస్త్ర అధ్యాప కుడు ధారావతు మల్లేష్ ప్రసంగిస్తూ పటేల్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వర రావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, బి రాజు, పి ఏడు కొండలు, ఎం విజయ కృష్ణ, కల్పనతోపాటు సిబ్బంది కుమార్ రాజా , విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో అన్నదానం చేసిన శ్రీ కన్య రెస్టారెంట్ అధినేతలు

**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**



పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో వేంచేసిన పంచారామ క్షేత్రం శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులకు పాలకొల్లు బ్రాడీపేట బైపాస్ రోడ్డు వద్ద గల శ్రీ కన్య రెస్టారెంట్ అధినేతలు పెన్మెచ్చ కేశవరావు,వరలక్ష్మి దంపతులు, రేవంత్ వర్మ, సుప్రియ దంపతులు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మీసాల రామచంద్రరావు( రాము), ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు అన్నదానం చేసిన దాతలు కేశవరావు దంపతులను, రేవంత్ వర్మ దంపతులను ఘనంగా సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## గుప్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

### మడుపల్లి మోహన గుప్తాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు





**ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు**

గుప్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ సంవత్సరం 2025 లో శ్రీ కృష్ణమూర్తి సాహిత్య పురస్కారం అవార్డుకు గుంటూరు జిల్లా కొలకలూరు గ్రామీణ ప్రాంతానికి చెందిన పి సత్యవతి ని ఎంపిక చేసినట్లు గుప్తా ఫౌండేషన్ అధినేత మడుపల్లి మోహన్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ గుప్తా మాట్లాడుతూ పేదలకు ఆర్థికంగా నగదు తో పాటు ఆరోగ్య సంబంధిత విషయంలోనూ బాధ్యతగా ఫౌండేషన్ సేవలందిస్తుంద న్నారు. రెడ్ క్రాస్ సొసైటీ లో డయాలసిస్ పేషెంట్లకు సేవలు అందించేందుకు 15 లక్షల రూపాయలు విరాళం ఇచ్చామని తెలిపారు. అదేవిధంగా నగరంలోను వీధి ప్రాంతాల్లోనూ వందలాదిమంది నిరుపేద కుటుంబాలకు ఎంతో సహాయ సేవలు అందించినట్లు తెలిపారు. అదేవిధంగా ఏలూరు నగరంలోని గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద తల సేమియా బ్లాక్ నిర్మాణం కోసం 60 లక్షల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా 15 మంది నిరుపేదలకు చెందిన ఒక్కొక్కరికి అందజేసినట్టు తెలిపారు. అంతేకాకుండా నిరుపేద విద్యార్థులకు ఇంజనీరింగ్ చదివేందుకు ఆర్థిక సహాయం కింద 2,50,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ద్వారకా తిరుమలలో ఉన్న హాస్పిటల్‌కి వికలాంగుల సహాయార్థం 2025 సంవత్సరంలో వికలాంగులకు 8 లక్షల 69 వేల రూపాయలు అందజేశామన్నారు. ఇదిలా ఉండగా కృష్ణమూర్తి సాహిత్య పురస్కారం అవార్డునకు గాను ఎంపికైన పి సత్యవతికి అవార్డుతోపాటు 3 లక్షల రూపాయలు నగదు పురస్కారం కూడా అందజేస్తున్నట్లు గుప్తా ఫౌండేషన్ అధినేత మోహన్ గుప్తా తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మడు పల్లి మోహన్ గుప్తాకు 80 పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరు మండలంలోని పత్రు గ్రామంలో ఉన్న తమ స్థలంలో గ్రామస్తుల కోసం కళ్యాణ మండపం నిర్మించేందుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని శ్రీపత్రు గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## తెల్లం స్వాతి కుటుంబానికి 30 వేల రూపాయలు వితరణ

### బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**ప్రజాభూమి, జీలుగుమిల్లి**

ఇటీవల భర్తను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్న కుటుంబానికి పోలవరం శాసనసభ్యులు బాలరాజు 30 వేల రూపాయలు వితరణ చేశారు. జీలుగుమిల్లి మండలం పాకలగూడెం గ్రామానికి చెందిన తెల్లం స్వాతి అనే మహిళ భర్తను కోల్పోయి, ముగ్గురు చిన్నారుల బాధ్యతలను మోస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో జీవనం కొనసాగిస్తున్న పరిస్థితి తెలుసుకున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హృదయపూర్వకంగా స్పందించారు. ఆమె కుటుంబం ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని, ఎమ్మెల్యే వెంటనే స్పందించి చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 30,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "సమాజంలో ఎవరు ఇలాంటి దుస్థితిలో ఉంటే మనం పక్కన నిలబడి అండగా ఉండటం మన కర్తవ్యం. ప్రభుత్వ పథకాలతో పాటు వ్యక్తిగతంగా కూడా మనం సహకారం అందించాలి. తెల్లం స్వాతి కుటుంబానికి భవిష్యత్తులో కూడా విద్య, వైద్యం, జీవనోపాధి విషయంలో పూర్తి స్థాయిలో సహాయం చేస్తాం" అని అన్నారు. ఎమ్మెల్యే స్వయంగా ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడి, పిల్లల భవిష్యత్తు గురించి వివరాలు తెలుసుకున్నారు. పిల్లలు చదువులో వెనుకపడకుండా ఉండేందుకు అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.



ఈ సందర్భంలో గ్రామస్తులు ఎమ్మెల్యే మానవతా చర్యను ప్రశంసించారు. "ఇబ్బందుల్లో ఉన్నవారిని తన సొంత కుటుంబసభ్యుల్లా ఆదరిస్తున్న బాలరాజు అందరికీ ఆదర్శం" అని స్థానికులు అభిప్రాయపడ్డారు. చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ఇప్పటివరకు పోలవరం నియోజకవర్గంలో అనేక పేద కుటుంబాలకు, విద్యార్థులకు, రోగులకు, వృద్ధులకు అండగా నిలుస్తూ మానవతా సేవలకు మారుపేరుగా మారింది. ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉండే నాయకుడిగా, మానవతా దృక్పథంతో ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే నేతగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరోసారి తమ విశిష్టతను చాటారు.

## పాలకొల్లు మాంటిసోరిలో ఘనంగా ఏకతా దివస్

**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**




భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతిని పురస్కరించుకుని ఈరోజు పాలకొల్లు లజపతిరాయ్ పేటలోని మాంటిసోరి స్కూల్ & జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్థానిక టౌన్ పోలీసులు సర్కిల్ ఇన్స్పెక్టర్ రజినికుమార్, స్కూల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయులు సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పరిష్కరించుని సమావేశానికి అధ్యక్షత వహించినటువంటి సెక్రటరీ & కరస్పాండెంట్ కె వి కృష్ణ వర్మ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత ఐక్యతకు, అఖండతకు, సమగ్రతకు చిహ్నమని,ఆయన జాతికి అందించిన సేవలు అనిర్వచనీయమని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాలకొల్లు టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రజిని కుమార్ మాట్లాడుతూ భారత మొట్టమొదటి ఉప ప్రధాని మరియు హోంశాఖ మంత్రి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్రం సిద్ధించిన తర్వాత భారతదేశంలో అంతర్గతంగా, తమను తాము పాలించుకుంటున్నటువంటి అనేకమైనటువంటి రాజ్యాలను స్వతంత్ర భారతదేశంలో విలీనం చేయడానికి ఎంత కృషి చేశారని, విలీనం చేయడానికి వ్యతిరేకించిన కొంత మంది రాజ్యాధినేతలపై సైనిక చర్య తీసుకుని మరీ భారత అఖండతను సుసంపన్నం చేశారని, ఆయన పోరాట పతిమ అద్భుతమని, ప్రతి సంవత్సరం ఆయన జన్మదినాన్ని ఏకతా దివస్ గా జరుపుకోవడం చాలా ప్రశంసనీయమని, విద్యార్థులు ఇటువంటి నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని, దేశం కోసం ఎటువంటి త్యాగాలు కైనా సంసిద్ధంగా ఉండాలని, ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చిలుకూరు కుమార్,ఏఎస్ఐలు శివాజీ, మార్లింగం, టౌన్ పోలీస్ సిబ్బంది స్కూల్ ప్రిన్సిపాల్ కిషోర్, కళాశాల ప్రిన్సిపాల్ సాయి షణ్ముఖ్, అధ్యాపకులు,ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు, తదనంతరం పూలపల్లి అంబేద్కర్ విగ్రహం నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఏకతా రన్ నిర్వహించారు.

## 2న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సాఫ్టాల్ సెలక్షన్స్



**ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట**

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సీనియర్ మెన్ సెలక్షన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కామవరపుకోట స్కూల్ ఆవరణలో నవంబర్ 02- ఆదివారం ఉదయం 9 గంటలకు జరుగుతున్నవి కావున ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొన వలసనదిగా జిల్లా సెక్రటరీ మళ్ళా ప్రతిమదేవి ప్రెసిడెంట్ మిడతా రమేష్ మరియు ట్రెజరర్ మానవతా మూర్తి తెలియజేశారు. వచ్చే క్రీడాకారులు 3ఫొటోస్ ఆధార్ కార్డు తీసుకొని రావాలని ఎంపిక అయిన వారు త్వరలో జరుగబోవు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేసారు. సెలక్షన్ వచ్చే క్రీడాకారులు ఏమైనా సందేహాలు ఉన్న యెడల పీడీ ఎమ్ సుబ్బారావు ని సంప్రదించాలని ఫోన్ నెంబర్ 9493339424 తెలిపారు.

## ఎల్.ఆర్.ఎస్ గడువు పొడిగింపు



**ప్రజాభూమి ప్రతినిధి - ఆకివీడు**

ఆంధ్రప్రదేశ్‌లో లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్. ఆర్ .ఎస్) దరఖాస్తుల గడువును రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పొడిగించింది. మొదటగా అక్టోబర్ 23తో ముగియాల్సిన గడువును, ప్రజా డిమాండ్ మేరకు వచ్చే ఏడాది జనవరి 23 వరకు కొనసాగిస్తూ ప్రభుత్వం తాజా ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ నిర్ణయం వల్ల అనధికార ప్లాట్లను చట్టబద్ధం చేసుకోవాలనుకునే వేలాది మంది లబ్ధిదారులకు రిలీఫ్ లభిస్తుందని, గత మూడు నెలల్లోనే పెద్ద మొత్తంలో అప్లికేషన్లు వచ్చాయని తేజ బిల్డింగ్ ప్లాన్స్ మరియు ఎల్. ఆర్.ఎస్ కన్సల్టెన్సీ చొప్పళ్ళ ప్రకాష్ బాబు తెలిపారు. ఇంకా మరి కొంతమంది యజమానులు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసే దశలో ఉండటంతో, గడువు పెంపు అవసరమని ప్రభుత్వం భావించి రియల్ ఎస్టేట్ రంగంలో గత కొన్నేళ్లుగా లేఅవుట్లపై వివాదాలు, నిబంధనల సమస్యలు పెరగడంతో ప్రజలు ఆస్తి చట్టబద్ధతపై ఆందోళన చెందుతున్న సందర్భంలో ఎల్.ఆర్.ఎస్ ఒక కీలక సహాయకంగా మారింది అని అన్నారు. ఈ స్కీమ్ ద్వారా పట్టణ ప్రణాళిక నిబంధనలకు సరిపడే విధంగా భూ వినియోగం నియంత్రణలోకి వస్తుందని, దాంతో ప్రజలకు ప్రభుత్వ గుర్తింపు, బ్యాంకుల నుంచి రుణ సౌకర్యాలు, మౌలిక వసతుల, అభివృద్ధి వంటి ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. గడువు పెంపుతో ఇంకా చాలామంది లాభపడే అవకాశముందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## పది తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై సుదీర్ఘ చర్చ

### జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్

**ప్రజా భూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా**



జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ క్యాంప్ ఆఫీస్ లో శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లా విద్యా శాఖాధికారి నారాయణతో సమావేశం నిర్వహించారు. ఈ విద్య సంవత్సరంలో పది తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై ఇరువురు సుధీర్ఘంగా చర్చించారు. గత సంవత్సరం జిల్లా ఉతీర్ణత శాతం 16% మాత్రమే ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఈ విద్యా సంవత్సరం దాన్ని గణనీయంగా పెంచేందుకు పాఠశాలల్లో బోధన నాణ్యత, పునర్విమర్శ తరగతులు, ప్రత్యేక పాఠాలు, మానిటరింగ్ వ్యవస్థ, తల్లిదండ్రుల సమావేశాలు వంటి చర్యలను విస్తృతంగా అమలు చేయాలని చైర్‌పర్సన్ సూచించారు. ఈ సంవత్సరం 9వ తరగతి పిల్లలకు 10వ తరగతి ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని, అదేవిదంగా ఈ నెల 26వ తేదిన విద్యార్థుల అవగాహన కొరకు మోక్ పార్లమెంట్ నిర్వహణ వంటి అంశములపై పాటశాల స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నాము అని పేర్కొన్నారు. అలాగే విద్యార్థుల కోసం రూపొందించిన 'విజయకేతనం' పుస్తకాలను గత సంవత్సరంతో పోలిస్తే ఈ సారి మరింత ముందుగానే పంపిణీ చేస్తామని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు మానసిక దృఢత కార్యక్రమాలు, ప్రతిరోజూ టెస్ట్‌లు, సమయపాలన వంటి అంశాలను పాఠశాలల్లో ప్రోత్సహించాల్సిందిగా సూచించారు. విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల అభివృద్ధికి కీలకమని పేర్కొంటూ క్రీడా సామగ్రి పంపిణీ గురించి కూడా చర్చించారు. పిల్లల్లో క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ పెంచడంలో క్రీడలు ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. జిల్లా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు జిల్లా పరిషత్ మరియు విద్యాశాఖ కలిసి సమన్వయంతో పని చేస్తాయని చైర్‌పర్సన్ తెలిపారు.

# ప్రజాభూమి

**కాకినాడ, కోనసీమ** 5

**శనివారం , 1 నవంబర్, 2025**


## మత్స్యకారులకు ప్రభుత్వం ఇచ్చిన నిత్యవసర సరుకులు ఎమ్మెల్యే సత్యప్రభ పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం లోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో మత్స్య శాఖ అధికారి రాజేంద్ర ఆధ్వర్యంలో మత్స్యకారుల ప్రత్యేక సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా వారం రోజుల పాటుగా చేపల వేటకు అంతరాయం ఏర్పడడంతో ఉపాధి లేక మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులకు ఎదురుకున్నారని కూటమి ప్రభుత్వం గుర్తించి మత్స్యకారులకు 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది అన్నారు. అంతేకాకుండా వేటకు వెళ్లి చనిపోయిన కుటుంబాలకు చెక్కులను కూడా ఈ సందర్భంగా ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసు, కౌన్సిలర్లు అలమండ చలమయ్య, బొద్దిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణస్వామి ఎండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ, రాయుడు చిన్న నాయకులు ఏలేశ్వరం మండలం ట్ డి పి అధ్యక్షులు జ్యోతుల పెద్దబాబు బుగతా శీను, కర్రోతి గాంధీ, తాసిల్దార్ కుసరాజు, ఎమ్మెస్ఓ కే. రవి, తదితర నాయకులు, అధికారులు, మత్స్యకారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేద, మధ్యతరగతి వర్గాలకు ఉపశమనం

**పారదర్శకంగా చెక్కుల పంపిణీ – ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**
**కూటమి అధికారంలోకి వచ్చాక 22 దఫాలుగా రూ. 4.44 కోట్ల చెక్కుల పంపిణీ.**



ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – సీఎం రిలీఫ్ ఫండ్ పేద, మధ్యతరగతి వర్గాల వారికి ఉపశమనంగా నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు స త్యా నం ద రా వు వ్యా ఖ్యా నిం చా రు. రావులపాలెం క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ తో అర్హులందరికీ పారదర్శకంగా చెక్కుల పంపిణీ జరుగుతుందన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో 22 దఫాలుగా రూ. 4.44 కోట్ల చెక్కులను పంపిణీ చేశామన్నారు. అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ఇటు ఇన్సూరెన్స్ కవర్ కాని రోగులకు సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా 7గురికి రూ.10,50,829ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, కొప్పిశెట్టి ప్రసాద్, జక్కంపూడి బాలాజీ, సూరపారెడ్డి సత్య, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏలేరు కాలువకు గండి... పరిశీలించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



జగ్గంపేట, ప్రజాభూమి ప్రతినిధి.

కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రాజుపాలెం వద్ద ఏలేరు కాలువకు గండి పడింది. ఏలేరు రిజర్వాయర్ లోకి భారీగా నీరు వచ్చి చేరుతుండటంతో కిందికి 8675 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దాంతో ఏలేరు కాలువ ఉధృతంగా ప్రవహిస్తుంది. ఇప్పటికే అధికారులు పలు చోట్ల గట్లను పటిష్ట పరిచారు. ఐతే రాజుపాలెం వద్ద బలహీనంగా ఉన్న చోట నుండి నీరు పొంగి గండిపడింది. అలా గండిపడి వరి పంట పొలాలను ముంచుతుంది. గండిపడిన ప్రాంతాలను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు అధికారులతో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ అతివృష్టి, అనావృష్టి రైతులను ముంచేస్తూ ఉంటుంది. నీరు ఎక్కువైనా పొలానికి ఇబ్బందే, నీరు తక్కువైన పొలానికి ఇబ్బందే. అయితే ప్రకృతి వల్ల రైతులు ఎప్పుడు నష్టపోతూ ఉన్నారు. రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి సకాలంలోనే వారికి నష్టపరిహారాన్ని అందజేస్తామని తెలియజేశారు.

## మొంథా తుఫాన్, ఏలేరు వరద వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన తుమ్మలపల్లి రమేష్

**రాజుపాలెం లో ఏలేరు కాలువ గండి పూడ్చివేత పనులను పర్యవేక్షించారు.**



జగ్గంపేట. ప్రచాభూమి ప్రతినిధి.

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామంలో ఏలేరు ప్రాజెక్టు వరద నీటి వల్ల ఏలేరు కాలువ గండిపడటంతో ఈరోజు కూటమి నాయకులు తో కలిసి జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అక్కడికి వెళ్లి గండి పూడ్చివేత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తుఫాన్ ప్రభావం కారణంగా ఆ నీట మునిగిన పంట పొలాలను రమేష్ పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడారు రాజుపాలెం గ్రామంలోచిన్న ఏలూరు కాలువ మరొకసారి గండి పడకుండా శాశ్వతంగా గండి కొట్టకుండా ఉండేందుకు స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి తెలియజేసి సిమెంట్ వాల్ను ఇక్కడ నిర్మించడానికి కృషి చేస్తామని అన్నారు. అలాగే నీట మునిగిన పంట పొలాలకు కూటమి ప్రభుత్వం నష్టపరిహారం అందజేస్తుందని రైతులను ఆదుకుంటుందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లాంటి బలమైన నాయకత్వం ఉండడం వల్ల మంథా తుఫాను వల్ల నష్టం తగ్గించగలిగామని అన్నారు.

## ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లను తిరిగి బాగు చేస్తాం

**:- మంత్రి కందుల దుర్గేష్**

**- తుఫాన్ ధాటికి దెబ్బతిన్న కానూరు-ఉసులుమర్రు రోడ్డును పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్**



నిడదవోలు ప్రజా భూమి ప్రతినిధి

భారీ వర్షాలు, మొంథా తుఫాన్ నేపథ్యంలో నిడదవోలు నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లను ప్రభుత్వ సహకారంతో తిరిగి బాగు చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శుక్రవారం నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి కందుల దుర్గేష్ మొంథా తుఫాన్ ధాటికి దెబ్బతిన్న కానూరు–ఉసులుమర్రు రోడ్డును మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం పరిశీలించారు. రోడ్డు బాగా దెబ్బతిన్నదని, రూ.3 కోట్లతో కానూరు–ఉసులుమర్రు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఇప్పటికే ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించి అనుమతి పొందడంతో పాటు నిధులు మంజూరు చేయించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇక్కడ రోడ్డు వేసిన ప్రతిసారి దెబ్బతింటున్న నేపథ్యంలో ఈ దఫా సిమెంట్ రోడ్డు వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విజ్ఞప్తి చేశామన్నారు. అందుకు ఆయన అంగీకరించారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మరో రెండు రోజుల్లో పనులు మొదలు పెట్టాలని ఈ సందర్భంగా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. రూ.3.24 కోట్లతో చివటం, ఉండ్రాజవరం, తాడిపర్రు గ్రామాలను కలుపుతూ వడ్లూరు– తీపర్రు రోడ్డు మంజూరు చేయించిటన్లు మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఇప్పటికే సంబంధిత రోడ్డుకు శంకుస్థాపన చేశామని, పనులు ప్రారంభమై పురోగతిలో ఉన్నాయని తెలిపారు. కాల్దారి రోడ్డుకు రూ.60 లక్షలు మంజూరు చేయించామన్నారు. ఇప్పటికే ఇరువైపులా సిమెంట్ తో కూడిన అప్రోచ్ రోడ్డు నిర్మాణాలు పూర్తయ్యాయి అని వివరించారు. రూ.4.20 కోట్లతో దమ్మెన్ను, మోర్త, ఉండ్రాజవరంలను కలుపుతూ కానూరు–లంకలకోడేరుకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఇప్పటికే ఈ రోడ్డుకు సంబంధించిన కాంట్రాక్టర్ల తుది ఎంపిక పూర్తయిందన్నారు. త్వరలోనే పనులు మొదలుపెడతామన్నారు. ఇటీవల సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో చర్చించి రూ.8.30 కోట్లతో రోడ్ల నిర్మాణాలకు అనుమతులు తీసుకొచ్చామని మంత్రి దుర్గేష్ అన్నారు. అందులో భాగంగా రూ.4.15 కోట్లతో ఖండవల్లి– ముక్కామల రోడ్డు, రూ.4.15 కోట్లతో దువ్వ– తీతలి, మునిపల్లి రోడ్డును నిర్మించనున్నామన్నారు. ఈ క్రమంలో సూర్యారావుపాలెం, పసలపూడి గ్రామాలకు రోడ్డు వేయనున్నామన్నారు. టెండర్లు పిలిచాక పనులు ప్రారంభిస్తామన్నారు. ఇవి కాకుండా పంచాయతీ రాజ్ శాఖ తరపున ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో నియోజకవర్గంలో రూ.11 కోట్లతో గ్రామాల్లో అంతర్గత రోడ్లను బాగు చేయించామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ మధ్య కాలంలో మరిన్ని ప్రతిపాదనలు పంపించి మరో రూ.5 కోట్లను మంజూరు చేయించామన్నారు. ఎంపీ ల్యాడ్స్ నుండి కొన్ని నిధులు తీసుకొని రోడ్లను బాగు చేయడంతో పాటు పురందేశ్వరితో మాట్లాడి కమ్యూనిటీ హాళ్లను నిర్మిస్తున్నామన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో రోడ్లను వేయడంతో పాటు డ్రైన్లు నిర్మించాల్సిన అవసరాన్ని మంత్రి దుర్గేష్ వివరించారు. మరో నెల రోజుల్లో పుంత రోడ్లు, డ్రైన్లు బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు సమీకరిస్తున్నామన్నారు.



## రంపచోడవరం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేయాలి ( సిపిఎం)



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

పోలవరం నిర్వాసితుల సమస్యలు త్వరగా పరిష్కారం కావాలంటే రంపచోడవరం కేంద్రంగా నూతన జిల్లాను ఏర్పాటు చేయాలని, వి ఆర్ పురం సి పి ఎం పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం చొక్కనపల్లి గ్రామంలో సున్నం.సీతమ్మ అధ్యక్షతన జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా కేంద్రం పాడేరు ప్రజలకు అందని ద్రాక్షలా ఉందని, జిల్లా అధికారులను కలిసి తమ సమస్యలను నేరుగా చెప్పుకొనే అవకాశం లేకుండా ఉన్నదని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. రంపచోడవరం లోని 11 మండలాలు, ఏలూరులోని 4 మండలాలు, నాన్ షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజన గ్రామాలను కలుపుతూ రంపచోడవరం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటు చేయడం వల్ల జిల్లా అధికారులందరూ అందుబాటులో ఉంటారని ఏ సమస్య వచ్చినా ప్రజలు నేరుగా అధికారులకు చెప్పుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. దీనికి తోడు ఏలూరులో నాలుగు మండలాలు పోలవరం సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, రంపచోడవరం 5 మండలాల్లో నిర్వాసితుల సమస్య ప్రధానంగా ఉన్నదని, రంపచోడవరం కేంద్రంగా నూతన జిల్లా చేయడం వలన నిర్వాసితుల సమస్య ప్రధాన ఎజెండాగా జిల్లా అధికారులకు ఉంటుందని, దాని ద్వారా త్వరగా నిర్వాసితుల సమస్య పరిష్కారం అవడానికి వీలవుతుంది కావున మన ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నూతన జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు తోడం.రాజు, గొర్రెరాజు, అనిల్, నాగేశ్వరరావు, బూబమ్మ, శ్రీను, బాలు, గాలి దేవుడు, మధు ు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు ఆర్థిక సహాయం పంపిణి



మామిడికుదురు, ప్రజాభూమి ప్రతినిధి.

మొంథా తుఫాన్ బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం మండల పరిధిలోని లూటుకుర్రు గ్రామంలో మొంథా తుఫాన్ బాధిత కుటుంబాల వారికి నిత్యావసరాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మరియు స్థానిక శాసన సభ్యులు గిడ్డి సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రజలు అధికారులు సమన్వ యంతో పనిచేయడం మూలంగా తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొని నష్టాలను నివారించగలిగారన్నారు. ఇన్ని జాగ్రత్త చర్యలు పాటించినప్పటికీ దురదృష్టవశాత్తు తాడిచెట్టు పడి గూడపల్లి వీరవేణి చనిపోవడం బాధాకరమన్నారు. మాకనపాలెం లో ఆమె వీరవేణి ఇంటి వద్ద ఆమె చిత్రపటానికి వారు నివాళులర్పించి కుటుంబ సభ్యు లకు ప్రభుత్వం ప్రక టించిన ఆర్థిక సహాయాన్ని స్థానిక శాసన సభ్యులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు సహాయక పునరావాస చర్యలు సమగ్రంగా అమలు చేస్తూ బాధిత కుటుంబాలకు తుఫాన్ సందర్భంగా తాత్కాలిక ఆశ్రయం కల్పించి అన్ని విధాల అండగా నిలవడం జరిగిందన్నారు. రోడ్లపై పడిన విద్యుత్ స్తంభాలు భారీ వృక్షాలను ఎప్పటికప్పుడు తొలగించి రవాణా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ అంశాలపై ప్రభుత్వం యంత్రాంగం ప్రజాప్రతి నిధులు భాగస్వామ్యంతో సమర్థవంతంగా చర్యలు చేపట్టి ఆయా వ్యవస్థలను పున రుద్ధరించడం జరిగిందన్నారు. సుమారు 150 కుటుంబాలు గ్రామంలో బాధ్యత కుటుంబాలను ప్రకటించి తాత్కాలిక ఉపశమనం ఆర్థిక సహాయం నిత్యాసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలకు 25 కేజీల బియ్యం, కిలో పంచదార కిలో కందిపప్పు కిలో ఉల్లిపాయలు కిలో బంగాళాదుంపలు ఒక లీటర్ పామాయిల్, నూనె, ఉచితంగా అందించడం జరిగిందన్నారు. ఆర్థిక సహాయం కింద ఒక్కొక్క కుటుంబానికి రూ 3000 , ఒంటరి వ్యక్తులకు రూ 1000 చొప్పున పంపిణీ చేశారు. స్థానిక శాసనస భ్యులుమాట్లాడుతూ, తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పరంగా సహాయం అందించడం ఒక సామాజిక బాధ్యత అన్నారు ప్రతి ఒక్కరూ ఈ కష్టసమయంలో ముందుకు వచ్చి తమ వంతు సహాయం అందించి ఆయా కుటుంబాలకు అండగా నిలవాలన్నారు. వరి, ఉద్యాన పంటలకు తుఫాన్ మూలంగా వాటిని నష్టాలపై ప్రభుత్వం బృందాల ద్వారా జరిగిన నష్టాల అంచనాలను రూపకల్పన చేస్తోందని, అదేవిధంగా గృహాలు దెబ్బతిన్న వాటికి నష్టపరిహారాలను లెక్కించి అందించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డిఓ కొత్త మాధవి తాసిల్దార్ సునీల్ కుమార్ స్థానిక అధికారులు ప్రజాప్ర తినిధులు పాల్గొన్నారు

## బాలుర ఆశ్రమ పాఠశాలలో బాలుడు పరారీ...







కూనవరం ప్రజాభూమి ప్రతినిధి

మండల పరిధిలోని రేపాక లో ఉన్న బాలుర గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల లో బాలుడు పరారీ, వివరాల్లోకి వెళితే బాలుర గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న గుజ్జా తేజ వీరి సొంత ఊరు వీఆర్ పురం మండలం పెదమట్టపల్లి గ్రామం గుజ్జ శ్రీను జ్యోతి దంపతులకు ఇద్దరు పిల్లలు మొదటివాడైన తేజాను ఆ గ్రామంలో ఐదవ తరగతి చదువు అనంతరం మండలం రేపాక బాలుర ఉన్నత పాఠశాలలో చేర్పించడం జరిగింది గురువారం సాయంత్రం మూడున్నర నాలుగు గంటల సమయంలో పిల్లవాడు కనిపించడం లేదని స్కూల్ పిల్లలు ప్రధాన ఉపాధ్యాయుడు సెలవలో ఉండటంతో ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయుడు ఆనంద్ కు తెలియజేయగా వెంటనే ఆరా తీయగా పిల్లవాడు వెనుక గోడ నుండి పరారైనట్టు తెలుసుకున్న ఉపాధ్యాయులు వెంటనే ప్రధానోపాధ్యాయులకు సమాచారం అందించారు వారు తక్షణమే స్కూల్ వద్దకు చేరుకొని వెతుకులాట ప్రారంభించడంతోపాటు వారి తల్లిదండ్రులకు సమాచారం అందించడం జరిగింది వెంటనే సమాచారం తెలుసుకున్న ఎంపీపీ పాయం రంగమ్మ బాలుర ఆశ్రమ పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయులతో ఎలా జరిగింది వివరాలు అడిగి తెలుసుకున్నారు వెంటనే వెతుకులాట చేయాలని అలాగే పోలీసు వారికి సమాచారం అందించాలని తెలియజేశారు.

## నవంబర్ 4 న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారికి "మహా శాంతి హెూమం"

సఖినేటిపల్లి, ప్రజా భూమి ప్రతినిధి.

బంగాళాఖాతములో ఏర్పడిన "మొంథా" తుఫాను అంతర్వేది మీదుగా తీరం దాటిన సమయములో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు వాటిల్ల కుండా తుఫాను యొక్క తీవ్రత అంతర్వేది గ్రామమునకు వచ్చు సమయ మునకు తగ్గి తీరము దాటినది. ఇది శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి కృపా కటాక్షములతో మాత్రమే సాధ్యము అయినదని ప్రజలు ప్రజా ప్రతినిధులు అంతా ఊపిరి పీల్చుకున్నారు. అందువలన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారికి అత్యంత కృతజ్ఞత భావముతో నవంబర్ 04 వ తేది మంగళవారం ఉ.గం. 8–00 ల నుండి అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామిసన్నిధిలో'మహా శాంతి హెూమము" నిర్వహిం చుటకు ప్రజలు ప్రజాప్రతినిధులుఅధికారులు సంకల్పించారు. గ్రామస్థులు, భక్తులు ఈ కార్యక్రమములో పాల్గొని తీర్థ ప్రసాదములుస్వీకరించి తరించ వలసినదిగా ఆలయ అధికారులు కోరారు. శాంతి హెూమం అనంతరం మహాన్నదానకార్యక్రమము కూడా ఏర్పాటు చేసామని అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం.కె. టి. ఎన్. వి. ప్రసాద్ తెలిపారు.

## ఇందిరాగాంధీకి ఘనంగా నివాళు లర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



మామిడికుదురు, ప్రజాభూమి ప్రతినిధి.

మామిడి కుదురు సెంటర్లో. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 41 వ వర్ధంతి సందర్భంగా మామిడికుదురు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పన శ్రీరామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఇందిరా గాంధీకి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అప్పన శ్రీ రామకృష్ణ మాట్లాడుతూ ఇందిరా గాంధీ హరిత విప్లవం పేదరిక నిర్మూలనకై కృషి చేసిన ఏకైక భారత దేశపు మహిళా ప్రధాని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు నీతిపూడి బాల సత్యనారాయణ మండల వైస్ ప్రెసిడెంట్ బత్తుల సురేష్ బాబు వానరాశి దుర్గారావు వానరాశి దొరబాబు బొంతు గంగాజలం తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబుకు ఘన సన్మానం

జగ్గంపేట ప్రజాభూమి ప్రతినిధి.

స్థానిక గోకవరం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి. చెన్నారావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు) ను ఘన సన్మానం నిర్వహించి జ్ఞాపిక అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చెన్నారావు మాట్లాడుతూ జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలకు నాలుగువసంతాల పాటు సి పి డి సి కమిటీ సభ్యుడిగా సేవలు అందించిన కొండబాబును మా కాలేజీ తరఫున సన్మానం నిర్వహించామని అదేవిధంగా ఆయన అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ అనేక అవేర్నెస్ ప్రోగ్రామ్స్ చేస్తూ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్గా సేవలందిస్తున్న శుభ తరుణంలో ఈ యొక్క సన్మానం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మూర్తి, పాలకుర్తి సురేష్, మానేపల్లి రాజేష్, డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు వై వీర నాగేశ్వరరావు, కే పార్వతి, జి వీరబాబు, సిహెచ్ బాలరాజు, డాక్టర్ జి సురేష్, వై గోపాలకృష్ణ, వై శివ గణేష్, బోదిరెడ్డి చక్ర రావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శనివారం 01 నవంబర్ 2025


## ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల వితరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని గాంధీ సర్కిల్ లో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం కోసం రూ.2,01,116/- తాత ప్రమదనాథ్ కుమారుడు తాత కృపాల్ ప్రమదనాథ్ విరాళంగా అందజేశారు. ఈ మేరకు శుక్రవారం వితరణ మొత్తాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, పెద్ద ఎత్తున నిర్మిస్తున్న దేవాలయానికి దాతలు ముందుకు వచ్చి విరివిగా విరాళాలు అందజేయాలని కోరారు. విరాళాలు అందజేసిన కుటుంబాలకు లక్ష్మీనరసింహస్వామి కరుణాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

### -సిఐటియూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో ఈ నెల 2, 3 వ తేదీలలో రెండు రోజుల పాటు జరుగుతున్న సీఐటీయూ 10వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జెడ్.పి. శ్రీనివాసులు, ఈ.ఎన్. వెంకటేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ నెల నవంబర్ 2 వ తేదీ స్థానిక బీపీఎల్ షోరూం వద్ద బహిరంగసభ ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ, కార్మికులందరు పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎ.వి.ఎన్ నాగేశ్వరరావు, సి.హెచ్. నరసింగరావు హాజరవుతున్నారని తెలిపారు. 3వ తేదీన అంబేద్కర్ భవన్ లో ప్రతినిధుల సభ ఉంటుందన్నారు. గత మహాసభ నుండి జిల్లా వ్యాప్తంగా కార్మికుల కోసం సీఐటీయూ చేసిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేసుకోవడం మహాసభ ప్రధాన ఉద్దేశమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిఐటియూ కార్మికుల పక్షాన నికరంగా పోరాడుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్లు గా మార్చి కార్పొరేట్ ప్రయోజనాల కోసం కార్మికుల శ్రమను దోచిపెడుతోందన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పేరుతో తక్కువ వేతనాలు ఇస్తున్నారన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలా వి ధానాలపై రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు ఈ మహాసభ వేదిక కాబోతుందన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు జి. ఎల్ నరసింహులు, నల్ల లక్ష్మీనారాయణ, ప్రవీణ్, హిందూపురం ప ట్టణ నాయకులు రాము, రామకృష్ణ, మున్సిపల్ యూనియన్ నాయకులు మురళి, నరసింహమూర్తి, రామాంజనేయులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం



ప్రజాభూమి,లేపాక్షి

మండల కేంద్రంలో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి జెండాను ఆవిష్కరించారు. మండల ఏఐటీయూసీ కార్యదర్శి బాలు మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందన్నారు. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఏఐటీయూసీ ఆవిర్భావం నుండి కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తూనే ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గౌతమ్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి గోవిందా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వెంకటేష్, ఐదు కల్లు సదాశివ నగర్ కార్యదర్శి జగదీష్, లతో పాటు నాగప్ప, శివ, వరలక్ష్మి, అలివేలమ్మ, ఉషా,గంగమ్మ,రమ్య తదితరులు పాల్గొన్నారు.

## 7 నుండి గుడ్డం రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

### -8న కళ్యాణోత్సవం -9న బ్రహ్మరథోత్సవం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన గుడ్డం రంగ నాథ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 7వ తేదీ నుండి నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగేంద్రుడు తెలిపారు. ప్రతియేటా తరహాలోనే ఈ ఏడాది కూడా కార్తీక మాసంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 7వ తేదీన సుప్రభాత సేవ, ప్రాకారోత్సవం, అంకురార్పణ, 8వ తేదీన ధ్వజారోహణం, కలశస్థాపన, యాగశాల ప్రవేశం, సాయంత్రం 6 గంటల నుండి శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథ స్వామి కళ్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా 9వ తేదీన సుప్రభాత సేవ, ప్రాకారోత్సవం, ధాత్రి హోమం, మధ్యాహ్నం 1 గంటకు బ్రహ్మరథోత్సవం, గోదర్శనం, గోపూజ, మూడు గంటలకు ముత్తైదువులకు వడి బియ్యం, అన్నమయ్య గానలహరి, సహస్ర దీపాలంకరణ, పార్వటోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 11వ తేదీన ప్రాకారోత్సవం, శయనోత్సవం, వసంతోత్సవం, చక్రస్నానం, సాయంత్రం వెండి ముత్యాల పల్లకిలో నగర ఉత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించిన బీజేపీ నాయకులు

### సర్దార్ పటేల్ కల సాకారం : సమైక్య భారత నిర్మాణం మన బాధ్యత .. బిజెపి నాయకులు





ప్రజా భూమి,ధర్మవరం

భారతదేశపు ఉక్కుమనిషి, జాతి సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని, దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు, దేశ వ్యాప్తంగా జరుగుతున్న జాతీయ ఐక్యతా ర్యాలీలలో భాగంగా సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ధర్మవరం పట్టణంలోని గాంధీనగర్ శ్రీ మారుతి రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైన ర్యాలీ కాలేజ్ సర్కిల్ వరకు కొనసాగింది. విద్యార్థులు చేతుల్లో జాతీయ పతాకాలతో, సర్దార్ పటేల్ చిత్రపటాలతో "ఐక్యతే బలం %-% భారత్ మాతా కీ జై" అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రావాల్సి ఉండగా, ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా 'మొంథా' తుఫాన్ బీభత్సం సృష్టించిన కారణంగా పలు జిల్లాలలో ఏర్పడిన వైద్య, ఆరోగ్య అత్యవసర పరిస్థితులను పర్యవేక్షించాల్సిన అవసరం దృష్ట్యా, ఆయన విజయవాడలో రాష్ట్రస్థాయి వైద్య నియంత్రణ కేంద్రంలో ఈ పరిస్థితిని మానిటర్ చేయాల్సి వచ్చింది. అందువల్ల ఆయన ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. "సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారతదేశ సమైక్యతకు ప్రతీక. ఆయన నిబద్ధత, దృఢసంకల్పం కారణంగా స్వతంత్ర భారతదేశం ఒకటిగా నిలిచింది. దేశ స్వాతంత్ర్యం తర్వాత 562 దేశీయ సంస్థానాలను భారత సమాఖ్యలో విలీనం చేయడం ఆయన అత్యంత చారిత్రాత్మక కృషి. అందుకే ఆయనను దేశ ప్రజలు 'భారతదేశపు ఉక్కుమనిషి'గా గౌరవంగా పిలుస్తారు" అని పేర్కొన్నారు. "సర్దార్ పటేల్ కేవలం రాజకీయ నాయకుడు కాదుబీ ఆయన దేశ ఐక్యత, పరిపాలనా స్థిరత్వం, ప్రజాసేవకు ప్రతీక. ఆయన కల సాకారం కావాలంటే ప్రతి భారతీయుడు సమైక్యతా భావంతో ముందుకు సాగాలి. ఆయన చూపిన మార్గం మనకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని అన్నారు. సర్దార్ పటేల్ స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ'ని నిర్మించడం ఆయన త్యాగాలకు, సేవలకు దేశం ఇచ్చిన గౌరవం. ప్రపంచంలోనే ఎత్తైన 182 మీటర్ల విగ్రహం ఆయన దేశభక్తి, ఐక్యతా సంకల్పానికి ప్రతీకగా నిలుస్తోంది. "ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జరుపుకునే జాతీయ ఐక్యతా దినోత్సవం మనందరికి భారతదేశ సమైక్యత, సార్వభౌమత్వం, ఏకతా విలువలను గుర్తు చేస్తుంది. దేశ బలం ఐక్యతలోనే ఉందని సర్దార్ పటేల్ గారు చెప్పిన సందేశాన్ని ప్రతి పౌరుడు మనసులో నిలుపుకోవాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం పోతుకుంట లో ఉన్న సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, బీజేపీ పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, ప్రోగ్రామ్ ఇన్చార్జ్ అమర దేవేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేష్, లలిత నాట్య కళాక్షేత్రం వారు, పట్టణంలోని వివిధ కళాశాల విద్యార్థులు, వైద్య బృందం, మెప్మా బృందం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





ప్రజాభూమి ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని కదిరి గేట్ చేనేత విగ్రహం ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఏఐటీయూసీ నాయకులు నిర్వహించారు. ఏఐటీ యూసీ జెండాను ఎగురవేశారు. ఏఐటీయూసీ కార్మిక సంఘం నాయకులు ఎర్రంశెట్టి రమణ అధ్యక్షత వహించడం జరిగింది. సందర్భంగా సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ బొంబాయి నగరంలో 1920 అక్టోబర్ 31 వ తేదీన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందని, నాటి నుంచి కార్మికవర్గ హక్కుల కోసమేగాక దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషి చేసి, అసాధారణ త్యాగాలు, బలిదానాలు, పోలీసు దాష్టీకాలు,పెట్టుబడుదార్ల గూండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండనలతో ఏఐటీయూసీ చరిత్ర యావత్తు ఎరుపెక్కిందన్నారు. కోట్లాది మంది కార్మికవర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని, ఏఐటీయూసీ ఒకానొక చారిత్రక నేపథ్యంలో ఏర్పడిందని వారు కొనియాడారు. భారత ప్రభుత్వం 1935 చట్టానికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ 1937 ఏప్రిల్ 1 వ నిర్వహించిందని. సామ్రాజ్యవాదులు విధించిన నూతన రాజ్యాంగ చట్టానికి బదులుగా "వయోజన ఓటింగ్" హక్కుతో ఒక "రాజ్యాంగ సభ"ను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసిందన్నారు. ఈ డిమాండ్ను మొదటి సారిగా లేవనెత్తిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందన్నారు.ఏఐటీయూసీ స్వాతంత్ర్య పోరాటంలో కీలక భాగంగా వ్యవహరించింది. అందువల్లనే, స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన తర్వాత రాజ్యాంగంలో కొన్ని కార్మిక హక్కులకు కొద్దిపాటి హామీలు కల్పించారన్నారు. గత 105 సంవత్సరాలుగా కార్మిక వర్గం అనేక పోరాటాలు, త్యాగాలు చేసి మరి కొన్ని హక్కులను సాధించుకోగలిగింది. కానీ వాటి అమలులో మాత్రం ప్రభుత్వాలు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. న్యాయస్థానాలలోనూ కార్మికులకు సరైన న్యాయం దొరకటం లేదు. కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 'కార్మిక కోడ్స్'ను అమల్లోకి తీసుకు వస్తున్నారు. కార్మిక వర్గాన్ని బ్రిటీష్ కాలం నాటి దుర్భర పరిస్థితికి నెట్టేస్తున్నారు. ఇప్పుడేమో నాలుగు కార్మిక కోడ్ల కొనసాగింపుగా "శ్రమ్ శక్తి ఎన్ఐటీఐ 2026" పేరుతో నూతన జాతీయ కార్మిక విధానాన్ని ముందుకు తీసుకొస్తున్నారని, దీనిని ఖచ్చితంగా కార్మిక లోకం వ్యతిరేకించాలని వారు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎర్రంశెట్టి రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, చేనేత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, మీటర్ రీడర్స్ నాయకులు, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషియన్స్, కార్మికసంఘం నాయకులు, మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ పాల్గొన్నారు.

## 'రచ్చబండ' కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - గుంతకల్లు మున్సిపల్ వైస్ ఛైర్మన్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి పిలుపు

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సాగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా వైసీపీ ఆధ్వర్యంలో నవంబరు 1వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైసీపీ మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి తనయ, గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో పేద విద్యార్థులు వైద్య విద్య అభ్యసించేందుకు వీలుగా అప్పటి మాజీ ముఖ్యమంత్రి,



వైసిపి అధినేత, వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 ప్రైవేటు మెడికల్ కళాశాలల నిర్మాణానికి పూనుకొని అందులో ఐదింటిని పూర్తి చేశారని ఆమె సందర్భంగా తెలియజేశారు. అయితే ఏడాదిన్నర క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరించేందుకు పూను కుంటోందన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ఈ దుశ్చర్యలను అడ్డుకునేందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ముమ్మురంగా సాగుతోందన్నారు. ఇందులో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం పరిధిలోని గుత్తి గుంతకల్లు పామిడి మండలాల్లో కూడా ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున విశేష స్పందన లభిస్తోందన్నారు. నవంబరు 1వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా కోటి సంతకాల సేకరణలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు పట్టణ, ప్రాంతానికి చెందిన వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## కన్నుల పండువుగా కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో రాజగోపుర కలశ ప్రతిష్టాపన - హాజరైన జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో మూడు రోజులుగా జరుగుతున్న రాజగోపుర కలశ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా చివరి రోజు శుక్రవారం నాటి కార్యక్రమాలు కన్నుల పండువుగా సాగాయి.



ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దంపతులు, సోదరులే కాకుండా అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, రాప్తాడు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, శింగనమల, పుట్టపర్తి ఎమ్మెల్యేలు పరిటాల సునీత, అమిలినేని సురేంద్రబాబు, కాల్వ శ్రీనివాసులు, బండారు శ్రావణి, పల్లె సింధూర, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఉదయం యాగశాలలో చతుర్వేద పారాయణం, నిత్యారాధన, సేవకాలం, ద్వార తోరణ పూజ, ఉపకుంభారాధన, చతు స్థానార్చన, అగ్ని ముఖం, మూలమంత్ర హవనము, మన్యు సూక్త హవనము, రామాయణ పారాయణం, పంచసూక్త హవనము, పరివార ప్రాయశ్చిత్త హవనము, మహా పూర్ణాహుతి, శిఖర ప్రతిష్ట, మాసబలి, మహా కుంభ ప్రోక్షణ, మంగళవా శాసనం, వేదాశీర్వచనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త సుగుణమ్మ, గుంతకల్లు మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్. భవాని,ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి మేడిరాజు విజయరాజు, ఏఈఓ ఓంకారం వెంకటేశ్వర్లు, వేద పండితులు, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ తో పోరుమామిళ్ల చెరువు క్రింద 10 గ్రామాల రైతులు 12 వందల ఎకరాల మునక ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్





ప్రజాభూమి పోరుమామిళ్ల :
మొంథా తుఫాన్ వల్ల పోరుమామిళ్ల మండలం కుందువారిపల్లె నుండి కవలకుంట్ల వరకు 10 గ్రామాలను భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం కడప జిల్లా కమిటీ బృందం వెంట పోరుమామిళ్ల సిపిఎం పార్టీ మండల కమిటీ బృందం వెళ్లి మొంథా తుఫాన్ బాధితుల రైతులను పరామర్శించడం జరిగింది రైతులతో సిపిఎం పార్టీ బృందం పోరుమామిళ్ల చెరువు క్రింద తొమ్మిది గ్రామాలైన టేకూరు, కొండుగారిపల్లే, కొత్తూరు తిరువెంగళపురం టేకురుపేట సూరి సిద్దుపల్లే తిమ్మారెడ్డిపల్లె దాసరి పల్లె కవలకుంట్ల గ్రామ పరిధిలో 1200వందల ఎకరాల పట్టాభూమి సుమారు 500 మంది చిన్న సన్నకారు రైతులు 1997 వరదల్లో తీవ్రంగా నష్టపోయినప్పుడు నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టేకురుపేట సందర్శించి నష్టపరిహారం ఇస్తామని మీ భూములు ప్రభుత్వమే కొనుగోలు చేసి శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి నేటికీ మూడు దశాబ్దాలు పూర్తి అయినప్పటికీ నెరవేరలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ వైయస్ రాజశేఖర్ రెడ్డి గతంలో హోంమంత్రి ఇంద్రారెడ్డి వీరారెడ్డి లాంటివారు కూడా ఈ గ్రామాల ప్రజల భూముల మునకకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని దాటవేశారని ఆరోపించారు ఇప్పటి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బై ఎలక్షన్ అప్పుడు గ్రామాన్ని సందర్శించి మీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని నమ్మబలికి మొహం చాటేసిందన్నారు కృష్ణబాబు కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి సర్వే చేపించి 1200 ఎకరాలు మునక్కో పోతుందని రిపోర్టు నాటి రాష్ట్ర ప్రభుత్వానికి 2004, 2005లో సమర్పించారని ఆ రిపోర్టు ఎక్కడ ఉందో దాని ఆచూకీ నేటికీ ఎవరికి తెలియదు అన్నారు. పాలకులు ఇప్పటికైనా దిగివచ్చి 2013 సేకరణ చట్ట ప్రకారము కొనుగోలు చేసి శ్వాసిత పరిష్కారము ఈ గ్రామాల ప్రజలు రైతులకు చూపించాలని వారి డిమాండ్ చేశారు. సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి యన్ .భైరవప్రసాద్ మాట్లాడుతూ... కొండగారి పల్లేనుంచి కవలకుంట్ల వరకు వరి, మొక్కజొన్న రైతులు ఈ తుఫాన్ వల్ల భారీగా నష్టపోయారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి అన్వేష్ , రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు చాంద్ భాష కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జకరయ్య పోరుమామిళ్ల మండల కార్యదర్శి యన్ భైరవప్రసాదు సిపిఎం పోరుమామిళ్ల మండల నాయకులు రవి మేకల బాల వీరయ్య రాజు వ్యవసాయ కార్మిక సంఘం మండలఅధ్యక్షుడు వీరయ్య కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు రఘు తదితరులు పాల్గొన్నారు.

# "మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం!" -సర్పంచ్ రమణారెడ్డి గట్టి హెచ్చరిక

## పేదల విద్య హక్కును రక్షించాలన్న రమణారెడ్డి సంకల్పం

ప్రజా భూమి తొండూరు:
తొండూరు మండలం కృష్ణంగారిపల్లె సర్పంచ్ రమణారెడ్డి స్పష్టం చేశారు. "మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థుల కలలను చంపే యత్నం. దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించము!'' మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "కోటి సంతకాల సేకరణ -రచ్చబండ కార్యక్రమం" తొండూరులో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మాజీ సీఎం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డి పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. రమణారెడ్డి మాట్లాడుతూ ''పేద వర్గాల విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందించాలన్న దృష్టితో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రూ. 8,480 కోట్లతో మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రారంభించింది. 2023–24లో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలల్లో కొత్త కాలేజీలు స్థాపించి 750 ఎంబీబీఎస్ సీట్లు కల్పించారు," అని వివరించారు. అతను మరోవైపు చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని తీవ్రంగా





విమర్శిస్తూ "పీపీపీ విధానంలో ప్రభుత్వ కాలేజీలను ప్రైవేట్ భాగస్వామ్యానికి ఇవ్వడం దుర్మార్గం. ఇది పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడం," అని మండిపడ్డారు. అలాగే, ప్రైవేటు భాగస్వామ్యాల వెనుక కార్పొరేట్ ప్రయోజనాలు, బినామీల దోపిడీ ఉన్నాయని ఆరోపిస్తూ, "జగన్ మోహన్ రెడ్డి పేదల కోసం పోరాడితే, చంద్రబాబు కార్పొరేట్ వర్గాల కోసం పనిచేస్తున్నారు," అని రమణారెడ్డి అన్నారు. "కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి. మెడికల్ కాలేజీలను యధాతథంగా కొనసాగించేంత వరకు ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తాం,'' అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఐక్యతను ప్రదర్శించారు.

# వైకాపా నుండి టిడిపిలోకి భారీ వలసలు

- జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి టిడిపి జెండా ఎగరవేయడం ఖాయం
- పార్టీలోకి చేరిన వారికి కండువాలు వేసిన బీటెక్ రవి





ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ బలోపేతం దిశగా అడుగులు పడుతున్నాయి, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సమక్షం లో స్థానిక మున్సిపాలిటీ నాయకుల ఆధ్వర్యంలో రాజారెడ్డి వీధికి చెందిన సాయితో అతని కుటుంబ సభ్యులతో సహా అతని బంధువులు పెద్ద ఎత్తున వైసీపీని వీడి టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీటెక్ రవి , పార్టీ కండువాలు కప్పి సాదరం గా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూపులివెందుల మున్సిపాలిటీ గెలుపే లక్ష్యంగాపనిచేస్తున్నామన్నారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి చాలామంది పార్టీలో చేరడంజరుగుతుందన్నారు. ఇంకా పార్టీలోకి చేరేవారు చాలామంది ఉన్నారని ఆయన అన్నా రు. జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పులివెందులలో ప్రతిరోజు క్రమం తప్పకుండా నీరుసరఫరా అవుతాయి అన్నారు . వచ్చే నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పులివెందుల పర్యటనకు రానున్నట్టు ఆయన తెలిపారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కూటమి సంక్షేమానికే మా మద్దతు అన్నారు. వైసీపీలో తమకు అడుగడుగునా అవమానం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా పార్టీఅధికారంలో ఉన్నప్పు డు మమ్మల్ని పట్టించుకోలేదు అన్నారు. ఇప్పుడు మా అవసరం వైకాపా నాయకులకు ఉందని టీడీపీలోకి వెళ్లొద్దు అని వైకాపా నాయకు లు బ్రతిమిలాడుతున్నారు అని వారన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్థసారథి రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి, పుష్ప నాథ్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్ తదితరటిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ను తలపిస్తున్న శ్రీ రంగనాథ స్వామి కూరగాయల మార్కెట్ పరిసరాలు

- కుప్పలు తెప్పలుగా కుళ్ళిన కూరగాయల నిల్వలు
- దుర్వాసన భరించలేకపోతున్న ప్రజలు
- పట్టించుకోని మునిసిపల్ అధికారులు



ప్రజాభూమి,పులివెందుల
పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి సంత మార్కెట్ డంపింగ్ యార్డును తలపిస్తోంది. ఈ మార్కెట్లో ఎక్కడ చూసినా కుళ్ళిన కూరగాయలు దర్శ నమి స్తున్నాయి. కుప్పలు తెప్పలుగా కుళ్ళిన కూరగా యలను నిల్వలు చేయడంతో దుర్వాసన వెదజ ల్లుతోంది. సంత మార్కెట్ కు వచ్చే ప్రజలు దుర్వాస న భరించలేక పోతున్నారు. మార్కెట్కు వచ్చి కూరగాయలను కొనుగోలు చేద్దామనుకుంటే దుర్వాసనకు ఎక్కడ అనారోగ్యం పాలవుతామని ప్రజలు వాపోతు న్నారు. సంత మార్కెట్లో కుళ్ళిన కూరగాయల నిల్వలు ఉన్న మునిసిపల్ అధికా రులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా అధికారులు తూతూ మంత్రంగా పరిసరాల పరిశుభ్రత పాటించి తర్వాత పట్టించుకోలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సంత మార్కెట్లో కుళ్ళిన కూరగాయలు నిల్వలు లేకుండా చూడాలని వారు కోరుతున్నారు.



# నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

## -కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి సభ్యులు అన్వర్ విజ్ఞప్తి



ప్రజాభూమి పోరుమామిళ్ల
ఇటీవల సంభవించిన మొంథా తుఫాను కా రణంగా రాష్ట్రవ్యా ప్తంగా భారీ వర్షాలు కురిసి నష్టపోయిన రైతులకు తగిన పరిహా రం చెల్లించి ప్రభుత్వమే వారిని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి సభ్యులు పోరుమా మిళ్ల మండల అధ్యక్షు లు ప్రభుత్వానికి అన్వర్ విజ్ఞప్తి చేశారు. పోరుమామిళ్ల మండలం లో తుఫాను ప్రభావిత ప్రాంతాలైన దమ్మనపల్లె, సుంకేసుల పల్లె తదితర గ్రామాలలో పర్యటించిన ఆయన పోరుమామిళ్ల పెద్ద చెరువు కింద కొన్ని వందల ఎకరాల వరి సాగు ఈ తుఫాను కారణంగా నేలకొరిగి నష్టపోయిన రైతులతో మాట్లాడి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ తుఫాను సంభవిస్తుందని అనేక ముందు జాగ్రత్తల ద్వారా ప్రాణనష్టం ఎక్కువ జరగకుండా కాపాడిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రైతులకు చేతికొచ్చిన పంట నీట మునిగిపోయి విలవిల్లాడుతున్నటువంటి పరిస్థితిని గమనించి ప్రభుత్వమే తగిన నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకొని, పంటను కోసి ఆరబెట్టినటువంటి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి వారికి సరైనటువంటి మద్దతు ధరను ప్రకటించాలని ఆయన కోరారు. వరి ఒక్కటే కాకుండా ఇతర పంటల పైన కూడా దృష్టి సారించి నష్టాన్ని అంచనా వేసి ప్రతి ఎకరాకు, ప్రతి ఒక్క రైతుకి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సోహెల్, మసూద్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గీతారూత్ సేవలు అభినందనీయం



ప్రజాభూమి పోరుమామిళ్ల :
మూడు దశాబ్దాల పాటు ఉపాధ్యాయురాలిగా విద్యా రంగానికి కె.ఎం.గీతారూత్ చేసిన సేవలు అభినందనీయ మని ఎంఈఓ ఎస్.మస్తాన్ వలి, ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమ ణారెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎస్పీజీ స్కూల్, ప్రస్తుతం ఎంపీపీఎస్, పుల్లారెడ్డిపల్లె స్కూల్ నందు పనిచేస్తూ,పదవీవిరమణ చెందిన గీతారూత్ కు పుల్లారెడ్డి పల్లె పాఠశాల ఉపాధ్యాయులు చివరి రోజున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మస్తాన్ వలి,రమణారెడ్డి మాట్లాడుతూ కలసపాడు మండలంలో ఒక మంచి ఉపాధ్యాయురాలిగా పేరొంది,ఈ ప్రాంతంలో ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి అందించడంలో గీతారూత్ ఎనలేని కృషి చేశారన్నారు. ఒక మంచి ఉపాధ్యాయురాలు విద్యారంగం నుంచి వైదొలుగుతున్నందుకు కొంత బాధగా ఉన్నప్పటికీ,పదవీ విరమణ అనేది తప్పనిసరి కాబట్టి పదవీ విరమణను ఒక వరంగా భావించాలన్నారు. పదవీ విరమణ తరువాత సమాజ సేవకు కొంత సమయం కేటాయించాలన్నారు. సన్మాన గ్రహీత గీతారూత్ మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయురాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం తన వంతు బాధ్యతగా కృషి చేశానన్నారు. అధికారులు,సహోపాధ్యాయులు,పాఠశాల యాజమాన్యం తనకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించారన్నారు. వారి తోడ్పాటు మరువలేనన్నారు. తదనంతరం ప్రధానోపాధ్యాయురాలు వి.రమాదేవి, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజేశ్వరి తదితరులు గీతారూత్ దంపతులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు, ఎం.వి.రమణ, ఎన్.శివారెడ్డి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బాలజోజి, సిఆర్పి జోహార్ తాజ్,ఎంఐఎస్ కోఆర్డినేటర్ విజయకుమార్, కుటుంబసభ్యులు,విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఏక్తా దివాస్ ర్యాలీ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు



ప్రజాభూమి పోరుమామిళ :
పోరుమామిళ్ల పట్టణంలో పోలీసు వారి ఆధ్వర్యంలో ఏక్తా దివస్ ర్యాలీ. భారతదేశపు ఉక్కుమనిషి మన భారతరత్న భారత జాతి గర్వించదగిన జాతీయ నాయకుడైన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అక్టోబర్ 31 సందర్భంగా పోరుమా మిళ్ల పట్టణంలో శుక్రవారం ఉదయం ఏక్తా దివస్ ర్యాలీ పోలీస్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పోరుమామిళ్ల పట్టణ యువత ప్రజలు పాల్గొనడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.వి. కొండారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో ఉన్నటువంటి దాదాపు 565 చిన్నచిన్న రాజ్యాలను పటేల్ సామ దాన దండోపాయాలను వినియోగించి భారతదేశంలో విలీనం చేసినటువంటి ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కు దక్కుతుంది. అనంతరం పెద్ద సంస్థానాలైన హైదరాబాద్, జునాగడ్ సంస్థానాలను సైనిక చర్యను వినియోగించి భారతదేశంలో విలీనం చేయడం జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ 2014లో గుజరాత్ లోని నర్మదా నది తీరాన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని 550 అడుగుల ఎత్తు నిర్మించి ఆయనకు ఘనమైన నివాళి అర్పించడం జరిగింది. అప్పటినుండి ప్రతి సంవత్సరం అక్టోబర్ 31ని మనం జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది.

# బద్వేల్ మార్కెట్ యార్డ్ లో పటేల్ జయంతి వేడుకలు మార్కెట్ యార్డ్ వైస్ ప్రెసిడెంట్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :
దేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు అమోఘమని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన కార్యాలయంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా.. పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. పటేల్ జన్మదినాన్ని రాష్ట్రీయ ఏక్తా దివస్ గా జరుపుకుంటామన్నారు. భారతదేశానికి ఏక ఖండంగా తీర్చిదిద్దిన సమైక్యత స్ఫూర్తి గనుడని కొనియాడారు. స్వాతంత్ర్యం తర్వాత దాదాపు 560కి పైగా చిన్న రాజ్యాలను భారత దేశంలో విలీనం చేసి, దేశాన్ని ఏకం చేయడంలో పటేల్ కీలక పాత్ర పోషించారన్నారు. ప్రతి వ్యక్తి ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు డి,వెంకటసుబ్బయ్య, కాశినాయన మండల టిడిపి నాయకులు పోలిరెడ్డి,డి.వి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లింగారెడ్డి ఓబులరెడ్డి జ్ఞాపకార్థం బిల్డర్ మస్తాన్ రెడ్డి దివ్యాంగులకు చేయూత

## దివ్యాంగులకు బిల్డర్ మస్తాన్ రెడ్డి గృహోపకరణాలు (స్టీల్ సామాగ్రి) పంపిణీ



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లి గ్రామవాసి దివంగత లింగారెడ్డి ఓబుల రెడ్డి వర్ధంతి సందర్భం గా,పట్టణంలోని వికలాంగుల కమ్యూనిటీ భవనం లో వారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో, లింగా కన్ స్ట్రక్షన్స్ యజమాని మస్తాన్ రెడ్డి కుమారుడు సాయిచరణ్ రెడ్డి 25 మంది దివ్యాంగులకు గృహోపకరణాలైన స్టీల్ సామాగ్రిని వితరణగా శుక్రవారం పంపిణీ చేశారు. అంతకుముందు స్వర్గీయ ఓబులరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని రెండునిమిషాలు అందరూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ రఘునా థ రెడ్డి, కార్యదర్శి సునీల్ కుమార్, సభ్యులు బాబు, ప్రభాస్, విష్ణు, వలి తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌పిజిల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం - ఏపిఎం టి. ధనంజయరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం

సమీకృత వ్యవసాయ విధానాల ద్వారా (ఎఫ్ పిజి) రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేస్తామని ఏపిఎం టి. ధనంజయ రెడ్డి తెలిపారు. శుక్రవారం రైతు ఉత్పత్తి దారులసంఘం లీడర్లకు మండలం మహిళా సమాఖ్య కార్యాలయం నందు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.రైతు ఉత్పత్తి గ్రూప్ లీడర్ల నుద్దేశించి అయన మాట్లాడుతూ ఎఫ్ పిజి బలోపేతం కు రైతు ఉత్పత్తిదారుల సంఘం పదాధికారులు నిరంతరం కృషి చేయాలని తెలిపారు.ఇంకా రైతు ఉత్పత్తి దారుల సంఘం లో చేరని వారు గ్రూపులో చేరాలని విజ్ఞప్తి చేశారు. రైతులు అధిక ఆదాయం పొందుటకు సమీకృత వ్యవసాయ విధానాల ద్వారా చిరు దాన్యాలు, పూలు, పందిరి తీగ పంటలు,పండ్ల తోటలు, మునగ, వెదురు, కొరమేనుచేపల పెంపకం, పాడి పరిశ్రమ వంటి వివిధ రకాల కార్యక్రమాలు నూతన సాంకేతిక పద్ధతిలో చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ శాఖల సమన్వయం తో నూతన యాంత్రికీ కరణ విధానాలతో మెరుగైన ఆదాయం పొందాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా అన్ని పంటల సాగు అంశాలపై సంపూర్ణ అవగాహణ కల్పించారు. వాటి అభివృద్ధి కి బ్యాంకు నుంచి విరివిగా రుణాలు పొందాలని సూచించారు.రుణాలు పొందిన వారు సమీకృత వ్యవసాయ విధానాలకు ఖర్చు చేయాలని తెలిపారు.వాటి నిర్వహణ, కొనుగోలు, పెంపకం, సస్య రక్షణవంటి అభివృద్ధి పై సంబందించిన శాఖ అధికారులు అవగాహన కల్పిస్తారని తెలిపారు.సంబంధిత శాఖ సమన్వయంతో సబ్సిడీలు పొంది అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారాలతో మార్కెటింగ్ సౌకర్యం కోసం సమీకృత వ్యవసాయ క్లస్టర్ విధానాలను తీసుకురావడం జరుగుతుందన్నారు.దశలవారీ గా కొన్ని గ్రామాలను ఎంపిక చేసి అందులో లైవ్ లీ హుడ్ సర్వీస్ సెంటర్ ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) వీటిని బలోపేతం



చేసేందుకు విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఎఫ్ ఇజి స్థాయిలో ప్రతి మహిళా రైతుకు అన్ని అంశాలపై శిక్షణ పొందిన లీడర్లు చైతన్య పరుస్తారని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఎఫ్ ఈ ఓ అధ్యక్షులు ఎన్. సిందూరి, సి సి లు రాజేశ్వరి, నాగేంద్ర రావు, నిమ్మి,,అకౌంటెంట్ మల్లిక, రైతు ఉత్పత్తి దారుల సంఘం లీడర్లు పాల్గొన్నారు.

## 2కె రన్‌ను ప్రారంభించిన డి.ఎస్.పి చెంచు బాబు

ప్రజా భూమి ప్రతినిధి
నాయుడుపేట టౌన్



తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని సబ్ డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం వారోత్సవాలు ముగింపు సందర్భంగా 2కె రన్ ను డి.ఎస్.పి ప్రారంభించడం జరిగింది. .పోలీస్ శాఖవారు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు ఎక్కువ శాతం పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, పురపాలక కమిషనర్ , మండల విద్యాశాఖ అధికారి, సిఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు

## దుమ్ము రేపుతున్న నాయుడుపేట ప్రధాన రహదారి

ప్రజా భూమి ప్రతినిధి
నాయుడుపేట టౌన్



తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని నడిబొడ్డులోనున్న పాత ట్రెజరీ ప్రధాని రహదారి గత మూడు రోజులుగా మొంద తుఫాన్ ప్రభావం వల్ల ఆ ప్రధాన రహదారి చెరువు వలే ఏర్పడి పట్టణ ప్రజలను ఆ మార్గం లో పోవాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు.. వర్షం ఆగిన తర్వాత ఆ ప్రధాన రహదారి దుమ్ముతో నిండిపోయింది. ఆ మార్గం నడవాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతూన్నారు. ఆ దుమ్మంతా రోడ్డు కు ఇరువైపులు ఉన్న దుకాణాల్లోకి చేరడం వల్ల వస్తువులన్నీ దుమ్ముతో నిండడం వలన కొనేవారు రాకుండా కనీసం మాకు రూము బాడుగలు కట్టుకోవడానికి కూడా వ్యాపారాలు జరగట్లేదని ఆ ప్రాంతంలో ఉన్న దుకాణదారులు వారి బాధను ఎవరికి చెప్పాలో తెలియని స్థితిలో ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవట్లేదు కనీసం మున్సిపల్ అధికారులైన స్పందించి రోడ్డుపై ఉన్న దుమ్మును తొలగించి , రోడ్డుపై నీరు చలినట్లయితే దుమ్ములేకుండా ఉంటుందని ప్రజలు వేడుకుంటున్నారు.

## కుప్పం బాదూరు ఎస్టీ కాలనీలో సివిల్స్ రైట్స్ డే కార్యక్రమం




ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం పరిధిలోని కుప్పం బాదూరు గ్రామం ఎస్టి కాలనీ గ్రామంలో శుక్రవారం సివిల్ రైట్స్-డే సందర్భంగా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు మరియు ఆధికారులు ఆదేశాల మేరకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమం మండల ఎమ్మార్వో యు.మధుసూధనరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ హక్కుల పరిరక్షణ,సామాజిక సమానత్వం, మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై వివరణాత్మకంగా "ఎస్సీ, ఎస్టీ సమాజం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోంది. ఈ పథకాలను సమర్థవంతంగా అందిపుచ్చుకోవడానికి ప్రతి ఒక్కరు అవగాహనతో ఉండాలి. సామాజిక వివక్ష, హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు వెంటనే అధికారులకు తెలియజేయాలి,"అని పేర్కొన్నారు. ఈ సమావేశానికి హాజరైన అధికారులు వార్లు పథకాలను సమర్థవంతంగా వినియోరించు కోవాలని తెలియపరచడం జరిగింది. సివిల్ రైట్స్-డే నందు హాజరైన ప్రజల వద్ద అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ఘనంగా జాతీయ ఏక్తా దివస్

ప్రజా భూమి ప్రతినిధి,
రామచంద్రపురం




సువిశాల భారతావనిని ఏకతాటిపై నడిపించినసర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ఆదర్శ ప్రాయమని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల పరిపాలన డైరెక్టర్ లక్ష్మయ్య అన్నారు. రామచంద్రపురం మండలం రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయఎక్సతా దినోత్సవం లేదా రాష్ట్రీయి ఏక్తా దివస్ జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ప్రదర్శించిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .



# గ్రామాభివృద్ధే లక్ష్యం : ఎంపీడివో వెంకటరత్నమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం

### ముఖ్య అతిథిగా తాసిల్దార్ శ్రీదేవి హాజరయ్యారు - మండల శాఖ అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధుల సమిష్టి చర్చ





ప్రజా భూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

బుచ్చినాయుడు కండ్రిగ మండల పరిషత్ కార్యాలయంలోహౌఎంపీపీ సుబ్బలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో సర్పంచులు, మండల శాఖ అధికారులు, జెడ్పీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల అమలు, తాగునీటి సరఫరా, రహదారి మరమ్మత్తులు, శుచిత చర్యలు, హరిత హారం వంటి అంశాల పై ఆయా శాఖ అధికారులతో సమావేశం విస్తృతంగా చర్చ జరిగింది. ఎంపీపీ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ..ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా సాగాలి. ప్రజల సమస్యలను అధికారుల సహకారంతో త్వరితగతిన పరిష్కరించాలి. గ్రామ స్థాయిలో అందరి భాగస్వామ్యంతోనే స్థిరమైన పురోగతి సాధ్యమవుతుంది అని తెలిపారు. అనంతరం ఎంపీడీవో సుబ్బ రత్నమ్మ, మాట్లాడుతూ..సర్పంచులు తమ గ్రామాల్లో ఎదురవుతున్న తాగునీటి సమస్యలు, డ్రైనేజీ లోపాలు, రహదారుల దుస్థితి వంటి అంశాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు సంబంధిత శాఖాధికారులు స్పందిస్తూ త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.హౌ మండలంలోని పథకాల అమలు పై సమగ్ర నివేదికను సమర్పించారు. తహసీల్దార్ శ్రీదేవి మాట్లాడుతూ..హౌ భూ సమస్యల పరిష్కారం పై వివరాలు అందించారు. మండల ప్రజల అంచనాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం పని చేయాలి. ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా నడుస్తేనే మండలం పురోగతి సాధిస్తుంది ఆమె తెలియజేశారు...

## చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అభినందనల వెల్లువ..!

### చంద్రగిరి నియోజక వర్గం నేతలు ఘన సత్కారం





ప్రజా భూమి ప్రతినిధి , తిరుపతి రూరల్

రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అభినందనలు వెల్లు వెత్తుతున్నాయి. చంద్రగిరి నియోజక వర్గం పరిధిలోని పార్టీ నేతలు, యువకులు, విద్యార్థి విభాగం నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఘనంగా సత్కరిస్తున్నారు. అందులో భాగంగా తిరుపతి రూరల్ తుమ్మలగుంట గ్రామంలోని చెవిరెడ్డి నివాసం వద్దకు శుక్రవారం చేరుకున్న ఎర్రవారిపాలెం, చిన్నగొట్టిగల్లు, రామచంద్రాపురం మండలాలకు చెందిన పలువురు నేతలు వచ్చి గజ మాలలతో సత్కరించారు.

## ప్రజల ఆరోగ్య రక్షణకు కృషి చేస్తున్న

### పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లు

ప్రజా భూమి ప్రతినిధి -
బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రహదారి ప్రక్కన గుంతలలో నిలిచిన వర్షపు నీటిని తొలగించి గ్రామ పరిశుభ్రత కోసం పంచాయతీ కార్యదర్శులు ముందడుగు వేశారు. ప్రజల ఆరోగ్య రక్షణనే ధ్యేయంగా తీసుకుని గ్రీన్ అంబాసిడర్లు వీధి వీధి తిరిగి శానిటేషన్ కార్యక్రమం చేపట్టారు. బుచ్చినాయుడు కండ్రిగ మండల పరిధిలో గల పంచాయతీలో కార్యదర్శులు ఆధ్వర్యంలో సాగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బందితో పాటు స్థానిక యువత గ్రామ ప్రజలు చురుకుగా పాల్గొన్నారు. చెత్తను తొలగించడం కాలువల్లో నిల్వ నీటిని శుభ్రపరచడం దోమల నివారణ కోసం మందులు పిచికారీ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ..ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. పర్యావరణం రక్షించటం మన అందరి బాధ్యత అని తెలిపారు...

## ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

### - 2కే రన్ ను ప్రారంభించిన పుత్తూరు రూరల్ సిఐ రవీంద్ర



ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం

భారతదేశ పౌరుల యొక్క ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలనేదే ఏక్తా దివాస్ రన్ ఉద్దేశమని పుత్తూరు రూరల్ సీఐ జి రవీంద్ర అన్నారు. శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి మరియు పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం వారోత్సవాల సందర్భంగా 2కె రన్ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన నారాయణవనంలో పుత్తూరు రూరల్ సీఐ రవీంద్ర ప్రారంభించారు. హెచ్ పి పెట్రోల్ బంక్ పక్కనే ఉన్న భీముని చెరువు క్రాస్ రోడ్డు నుండి దిగువ కనకంపాలెం వరకు 2కె రన్ వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ రవీంద్ర మాట్లాడుతూ దేశ సమగ్రత ఐక్యత భద్రతకు అందరూ పాటు పడతామని పునరుద్ఘాటించడానికే రన్ చేయడం జరుగుతుందని తెలిపారు. 2కె రన్ లో మొదటి మూడు స్థానాలు వచ్చిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిబిపురం ఎస్ఐ జి నరేష్, వడమాల పేట ఎస్సై ధర్మారెడ్డి, పిఎస్ఐ లు, సిద్ధార్థ కాలేజ్ స్టాప్, బాయ్స్ హై స్కూల్ సిబ్బంది, పుత్తూరు రూరల్ సర్కిల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో డి.ఎస్.పి నరసింహమూర్తి

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని ది స్కూల్ ఆవరణలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి డివిజనల్ పోలీస్ అధికారి నరసింహమూర్తి శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి నరసింహమూర్తి మాట్లాడుతూ.. భారతీయులకు ఆదర్శప్రాయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ ఐక్యత కోసం ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని పోలీసు శాఖ చేపడుతుందన్నారు. యువతను ఉద్దేశించి డివైఎస్పి వారికి కొన్ని సూచనలు చేయడం జరిగినది మొదటగా యువత డ్రగ్గానే మహమ్మారి వలలో పడవద్దని సైబర్ నేరాల పట్ల అప్రమత్త కలిగి ఉండాలని విద్యార్థులు స్త్రీల పట్ల గౌరవభావంతో నడుచుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించడం జరిగినది. స్కూల్ ప్రాంగణం నుండి జయరామ్ రావు వీధి, నాలుగు మాడవీధులు, వన్ టౌన్ సర్కిల్, మద్రాసు బస్టాండ్ నుండి నేరుగా ఆర్టీసీ కూడలి వద్దకు చేరుకొని కార్యక్రమాన్ని ముగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సి.ఐ. నాగార్జున రెడ్డి, తోట్టంబేడు సి.ఐ తిమ్మయ్య, శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ ఎస్సైలు పోలీసు సిబ్బంది, న్యాయవాదులు, కళాశాల బోధకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పట్టణ యువత అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు...



# దోబీ ఘాట్ ఆక్రమించిన భూ కబ్జాదారులపై అధికారులకు ఎందుకు అంత ప్రేమ



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి రూరల్ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద జరిగే బట్టలు ఉతుకుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి ఎపి రజక వృత్తిదారుల సంఘం పిలుపు. తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం గ్రామ పంచాయతీ పరిధిలోని రజకుల దోబీఘాట్ స్థలాన్ని ఆక్రమించి ఇల్లు నిర్మాణం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ధోబి ఘాట్ స్థలాన్ని మరియు ప్రభుత్వ భూములు కాపాడాలని కోరుతూ ఎపి రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట బట్టలు ఉతుకుడు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను తిరుపతి రూరల్ ప్రాంతంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాది బీసీల ప్రభుత్వం అని చెప్పుకునే కూటమి ప్రభుత్వం నాయకులు బీసీలకు అన్యాయం చేస్తుంటే చూసి చూడనట్లు వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆక్రమించి ఇల్లు నిర్మించుకున్న వారి పై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని లేని పక్షంలో సోమవారం ఉదయం 10 గంటలకు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఎపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మనపల్లి మునిరత్నం తెలిపారు. సిపిఎం పార్టీ తిరుపతి రూరల్ కార్యదర్శి సుమన్ మాట్లాడుతూ..భూ కబ్జాదారుల నుండి ప్రభుత్వం కాపాడాలని అధికార పార్టీ నాయకులు భుకబ్జాలకు యదేచ్ఛగా పాలపడుతున్నారు. రజకులకు సంబంధించిన దోబీ ఘాటును ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్న చంద్ర ముదిరాజు, మాజీ సర్పంచ్ చిరంజీవి రెడ్డిని తక్షణమే అరెస్టు చేసిరజకులకు కేటాయించిన దోబిగాట్ స్థలాన్ని కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం తిరుపతి రూరల్ కార్యదర్శి డిమాండ్ చేస్తున్నారు.ఈ సందర్భంగా రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు గండికోట చిన్నబాబు, గౌరవాధ్యక్షులు గండికోట బాలాజీ, మాట్లాడుతూ..తిరుపతి రూరల్ మండలం వేదాంత పురం పంచాయతీలో 214 సర్వే నెంబర్లు 56 సెంట్లు భూమిని రజకులకు 2006 సంవత్సర ప్రభుత్వం కేటాయించింది. గత 30 సంవత్సరాల నుంచి భూమిలోకి రానీకుండా అడ్డుకుంటున్నారు దీని వలన అక్కడ పేదలైన రజకులు దోబీ ఘాట్ స్థలం దగ్గరికి వెళ్లినప్పుడల్లా వారి పైన అక్కడున్న పెత్తందారులు దాడులు చేయడం జరుగుతున్నది. అది కోర్టులో కూడా రజకులకు కేటాయించిన స్థలంలో బట్టలు ఉతికించడానికి జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. అయినా అక్కడ ప్రభుత్వం గానీ అధికారులు కానీ ఎలాంటి నిర్మాణం దోబీ ఘాట్ లో చేపట్టలేదు. బీసీ కార్పొరేషన్ నుంచి లక్ష రూపాయలు నిధులు మరియు బోరు సహాయం కొరకు ప్రభుత్వం విడుదల చేసింది. అది కూడా ఖర్చు చేయకపోవడంతో వెనక్కి వెళ్లిపోవడం జరిగింది. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. అధికారులు చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న కనీసం కనికరించిన పరిస్థితి లేదు. రూరల్ మండలంలో యదేచ్ఛగా అధికార పార్టీ నాయకులు భూకబ్జాలకు పాల్పడుతున్నారు. దానికి అధికార వర్గం చూసి చూడనట్లు వివరించడం దుర్మార్గం అని అన్నారు. శ్రీ వెంకటేశ్వర రజక కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు గుండ్లూరి శంకర్ మాట్లాడుతూ.. దోబీ ఘాట్ రజకులకు కేటాయించని పక్షంలో సోమవారం నాడు జరిగే బట్టలుతుకుడు కార్యక్రమాన్ని తిరుపతి రూరల్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం జరుగుతుంది ఇందులో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్వేడి.మధు, విజయ్, రాజేంద్ర, కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు...

# విద్యుత్ షాక్ తో కాంట్రాక్టర్ ఉద్యోగి సాంబయ్య మృతి



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని విద్యుత్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ ప్రాతిపదికన లైన్మెన్ గా పని చేస్తున్నటువంటి కిన్నెర. సాంబయ్య, శుక్రవారం ఉదయం తన విధి నిర్వహణలో భాగంగా లక్ష్మీపురం కాలనీ ప్రక్కన ఉన్న పొలం దగ్గర ఉదయం 8:50 నిమిషములకు విద్యుత్ జంపర్లు పనిచేస్తుండగా ఎల్ సి తీసుకోకుండా పని చేస్తుండడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడకక్కడే మృతి చెందడం జరిగినది నిర్వాక్ కోటకు చెందిన సాంబయ్య వయసు 41 సంవత్సరాలు సాంబయ్యకు భార్య ఇద్దరు చిన్న పిల్లలు వీరి కుటుంబం సాంబయ్య మీదే ఆధారపడి జీవిస్తున్నారు, సాంబయ్య విధి నిర్వహణలో ఉదయం 8:50 నిమిషములకు పోలము దగ్గర చనిపోతే చనిపోయిన వెంటనే సబ్ స్టేషన్ ట్రిప్ అయిపోవడం జరిగినది, విద్యుత్ శాఖ సిబ్బంది మామూలుగా ట్రిప్పు అవుతుంది కదా అనుకొని నిర్లక్ష్యం చేయడంతో మధ్యాహ్నం విద్యుత్ శాఖలో పని చేస్తున్న దాము అని అబ్బాయి సంఘటన స్థలానికి చేరుకొని సాంబయ్య స్పృహ తప్పి పడిపోవడం చూసి భయాందోళనతో హుటా హుటానా విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయడం జరిగినది, విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు పోలీస్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సాంబయ్య మృతికి వివరాలు తెలుసుకొని సాంబయ్యను పంచి నామా నిమిత్తము శ్రీకాళహస్తి ఏరియాకు తరలించడం జరిగినది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబీకులు కన్నీరు మున్నీరై వినిపిస్తున్నారు...

# జాతీయ ఐక్యతా దినోత్సవం







## - సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వక్తృత్వ, వ్యాసరచన పోటీలు

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం స్కౌట్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం ఏకతా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రమణయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల కోసం వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నెలవాయి ఉన్నత పాఠశాల నుంచి పదవ తరగతి చదువుతున్న కే.హిమజ, డి.చాందిని, కె.రేష్మ, టి.శశికిరణ్ పాల్గొన్నారు, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. ఏకతా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న, భారత ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి జయంతి సందర్భంగా జరుపుకుంటాం. ఆయన దేశ ఐక్యతకు, 560కి పైగా సంస్థానాల విలీనానికి అహర్నిశలు కృషి చేశారు. స్వాతంత్ర్యం తర్వాత భారత ఏకీకరణకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అని పేర్కొన్నారు. దేశ ప్రజలు ఐక్యంగా ఉన్నప్పుడు అభివృద్ధి, శాంతి, సామరస్యం పెరుగుతాయి. ఐక్యత మన బలం – మన గౌరవం, అని విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ విజయ్ కుమార్, గైడ్ కెప్టెన్ జయశ్రీ, స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో విశేష పూజలు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం భక్తి భావపూర్వకంగా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. శ్రీ అత్తి వరదరాజ స్వామి వారి యాగశాల పూర్ణాహుతి అనంతరం, శ్రీ స్వామివారిని పలు రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం దూప, దీప, నైవేద్యాలను సమర్పించి, భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి బాపిరెడ్డి దంపతులు, ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయి ప్రసాద్ దంపతులు, పాలకమండలి సభ్యులు గుర్రప్ప శెట్టి, లక్ష్మమ్మ, పగడాల మురళి, కౌసల్యమ్మ, రాఘవయ్య, విజయమ్మ, ప్రత్యేక ఆహ్వానితులు శైలజ, ఏ ఈ ఓ హేమమాలిని, అనుబంధ ఆలయాల ఇన్‌చార్జ్ లక్ష్మయ్య, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



# పెండింగ్ ధరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి

- అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులందరూ లబ్ధి పొందాలి
- ఎ.పి. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్






ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

అన్నదాత సుఖీభవ పథకం కోసం రైతుల నుండి అంది తహశీల్దార్ లాగిన్ లలో ఉన్న వెబ్ ల్యాండ్ కరెక్షన్ పెండింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు అన్నదాత సుఖీభవ పథకంకు సంబందించి వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ పెండింగ్ ప్రక్రియ పై డిఆర్ఓ నరసింహులు తో కలిసి ఆర్ డి ఓ లు, తహశీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు, వి.ఆర్.ఓ. లు, వి.ఎ.ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు అంది ప్రస్తుతం తహశీల్దార్ లాగిన్ నందు పెండింగ్ ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైతుల ఈ కే వై సి పెండింగ్, ఆదార్ నెంబర్ బ్యాంకు ఖాతులకు లింక్ కాక పోవడం, మ్యుటేషన్, రాంగ్ ఆధార వంటి సమస్యలు వలన జిల్లాలో ఇప్పటివరకు 57,096 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. ఈ పెండింగ్ వల్ల అర్హత కలిగిన రైతులకు నగదు జమ కాలేదని తెలిపారు. తాసిల్దార్ లాగిన్ లో వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ చేయాల్సి ఉంటుందని ఈ ప్రక్రియ రైతులు ఉచితంగా కరెక్షన్స్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ విషయంపై వీఆర్వోలు, విఏవోలు రైతులందరికీ పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడత నవంబర్ మాసంలో, మూడవ విడత జనవరి మాసంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు జమ చేయనున్నదని అర్హత గల రైతులను గుర్తించి లబ్ది పొందేలా సంబందిత వ్యవసాయ అధికారులు చూడాలన్నారు. పెండింగ్ ప్రక్రియ పూర్తయితే ప్రతి రైతుకు నగదు జమ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎక్కువ శాతం దరఖాస్తులు పెండింగ్ ఉన్న మండలాలలో సంబందిత మండలాల తహశీల్దార్లు, వి.ఆర్.ఓ. లు, వి.ఎ.ఓ. లు పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను వారం లోపు పూర్తి చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ పై ఆర్ డి ఓ లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ సంబంధించి వి.ఆర్.ఓ. లాగిన్ ప్రక్రియను పూర్తిచేయాలనీ తెలిపారు. ఈ పంటకు సంబందించిన సూపర్ చెక్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఎ పి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయితే పి.ఎం. కిసాన్ నగదు రైతుల ఖాతాలలో జమ అవ్వుందని సంబందిత వ్యవసాయ అధికారులు జిల్లాలోని రైతులందరినీ రిజిస్ట్రేషన్ చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్రావు, సహాయ వ్యవసాయ అధికారి ధనంజయ రెడ్డి, జిల్లా కో ఆపరేటివ్ అధికారినీ నాగవర్ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో భిక్షాటన నిషేధం



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో భిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు భిక్షాటన నివారణ సవరణ చట్టం – 2025 అధికారికంగా ప్రచురితమైంది. ఈ చట్టం అమలుతో ఇక పై ఏపీలో ఎక్కడ భిక్షాటన చేసినా తీవ్రమైన నేరంగా పరిగణించ నున్నారు. ఈ నెల 15న చట్టానికి గవర్నర్ ఆమోదముద్ర వేయగా 27న ఏపీ గెజిట్‌లో చట్టం ప్రచురితమైంది. లా డిపార్ట్‌మెంట్ సెక్రటరీ గొట్టాపు ప్రతిభా దేవి సంతకంతో జీవో ఎంఎస్ నం.58 విడుదల చేశారు. ఈ చట్టాన్ని సంక్షేమ, పోలీసు శాఖ సమన్వయంతో అమలు చేయనున్నాయి. రాష్ట్రంలో పెరుగుతున్న భిక్షాటన మాఫియా వ్యవస్థీకృత భిక్షాటనను పూర్తిగా నిర్మూలించడం నిరుపేదలకు పునరావాసం కల్పించాలన్న లక్ష్యంతో చట్టాన్ని తీసుకొచ్చారు...

# నారాయణ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నారాయణ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులు తాము చదివిన పాఠ్యాంశాలు, ప్రాజెక్టులు, మరియు అకడమిక్ పురోగతిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వయంగా తమ నేర్చుకున్న విషయాలను వివరిస్తూ..ప్రదర్శనల ద్వారా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తమ ప్రతిభను చూపించారు. దీని ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెరుగుతాయని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎ.జి.యం శ్రీనివాసులు మాట్లాడుతూ..స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థులు తమ అభ్యాసం పై బాధ్యత తీసుకోవడం, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని ప్రత్యక్షంగా తెలుసుకోవడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య, ఆర్.ఓ నీలిమ, ఆర్.ఐ కిరణ్, ఆర్ అండ్ బి గాయత్రి, వైస్ ప్రిన్సిపాల్ లత మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు...



# ఇబ్బందులు లేకుండా ఎరువుల సరఫరా చేయాలి

## జిల్లాలోని రైతులందరికీ ఎరువుల అందేవిధంగా చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్




ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

జిల్లాలోని రైతులకు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు, ఏ.పి మార్క్ ఫెడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పవన్, వ్యవసాయ సహాయ సంచాలకులు ధనుంజయ రెడ్డి, విజిలెన్స్ అధికారి రామాంజనేయ రెడ్డి, ఎరువుల కంపెని ప్రతినిధులు మురళి, ఉమామహేశ్వర్ రెడ్డి తో కలిసి జిల్లాలో ఎరువుల సరఫరా పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో యూరియా– 7969 మెట్రిక్ టన్నులు, డి ఏ పి – 1086 మెట్రిక్ టన్నులు, ఎం ఓ పి –527 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ – 5877 మెట్రిక్ టన్నులు, ఎస్ ఎస్ పి –1328 మెట్రిక్ టన్నులు అందుబాటులో వున్నాయని సకాలంలో ఎరువుల సరఫరా చేయాలన్నారు. యూరియా కార్డుల ద్వారా ప్రతి రైతుకి ఎకరాకి 3 బస్తాలు అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేశారు.

# వెంకటగిరి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం

ప్రజాభూమి ప్రతినిది – వెంకటగిరి

పాలనా సౌలభ్యంతో పాటు భౌగోళిక, సాంస్కృతిక అనుబంధం ప్రాతిపదికగా తీసుకొని వెంకటగిరి అర్బన్, రూరల్ , డక్కిలి, బాలాయపల్లి మండలాలతో కలిపి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కు వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేదురుమల్లి మాట్లాడుతూ..విద్య, వైద్య మౌలిక వసతులు మెరుగు పరిచేందుకు వెనుకబడి ఉన్న వెంకటగిరిని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను జిల్లా కలెక్టర్ కు వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. వెంకటగిరి ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన రెవిన్యూ డివిజన్ ఏర్పాటు అంశంను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత వైఎస్ఆర్సిపి నిర్వర్తించినట్లు తెలియజేశారు...



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శనివారం 01 నవంబర్ 2025

# ఘనంగా ఏఐటీయూసీ 106 వ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

పట్టణంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 106వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి తొండు మల్లికార్జున్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, నంది సర్కిల్ ఆటో స్టాండ్, టూ టౌన్ హైవే ఆటో స్టాండ్, సివిల్ సప్లై గోడౌన్ వంటి ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు కత్తి రవి, పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి తదితరులు మాట్లాడుతూ...1920 అక్టోబర్ 31న ముంబై నగరంలో భారతదేశ తొలి కార్మిక సంఘంగా ఏఐటీయూసీ ఆవిర్భవించి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. కార్మికుల ప్రాణత్యాగాలతో సాధించిన హక్కులను నేటి కేంద్ర ప్రభుత్వం బలహీనపరుస్తోందని విమర్శించారు. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా, కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌ల రూపంలో కార్మికులను కట్టుబడే ప్రయత్నం చేస్తోందని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి 13 గంటల పని సమయాన్ని అమలు చేయడం, మహిళలను రాత్రి షిఫ్టుల్లో పనిచేయించేందుకు అనుమతించడం వంటి నిర్ణయాలు కార్మిక వ్యతిరేకమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పల్లె నుండి ఢిల్లీ దాకా ఏఐటీయూసీ పెద్ద ఎత్తున పోరాటాలు, సార్వత్రిక సమ్మెలు నిర్వహిస్తుందని, కార్మిక వర్గాన్ని చైతన్యపరిచే కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మించల శివకుమార్,



ఏఐటీయూసీ నాయకులు శివ, మురళి, జనార్ధన్, అయ్యప్ప, పాండు, పుట్టయ్య, దిలీప్, గిరి, దయాకర్ నాయుడు, శ్రీహరి, మున్సిపల్ శానిటైజేషన్ వర్కర్స్ హరి, జాను, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ముని చెందు, వినయ్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు" ఉక్కు సంకల్పం" - సి ఐ సురేష్ కుమార్..!

### -ఏక్తా దివాస్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళి..



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి

భారత మాజీ హోం మినిస్టర్ దివంగత సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత దృష్ట్యా ఉక్కు సంకల్పం తీసుకున్నారని సీఐ సురేష్ కుమార్ కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని రాష్ట్రీయ రాష్ట్రీయ ఏక్తా దివాస్‌గా జరుపుకుంటున్నామని,విశాల భారతావనిని ఏకతాటిపై నడిపించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం మనకు ఆదర్శప్రాయమని అన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణవారోత్సవాలను పురస్కరించుకొని,తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకుశుక్రవారం భారతదేశ ఐక్యత కొరకుదేశంలోని సంస్థానాలనువిలీనం చేసుకోవడంలోఉక్కుమనిషిగా మారిసఫలీకృతం అయ్యారన్నారు. ఏక్తా దివాస్ నుపురస్కరించుకొనినారాయణ జూనియర్ కళాశాల(అగరాల)విద్యార్థులు తహశీల్దార్ శివరామ సుబ్బయ్యఆధ్వర్యంలోనిరెవెన్యూ యంత్రాంగం,మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ .గౌస్ బాషా,టిడిపి మండల పార్టీ అధ్యక్షుడుఏ జి పల్లి బాల,ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు,ఎస్సై అనిత ఆధ్వర్యంలో పోలీసులు అందరూ కలిసిచంద్రగిరి బైపాస్ రోడ్డు నందు గల నాగాలమ్మమలుపు నుండిటవర్ క్లాక్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీఈవో చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిదర్శనం

### దొరికిన బంగారు బ్రాస్లెట్‌ను పోలీసులకు అప్పగించిన మహిళ

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుచానూరు ప్రాంతంలోని సాయి కృష్ణ రెసిడెన్సీ వద్ద, జి వీరభద్ర బ్రహ్మదేవు అను వ్యక్తి సుమారు 20 గ్రాముల బంగారు బ్రాస్లెట్‌ను పోగొట్టుకున్నారు. ఆ బ్రాస్లెట్‌ను బొమ్మనహల్లి బెంగళూరుకు చెందిన పి.రేఖ అనే మహిళ గుర్తించి ఎటువంటి ఆలస్యం లేకుండా సమీపంలోని తిరుచానూరు పోలీస్ స్టేషన్‌కి తీసుకువెళ్లి అప్పగించడం జరిగింది. పోలీసులు ఆమె నిజాయితీని ప్రశంసిస్తూ..సదరు బంగారు బ్రాస్లెట్‌ను యజమాని వీరభద్ర బ్రహ్మదేవుకి తిరిగి అందజేశారు. ఈ ఘటన సామాజిక బాధ్యతా గుణానికి మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది...

# శ్రీవారి మెట్టు మార్గంలో చిరుత కలకలం..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి

చంద్రగిరి మండలం, శ్రీనివాస మంగాపురం నుండి తిరుమలకు వెళ్లే నడకదారి శ్రీవారి మెట్టు మార్గంలో తాజాగా మళ్లీ చిరుత సంచారం భక్తులలో కలకలం సృష్టించింది. శుక్రవారం ఉదయం 150వ మెట్టు సమీపంలో భక్తులు చిరుతను చూసి కేకలు వేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. చిరుతను చూసిన భక్తులు భయాందోళనకు గురై కేకలు వేయడంతో, అటవీ ప్రాంతంలోకి చిరుత పారిపోయింది.సమాచారం అందుకున్న టీటీడీ సెక్యూరిటీ సిబ్బంది మరియు అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. భక్తులను గుంపులు గుంపులుగా పంపుతున్నారు. ఆ ప్రాంతంలో ప్రత్యేక కెమెరా ట్రాప్‌లు ఏర్పాటు చేసి, పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. సాధారణంగా, శ్రీవారి మెట్టు మార్గంలో రాత్రి 6 గంటల తర్వాత భక్తులను అనుమతించరు, వన్యప్రాణుల సంచారం కారణంగా ఈ నిబంధన అమలులో ఉంది. గతంలో కూడా, ముఖ్యంగా సెప్టెంబర్ 2024 మరియు జూన్ 2025లో, ఈ మార్గంలో చిరుతల సంచారం నమోదైంది. ఈ నేపథ్యంలో టీటీడీ అధికారులు భక్తులకు తగిన జాగ్రత్తలు చెబుతూ, అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

# యూరియా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - నెల్లూరు రూరల్



కొంతమంది యూరియా పై వదంతులు సృష్టిస్తున్నారు. ఆ వదంతులు నమ్మవద్దు. నెల్లూరు రూరల్‌లో రైతులకు పంటకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉంది. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి మరియు సంక్షేమంలో



నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో దూసుకుపోతోంది. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పంట వేసిన ప్రతి రైతుకు యూరియా అందిస్తాం. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, గుండ్లపాలెం పి.ఎ.సి.ఎస్. సొసైటీ అధ్యక్షుడు పముజుల ప్రదీప్, గ్రామ సర్పంచ్ కుందుకూరు.రమణమ్మ, గ్రామ ఉప సర్పంచ్ మల్లినేని వేణు నాయుడు, జెడ్పి కో - ఆప్షన్ మెంబర్ అలాబక్షు, మండల కో - ఆప్షన్ మెంబర్ మీరామోహిద్దీన్, టిడిపి నాయకులు వాకా. వెంకటేశ్వర్లు, సాదినేని.వెంకటేశ్వర్లు నాయుడు, చిరంజీవి నాయుడు, దాసరి.అశోక్, వేమినేని.మురళి నాయుడు, రాజారావు, గుడి రఘురామయ్య, పిచ్చినాయుడు, కూకటి పుట్టయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు...

# తుఫాన్ దెబ్బకు రోడ్లకు కోత

### రహదారులపై గుంతలు.. నిలిచిన వర్షపు నీరు - వాహనదారులు, ప్రయాణికులకు ఇబ్బందులు





ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా అల్పపీడన ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు చిట్టమూరు మండలంలో పలు రోడ్లు కోతలకు గురయ్యాయి. రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. రయ్ రయ్ అంటూ సాఫీగా హుషారుగా వెళితే ఇదిగో ఈ గుంతల్లో ఏదో ఒక గుంత ఖచ్చితంగా మింగడం ఖాయం..

**ముఖ్యంగా చిట్టమూరు మండలం** : నాలుగు రోజులుగా తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు చిట్టమూరు మండలంలో పలు రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి.రాఘవారిపాలెం, నార్త్ వత్తూరు, ఆరూరు, కలుగుర్తిపాడు, నుంచి కొత్తగుంటకు వెళ్లే రోడ్డు మరీ అధ్వానంగా తయారైంది,రోడ్డు పూర్తిగా నీళ్ల గోతులతో నిండింది. రోడ్డుపై ఏర్పడ్డ గుంతల్లో నీరు నిలిచి వాహ నచోదకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.రోడ్డు మార్జిన్లు పూర్తిగా కోసుకుపోయి, భారీ గోతులు ఉన్న రోడ్లపై వాహనాల్లో ప్రయాణించాలంటే హడలెత్తాల్సిందే. బస్సులు, ఇతర వాహనాల్లో ప్రయాణించేటపుడు గమ్యస్థానాలకు చేరేలోగా ఒళ్లు హూనం అవుతోంది. ఈ దారి వెంబడి ద్విచక్రవాహనదారులు ప్రమాదాలబారిన పడిన ఘట నలు అనేకం ఉన్నాయి.అధికారుల పర్యవేక్షణా లోపం నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపమైంది

**హడలిపోతున్న స్కూలు పిల్లలు** : నార్త్ వత్తూరు,రాఘవారిపాలెం నుంచి తాడిమేడు మధ్యలో నిత్యం పిల్లలు స్కూలుకు వెళ్లే రోడ్డు మార్గం అంత గుంతలుకు గురై పిల్లలు నీళ్లలో, రోడ్డు మార్జిన్లు కోసుకుపోయి, ఆ గుంతల్లో పిల్లలు పడిపోతూ ఆరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పిల్లలు వెళ్లాలంటేహడలి పోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం మూడు పంచాయతీలకు శాపంగా మారింది. ఇక కొత్తగుంట నుంచి కుమ్మరిపాలెం వెళ్లాలంటే ప్రజలు హడలి పోతున్నారు.రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు మరింత గోతులు ఏర్పడి మార్జిన్లు కోసుకు పోయి ప్రమాదకరంగా మారాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# శ్రీవారి సేవపై టీటీడీ ఈఓ సమీక్ష

### డిసెంబర్ నెలలో ట్రైనర్లకు శిక్షణా కార్యక్రమం - త్వరలో శ్రీవారి వైద్య సేవ

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

శ్రీవారి సేవను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో శ్రీవారి సేవపై అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మంలతో కలసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి సేవకులకు మెరుగైన శిక్షణ ఇవ్వడం ద్వారా తిరుమలకు వచ్చే వేలాది మంది భక్తులకు చక్కటి సేవలు అందించవచ్చని ఆయన అన్నారు. అదేవిధంగా ఐఐఎం మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్లానింగ్ శాఖకు సంబంధించిన ముఖ్యమైన శిక్షకులతో వచ్చే నవంబర్ నెలలో శిక్షణకు సంబంధించి ఆడియో, వీడియో విజువల్స్, ట్రైనింగ్ మెటీరియల్ సిద్ధం చేయాలన్నారు. ఇదివరకే ఆన్ లైన్ ద్వారా బుక్ చేసుకున్న గ్రూప్ సూపర్వైజర్లు, ట్రైనర్లకు డిసెంబర్, జనవరి మాసాల్లో ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. ఈ ట్రైనింగ్ లో శ్రీ వేంకటేశ్వర వైభవం, తిరుమల సమాచారం, మన సనాతన ధర్మం, విలువలు, మేనేజ్మెంట్, లీడర్ షిప్, సేవ తత్పరత తదితర అంశాలపై శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందన్నారు. తిరుపతి, తిరుమలలో ఉన్న టీటీడీ ఆస్పత్రుల్లో ముఖ్యంగా అశ్వినీ ఆసుపత్రి, ఆయుర్వేద, స్విమ్స్, బర్డ్, చిన్న పిల్లల ఆసుపత్రుల్లో రోగులకు సేవ చేసేందుకు శ్రీవారి వైద్య సేవను త్వరలోనే ప్రారంభించాలని ఆయన టీటీడీలోని వివిధ ఆస్పత్రుల డైరెక్టర్లకు సూచించారు. ఇందుకు సంబంధించి శ్రీవారి వైద్య సేవా సెల్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఎస్వీ గోసంరక్షణశాలలో కూడా శ్రీవారి సేవకులు గోసేవను చేయడానికి వీలుగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలోని టీటీడీ ఆలయాల్లో శ్రీవారి సేవా సేవకులతో భక్తులకు సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చెన్నై, హైదరాబాద్, వైజాగ్, కన్యా కుమారి, బెంగుళూరు లాంటి ప్రాంతాల్లో ఉన్న శ్రీవారి ఆలయాల్లో




మొదటి విడతగా శ్రీవారి సేవ ప్రారంభించాలని, తదనంతరం మిగతా ఆలయాల్లో కూడా దశలవారీగా శ్రీవారి సేవను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సీపీఆర్వో డాక్టర్ టి.రవి ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటి జీఎం ఫణి కుమార్ నాయుడు, బర్డ్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ జగదీష్, స్విమ్స్ డైరెక్టర్ ఆర్.వి.కుమార్, పద్మావతి చిన్న పిల్లల ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ డాక్టర్ నర్మద, ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణు దీక్షిత్, ఐఐఎం ప్రతినిధులు, రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# ఇళ్లపై బ్యాంక్ దౌర్జన్యం... పేదల కన్నీటి పంట


### ఈఎంఐలు కట్టలేదని వేలం హుకుం

### తుఫాన్‌తోనే నష్టపోయిన కుటుంబాలు ఆవేదన

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :




తొట్టంబేడు మండలం లింగామనాయుడు పల్లికి చెందిన పేద దళిత కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందుల్లో చిక్కుకున్నాయి. తమ కుటుంబ అవసరాల కోసం పట్టణంలోని ఓ ప్రైవేట్ బ్యాంక్‌లో ఇంటి మీద రుణం తీసుకున్న వారు, వరుసగా వచ్చిన తుఫాన్లు, వర్షాల కారణంగా ఆదాయం లేకపోవడంతో ఈఎంఐలు సమయానికి చెల్లించలేకపోయారు. అయితే పరిస్థితిని అర్థం చేసుకోవాల్సిన బ్యాంక్




అధికారులు, ప్రజలపై దౌర్జన్యానికి తెగబడ్డారు. రుణం చెల్లించలేదనే కారణంతో ఇళ్ల యజమానులకు నోటీసులు ఇచ్చి, ఇళ్లను వేలం వేయనున్నట్లు హుకుం జారీ చేశారు. దీనివల్ల పేద కుటుంబాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. కొంత సమయం ఇస్తే ఈఎంఐలు చెల్లిస్తాం, జీవనం కుదురుకుంటుంది అని ప్రాధేయపడుతున్నా, అధికారులు జాలి చూపడం లేదని బాధితులు వాపోతున్నారు. వరుస తుఫాన్లతో జీవనం దెబ్బతిన్న సందర్భంలో ఇల్లు కోల్పోవాల్సిన పరిస్థితి తలెత్తిందని, ప్రభుత్వం లేదా జిల్లా అధికారులు జోక్యం చేసుకుని తమ ఇళ్లను వేలం వేయకుండా చూడాలని వేడుకుంటున్నారు.

# మొంథా తుఫాను బాధితులను ఆదుకోండి

### -మొంథా తుఫాన్ ప్రభావం బాధితులకు పరిహారాన్ని పెంచండి

### -జిల్లా కలెక్టర్ కు సిపిఎం నాయకులు వినతి


ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



తిరుపతి జిల్లాలో మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని పరిహారాన్ని 5 వేలకు పెంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వందవాసి నాగరాజు కలెక్టర్ తో మాట్లాడుతూ తుఫాను ప్రభావ ప్రాంతాల్లో తీవ్రమైన నష్టం జరిగిందని 1000 ఎకరాలపైగా పంటలు దెబ్బతిన్నాయని అనేక ప్రాంతాల్లో కల్వర్టులు కాలువలు రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని దీని కారణంగా ప్రజలకు బయటకి రాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇళ్ల నుండి బయటికి రాలేని వాళ్లకు కూడా పరిహారం చెల్లించాలని గతంలో ఇళ్లలోకి నీళ్లు వచ్చిన ప్రతి కుటుంబానికి పరిహారం చెల్లించాలని ప్రస్తుతం పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి మాత్రమే ఈ పరిహారం చెల్లించడం సరికాదన్నారు. పరిహారాన్ని 3,000 నుండి 5వేలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 25 కేజీల బియ్యం ఇచ్చావసర సరుకులు సరఫరా చేయాలని కోరుతున్నామన్నారు. పంట నష్టపోయిన వారికి ఎకరాకు 30 వేల రూపాయలు చెల్లించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ ల పరిస్థితి చాలా దుర్భరంగా ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ లను బాగు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వర్షాల కారణంగా అనేక ప్రాంతాల్లో పారిశుధ్యం పూర్తిగా దెబ్బతినింది అంటువ్యాధులు విష జ్వరాలు ప్రబలే పరిస్థితి ఉన్నందున వైద్య సహాయం విస్తారంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్ పాల్గొన్నారు.

# పట్టా భూములను.. పక్కాగా మార్చేస్తున్నారు

- కేవీబీపురం రెవెన్యూ అధికారుల తప్పుడు నిర్వాకం
- అధికార పార్టీ నేతల మాటలు విని, రైతుల కడుపులు కొడుతున్నారు
- సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులే సమస్యలు సృష్టిస్తున్నారు
- నెల వ్యవధిలో మూడో ఘటన
- కేవీబీపురం రెవెన్యూలో ముడుపులు రాజ్యం యేలుతున్నాయి.
- అధికారుల అవినీతిపై జిల్లా అధికారులు మౌనం ఎలా..!











ప్రజాభూమిప్రతినిధి(సోము) – కేవీబీపురం రైతుల సమస్యలు పరిష్కరించాల్సిన అధి కారులే కొత్త సమస్యలు సృష్టిస్తున్నారు.రైతులకు భరోసా కల్పించా ల్సిన వారే అవినీతి ముడుపులకు పాలు మారి పట్టా భూములను పక్కవారిపై మార్చేస్తున్నారు.రైతులు తేరుకుని ప్రశ్నిస్తే నాలుక కొరుక్కుని,ఇప్పుడు చేసేది ఏమి లేదు, ఆర్డీఓ కోర్టుకు వెళ్లాలని ఉచిత సల హా ఇస్తున్నారు. మొన్న తిమ్మసముద్రం ఘటన మరువక ముందే, మళ్ళీ ఓళ్లూరు లో ఒక రైతు ఆధీనంలో ఉన్న పక్కా రిజి స్ట్రేషన్ భూమిని టీడీపీ నేత చెప్పారని మరొక వ్యక్తిపైకి మార్చేశారు. ఈ అవినీతి అక్రమ భూ బదీలల్లో విఆర్వోలదే కీలక పాత్ర.అయినా అధికారులు మాత్రం వారిపై ఎలాంటి విచారణ, చర్యలు చేపట్టేందు కు కూడా పూనుకోవడం లేదు. ధీంతో అక్రమ బదిలీలు ఇస్టానుసారంగా జరుగుతున్నా యి.విఆర్ఓలు తప్పులు చేస్తున్నారు అంటే, ఆ ఫైల్ పై విచారించకుండానే తహసీల్దార్ సంతకా లు చేస్తున్నారా అనేది ప్రశ్నర్ధకంగా మారింది. వివరాల్లోకి వెళితే మండలంలోని ఓళ్లూరు గ్రామానికి చెంది న వెంకటేశ్వర్లు యాదవ్ అనే రైతు 32 ఏళ్లుగా తన పెదనాన్న నుండికొనుగోలు, రిజిస్ట్రేషన్తొ ఉన్న సుమారు 1.40 ఎకరా ల పట్టా భూమిని కేవీబీపురం తహసీల్దార్ కార్యాలయం అధికారులు మరో వ్యక్తి పైకి భదిలీ చేసారు. ఈ ఘటనను ఊ హించలేని రైతు సంభందిత భూమిలోనే వ్యవసాయం పనుల్లో నిమగ్నం అయ్యా రు.అధికారులు ముడుపులకు ఆశపడి ఎవరి పేరు మీదకు అయితే మార్చారో ఆ వ్యక్తి భూమిలోకి ప్రవేశించి, రైతును వ్యసాయం చేయనీకుండా అడ్డుకున్నా రు.ధీంతో కంగుతిన్న రైతు తన దగ్గర ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాలతొ తహసీల్దార్ ను ఆశ్రయించారు.పత్రాలను పరిశీలించి న తహసీల్దార్ రోశయ్య సంభందిత విఆ ర్వోను వివరణ కోరగా పొంతన లేని స మాధానాలు చెప్పడంతొ,మళ్ళీ మొదటి రిజిస్ట్రేషన్ పత్రాలు కలిగి ఉన్న రైతు పేరుపై మార్చేస్తామని హామీ ఇచ్చారు. దీంతొ రైతు నమ్మకంగా అక్కడి నుండి వెళ్ళిపోయాడు. వారం, పది రోజులు తరువాత మళ్ళీ అధికారులను సంప్రదిం చాడు. అయితే అధికారులు ముందు చెప్పిన విధంగా సమాధానం చెప్పక పో వడంతొ సంభందిత విఆర్వోపై తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేసాడు.ఇక విఆర్వో మళ్ళీ మార్చేస్తామని చెప్పడంతొ గత 20 రోజు లుగా ఆ రైతు అధికారుల చుట్టూ తిరు గుతున్నారు.

**ఎలా జరిగింది :** వెంకటేశ్వర్లు యాదవ్ అనే రైతు తన పెదనా న్న వద్ద 1995లొ కొనుగోలు చేసిన భూముకి రిజిస్ట్రేషన్ పత్రాలు కొనుగోలు చేసి ఉన్నారు. అప్పటి నుండి ఆ భూమిలో సాగు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంన్నాడు. అయితే ఇదే భూమికి వేమ లపూడి చెందిన మరొక వ్యక్తికి 2015లొ రిజిస్ట్రేషన్ చేసిన్నట్టు పత్రాలు కలిగి ఉన్నారు.ఇలా పత్రాలు కలిగిన్నప్పటికీ సంభందిత రైతుతొ విఆర్వో వ్రాత పూర్వకంగా ను, న్యాయ పరంగాను ధ్రువీకరించిన తరువా తే ఆన్లైన్లో వివరాలు మార్చేందుకు సంభందిత తహసీల్దార్ కు నివేదికను ఇవ్వాలి,అనంతరం ఉంది తహసీల్దార్ ఇరుపక్షాల నుండి అభ్యంత రాలు అధి కారికంగా స్వీకరించి వివరాలు మా ర్చాలి (బదిలీ) చేయాలి.ఇదే చట్టం. కాని కేవీ బీపురం అధికారులు మాత్రం టీడీపీ నేత చెప్తే చాలు, ముడుపులు అందితే చాలు ఇక చట్టం వద్దు అన్నంచంధాన ఇష్టాను సారంగా ఒకరి భూములను ఇంకొకరికి అప్ప గించేస్తున్నారు.ఇదే తరహా బదిలీలు గత నెలలొ కూడా తిమ్మ సముద్రంలొ జరిగాయి.ఆ భాధితులు అధికా రులపై న్యాయ పోరాటంకి దిగారు.అంతే కాకుండా లోకా యుక్తలొ ఆ విఆర్వో,తహసీల్దా ర్ పై ఫిర్యాదు చేసారు.అందుకు గాను అధి కారుల పాత్రపై విచారణకు ఆదేశించింది.

**అధికారుల పాత్రపై అనుమానాలు :** సాగులో ఉన్న భూములను మార్చేందు కు సంభందిత విఆర్వోలే సెకండ్ పార్టీగా, తహసీల్దార్ కార్యాలయంలోనేముటేషన్ చెల్లిస్తున్నారు అన్న ఆరోపణలు ఉన్నా య్,విఆర్వోలు చేస్తున్న అవినీతి అక్రమ భూ బదిలీలపై తహసీల్దార్ విచారించ కుండా ఎలా మార్చేస్తున్నారు అన్న విష యం అనుమానాలు రేక్కిస్తుంది.ఒకసారి ఇరిజిస్ట్రేషన్ కలిగి ఉండి, మళ్ళీ రిజిస్ట్రే షన్ చేయడంలొ రిజిస్ట్రేషన్ అధికారుల పాత్ర ఎంత ఉన్నది అనేది ఇక్కడ అంత్తు పట్టని విషయం. ఇది ఇలా ఉంటే రెండు రిజిస్ట్రేషన్లు కలిగి ఉంట్టే విచారన చేయ కుండానే ఆన్లైన్ పద్ధతి ప్రకారంమార్పులు ఎలా సాద్య పడింది అనేది కూడా ఆలో చించాల్సిన విషయం. తహసీల్దార్కు విఆర్వోలపై ఉన్న నమ్మకం బదిలీలకు కారణమా.. లేక అన్నీ ఆయనకు తెలిసే జరుగుతున్నాయా అనేది అధికారుల విచారణలొ తేలల్సి ఉంది.ఏది ఏమైనా కొత్త తహసీల్దార్ భాద్యతలు తీసుకున్న నాటి నుండి ఈ అక్రమ బదిలీలు మితి మీరాయి అని రైతులు ఆరోపిస్తున్నారు. తమకు జరిగిన అన్యాయంపై సంభంది త జిల్లా స్థాయి అధికారులకు మొరపెట్టుకున్నా ప్రయోజం లేకపోవడంతో అధి కారుల ధాస్టికానికి తాము కోర్టులచుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామని బాధితరైతులు వాపోతున్నారు. అక్రమార్కులు తమ భూములను ఆక్రమించి, అధికారుల మద్దతుతొ తప్పుడు బదిలీలు చేసుకుం టే భాధితులమైన తాము దిక్కులేక కోర్టుల చుట్టూ తిరుగుతున్నామని వాపోతున్నారు. ధీనిపై సంభందిత ఓల్లూరు విఆర్వో పుష్పరాజ్ ను వివరణ కోరగా, తొలుతా రిజిస్ట్రేషన్ కలిగిన విషయం తమకు తె లియదని, తక్షణమే మళ్ళీ భాదిత రైతు పేరుపైకి బదిలీ చేసేందుకు చర్యలు చేప ట్టామని వివరణ ఇచ్చారు. తరువాత ఆయన అందుబాటులోకి రాక పోవడం కొస మెరుపు.జిల్లా అధికారులు ధ్రుష్టి సారించకుంటే ఇలాంటి అక్రమ భూ బదిలీలు మితి మీరి, రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారు తుందన్నది చర్చ.

# తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్ర్రంలో ఘనంగా ఆయుధపూజ





ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్లో శుక్రవారం ఆయుధ పూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పాల్గొన్నారు. ముందుగా వేద మంత్రోచ్ఛారణ మధ్య శ్రీ పద్మావతి, శ్రీ వేంకటేశ్వరుని చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదాల తయారీకి వినియోగించే యంత్రాలు, పాత్రలకు పూజలు చేశారు. అనంతరం అన్నదానం సిబ్బందిని ఈవో సన్మానించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో 1985లో నిత్యాన్నదాన పథకం ప్రారంభించగా 1994లో శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుగా మార్చడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ ట్రస్టులో రూ.2300 కోట్లు నిధులు ఉన్నాయని తెలిపారు. గత ఆరు నెలల్లో రూ.180 కోట్లు విరాళం అందించారని చెప్పారు. తిరుమలకు విచ్చేసే భక్తులందరికీ నాణ్యమైన అన్న ప్రసాదాలను అందిస్తున్నామన్నారు. ఇందుకు కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఇటీవల జరిగిన బోర్డు సమావేశంలో దేశవ్యాప్తంగా టీటీడీ పరిధిలోని అన్ని ఆలయాల్లో నిత్యాన్నదానం చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. తిరుమలలో అన్న ప్రసాద కేంద్రంలో మరింత మంది సిబ్బందిని నియమించేందుకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా దేవాలయాల నిర్మాణంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీవాణి ట్రస్టు ద్వారా 5000 వేల ఆలయాలు నిర్మించేందుకు గత బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దేవాలయాల నిర్మాణానికి అందుబాటులో ఉన్న స్థలం ఆధారంగా రూ.10 లక్షలు, రూ.15 లక్షలు, రూ.20 లక్షలుగా మూడు రకాలుగా కేటాయించాలని నిర్ణయించామని చెప్పారు. ఇందుకు సగుటున ఒక ఆలయానికి రూ.15 లక్షల అంచనా వ్యయంతో మొత్తం రూ.750 కోట్లు కేటాయించేందుకు బోర్డు ఆమోదం తెలిపిందని తెలిపారు. రాష్ట్ర దేవాదాయశాఖ ద్వారా ఆ స్థలాలను గుర్తించి ఆలయాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోనున్నామని చెప్పారు. ఇందుకు మొదట విడతగా రూ.187 కోట్లు విడుదల చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు రాజేంద్ర, సోమన్నారాయణ, ఈఈ సుబ్రహ్మణ్యం, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి, ఇతర కార్యాలయ సిబ్బంది, క్యాటరింగ్ సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

# సత్యవేడు రెవిన్యూ డిజిజన్ ఏర్పాటు చేయండి: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

## శిసిటీ ఉన్న నేపథ్యంలో ఆర్డీఓ, డీఎస్పీ కార్యాలయాలు తప్పనిసరి -సత్యవేడు రెవెన్యూ డివిజన్ కు సిఫార్సు చేస్తూ కలెక్టర్ ద్వారా ప్రతిపాదన



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

సత్యవేడు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ను కోరారు. శుక్రవారం తిరుపతిలోని కలెక్టర్ కార్యాలయానికి ఎమ్మెల్యే ఆదిమూలం చేరుకొని ఈ మేరకు కలెక్టర్ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ దేశంలోనే ప్రసిద్ధి చెందిన శ్రీ సిటీ పారిశ్రామిక వాడతో పాటు, అపోలో, కాప్రికాన్, హీరో వంటి వందలసంఖ్యలోకంపెనీలు సత్యవేడు ప్రాంతంలో ఉందన్నారు. ఈ నేపథ్యంలో సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాలు కలిపి రెవెన్యూ డివిజన్ ను నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న సత్యవేడలో ఆర్డీవో కార్యాలయం తో పాటు, డీఎస్పీ కార్యాలయం తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో సైతం తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానన్నారు. స్పందించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు తన సూచనల మేరకు సత్యవేడు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ను సిఫార్సు చేస్తూ ప్రభుత్వానికి నివేదిక సమర్పించడానికి సుముఖంగా ఉన్నట్లు తెలిపారన్నారు. పేదలకు వెంటనే ఇంటి పట్టాలు పంపిణీ చేయాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు వెంటనే ఇంటి పట్టాలు పంపిణీ చేయాలన్నారు. సత్యవేడు నియోజకవర్గంలోని ఎస్ ఎస్ బి పేట, వరదయ్యపాలెం లతో పాటు మిగిలిన అన్ని మండలాలలో ఇల్లు లేనినిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. అలాగే అకస్మాత్తుగా మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ ఒక వారం లోపల ఎస్ ఎస్ బి పేట, వరదయ్యపాలెం లతో పాటు నియోజకవర్గంలోని అన్నీ మండలాలలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయడానికి అంగీకరించినట్లు వెల్లడించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పద్దు రాజు, కేవీబి పురం మండలం నాయకుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వినాయకుడికి ఇత్తడి తొడుగులు అందజేత



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు అనుబంధ ఆలయమైన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో వెలసి ఉన్న శ్రీ వినాయక స్వామి వారికి ఇత్తడి తొడుగులను భక్తులు శ్రీ అంబూరు రవిబాబు మరియు వారి కుటుంబ సభ్యులు సమర్పించారు. వీరు భక్తి భావంతో సిద్ధం చేసిన సదరు ఇత్తడి తొడుగులను శ్రీకాళహస్తి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి టి. బాపిరెడ్డికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి టి. బాపిరెడ్డి, డిప్యూటీ ఈఓ ఎన్.ఆర్. కృష్ణారెడ్డి అనుబంధ ఆలయాల ఇన్‌ఛార్జ్ లక్ష్మయ్య, ఆలయ అర్చకులు, ముత్యాలమ్మగుడి వీధి భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు దర్శిని ఎంపిక..




ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :

అన్నమయ్య జిల్లాలోని కొత్త మంచూరులో జిల్లా స్థాయి అండర్ -17 నెట్‌బాల్ సెలెక్షన్ పోటీల్లో పిచ్చాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఏ. దర్శిని విశేష ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి ప్రకాష్, రెండవ సహాయ ఉపాధ్యాయుడు వెంకట్‌స్వామి, పీడీలు స్వర్ణ రమాదేవి దర్శినిని అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలు నవంబర్ 8 నుంచి 10 వరకు విజయవాడలో జరగనున్నట్లు తెలిపారు.

# ధర్మ కర్తవ్యం పూర్వజన్మ సుకృతం

--తెలుగుదేశం పార్టీ



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

సహనం,నిజాయితీ ఇంద్రియ నిగ్రహం వంటి అత్యుత్తమ గుణాలను కలిగి ఉండి, మానవ సమాజాన్ని నైతిక త మరియు ధర్మ మార్గంలో నడిపించడా నికి నిర్వర్తించే ధర్మ కర్తవ్యం పూర్వజన్మ సుకృతం అని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు.ప్రపంచ ప్రఖ్యాతి గాం చిన ప్రముఖ శివాలయాలలో ఒకటిగా భక్తుల చేత పూజలు అందుకుంటూ,వా యులింగేశ్వరుడిగా పిలువబడే శ్రీకాళహ స్తీశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా బాధ్యత లు స్వీకరించిన కొట్టే సాయి ప్రసాద్ ను శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య దర్శి డా.జి.దశరధాచారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు హస్త కళాకారులు ఘనంగా సత్కరించా రు.శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సేవే మొదటి ప్రాధాన్యతగా పరిగణనలోకి తీసుకొని,ధర్మాన్ని అను సరించి ఆలయ విశిష్టతను నలుదిశలా వ్యాప్తి చేయడానికి ధర్మకర్తల మండలి సమిష్టిగా ముందుకువెళ్ళాలని,అందుకు వారందరికీ భగవంతుని ఆశీస్సులు మెం డుగా ఉండాలని ప్రార్థించారు.శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని తరతరాలుగా కొలుస్తూ, స్వామి వారి ధూపదీప నైవే ద్యాలకు ఇతోధికంగా తోడ్పడి ఆలయ అభివృద్ధికి కృషి చేసిన వివిధ వర్గాలకు చెందిన వారిని గుర్తించి, వారికి ఆలయం లో నిర్వహించే పూజాది కార్యక్రమాలలో తగిన ప్రాధాన్యత కల్పించేలా ధర్మకర్తల మండలిలో చర్చించి నిర్ణయం తీసుకోవా లని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశర ధాచారి,వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరి యు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్న ల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్య నిర్వా హక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళపాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమా ల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ కార్య నిర్వహక కార్యదర్శి వజ్రం కిషోర్,గాండ్ల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశే ఖర్,శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు డైరెక్టర్ కొట్టే అనిల్, బిసి విభాగం తిరుప తి పార్లమెంటు నాయకులు సంజాకుల మురళీకృష్ణ, రమేష్, హరి, కృష్ణమూర్తి, మురళీనాయుడు, భాస్కర్, మణి, సుబ్బు, దుర్గ, సులేమాన్, కళాసృష్టి సంస్థ అధ్యక్షురాలు జి.మునిలక్ష్మి, చిన్ని, సుజాత, రవి, దొరస్వామి పలువురు హస్త కళాకారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య అవగాహనతో దూసుకెళ్లిన ప్రజలు, విద్యార్థులు పోలీస్ అధికారులు




ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలో పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ కార్యక్రమం అద్భుతంగా సాగింది. ప్రజల్లో ఆరోగ్యం పై అవగాహన క్రమశిక్షణ, ఐక్యత భావాలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉదయం వెలుతురులో ప్రారంభమైన ఈ రన్‌లో విద్యార్థులు, యువత, మహిళలు, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదాలతో వీధులన్నీ మార్మోగాయి. పోలీసు అధికారులు ముందుండి పాల్గొని ప్రజల్లో స్ఫూర్తి నింపారు. పోలీసు సిబ్బంది ప్రత్యేక షెడ్యూల్ రూపొందించి మార్గమధ్యంలో పాల్గొనే వారికి తాగునీరు ఫస్ట్ ఎయిడ్, విశ్రాంతి సదుపాయాలను కల్పించారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, పోలీసు అధికారులు మాట్లాడాతూ ఇలాంటి రన్‌లు కేవలం ఆరోగ్యకరమైన జీవన విధానానికి మాత్రమే కాదు, సామాజిక ఐక్యత, సేవా భావం పెంపొందించడంలోనూ ముఖ్య పాత్ర పోషిస్తాయి. యువత దేశ భవిష్యత్తు, వారు ఆరోగ్యంగా ఉండాలి, సమాజానికి సేవ చేయాలి అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఇలాంటి రన్‌లు, నడక కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తామని, భవిష్యత్తులో మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలను చేపట్టే ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలు, విద్యార్థులు పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి రన్‌లు మనలో కొత్త ఉత్సాహాన్ని, ఆరోగ్యపరమైన ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి అని పాల్గొన్న విద్యార్థులు అభిప్రాయపడ్డారు. మొత్తంగా గూడూరులో జరిగిన ఈ 2కే రన్ కార్యక్రమం ఆరోగ్యానికి నాంది పలికిన ఉత్సవంగా ప్రజల్లో ఐక్యతకు ప్రతీకగా నిలిచింది...

## నన్నయలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి


ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం



భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఈసీ హాల్లో శుక్రవారం నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె.వి స్వామి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ విశ్వవిద్యాలయ అధికారులు పూలమాలను వేసి నివాళులర్పించారు. తర్వాత యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆరు ఎన్ఎస్ఎస్ యూనిట్ల వాలంటీర్లతో రాష్ట్రీయ ఏక్తా దివస్ మార్చి ఫాస్ట్ రన్ ను రిజిస్ట్రార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ సమగ్రతకు నిలువెత్తు రూపమన్నారు. స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో పటేల్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. పటేల్ దార్శనికత, రాజనీతిజ్ఞత కారణంగానే నేడు మనం చూస్తున్న సమగ్ర భారతదేశం సాధ్యమైందని వెల్లడించారు. ఆయన కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, దేశభక్తికి, త్యాగం, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనమని, ప్రజలందరినీ ఐక్యంగా ఉంచాలనే ఆయన ఆశయం నేటికీ మనందరికీ స్ఫూర్తినిస్తుందని చెప్పారు. అనంతరం దేశ ఐక్యతకు భద్రతకు కృషి చేస్తామని విద్యార్థులు వాలంటీర్లు రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేపట్టారు. రన్ లోని ఎన్ఎస్ఎస్ సెల్ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు, వివిధ ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## బ్యాంక్ అకౌంట్స్ తో వినియోగదారులు అయోమయం..
## బ్యాంక్ అకౌంట్ ఉన్న పోలవరం నిర్వాసితుల గుండెల్లో భయం... భయపడాల్సిన అవసరం లేదన్న బ్యాంక్ మేనేజర్.

కూనవరం ప్రజాభూమి ప్రతినిధి




మండలంలోని నాగార్జున గ్రామీణ వికాస్ బ్యాంక్ రాష్ట్ర విభజన జరగక ముందు నుండి వరంగల్ రీజినల్ గా ఉండేది ఇప్పుడు రాష్ట్ర విభజన తర్వాత నేడు ఆంధ్ర రాష్ట్ర పరిధిలోకి రావడంతో బ్యాంకు పేరు నాగార్జున గ్రామీణ బ్యాంకుగా మారడంతో బ్యాంకు అకౌంట్ నెంబర్స్ ఐఎఫ్ సి కోడ్ మారిపోవడంతో పోలవరం నిర్వాసితులు పోలవరం పరిహారం కోసం ఈ బ్యాంకు అకౌంట్ నెంబర్ ను ఇవ్వడం జరిగినది నేడు కౌంట్ నెంబర్ ఐఎఫ్ సి కోడ్ మారడంతో బ్యాంకు వినియోగదారులు అయోమయంలో ఉండటంతో పాటు డబ్బులు తమ అకౌంట్లో పడవని భయంతో ఉన్నారు దీనిపై బ్యాంకు మేనేజర్ సిహెచ్ సురేష్ తో మాట్లాడగా బ్యాంకు ఎకౌంటు నెంబర్లు ఐఎఫ్ సి కోడ్ మారడం వాస్తవమేనని అందరూ తమ ఎకౌంట్ నెంబర్లు మార్చుకోవాలని పాత ఎకౌంటు నెంబర్లు పనిచేయవని వారు తెలియజేశారు అలాగే పోలవరం నిర్వాసితులు తమ అకౌంట్ నెంబర్ ను మరల పోలవరం అధికారులకు ఇవ్వాల్సి ఉంటుందని దీనిపై చింతూరు ఐటీడీఏ ఉన్న పోలవరం ప్రాజెక్టు సంబంధిత అధికారులను ఈరోజు కలసి పోలవరం నిర్వాసితుల బ్యాంక్ అకౌంట్ నెంబర్లు గురించి మాట్లాడటం జరిగిందని వారు స్పందించి ఎవరైతే నాగార్జున గ్రామీణ బ్యాంకు ఎకౌంటు దారులు ఉన్నారో ఆ ఎకౌంటు సంబంధించిన వారి వివరాలు మీకు తెలియజేస్తాము అలాగే వాటి స్థానంలో కొత్తగా వచ్చిన అకౌంట్ నెంబర్స్ ను ఇవ్వాలని వారు వారు తెలియజేశారు కనుక ఎవరు భయపడవలసిన అవసరం లేదని బ్యాంక్ మేనేజర్ తెలియజేయడం జరిగింది,

## అమలాపురంలో జరిగే రన్ ఫర్ యూనిటీతో ఐఖ్యత స్ఫూర్తి చాటాలి

ప్రజాభూమి ప్రతినిధి అమలాపురం



అమలాపురంలో జరిగే రన్ ఫర్ యూనిటీతో ఐఖ్యత స్ఫూర్తి చాటాలని ఎంపీ గంటి హరీష్ బాలయోగి పిలుపునిచ్చారు. అమలాపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆయన పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించు కుని ఏక్తా దివస్ లో భాగంగా అమలాపురంలో నవంబర్ 12 వ తారీఖున ఉదయం తొమ్మిది గంటలకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఐఖ్యతతో దేశ, రాష్ట్ర అభివృద్ధికి సూచికలాంటిదన్నారు. ఈ కార్యక్రమం అమలాపురం పట్టణం లోని ఎస్కేబీఆర్ కాలేజీ నుండి గడియార స్తంభం వరకూ కొనసాగుతాదని చెప్పారు. రన్ ఫర్ యూనిటీ పోస్టర్ విడుదల చేసిన అనంతరం అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఐఖ్యతను చాటించాలని ఎంపీ హరీష్ కోరారు. ఈ కార్యక్రమంలో అడబాల సత్యనారాయణ, నల్లా పవన్ తదితరులు పాల్గొన్నారు.

## యఎస్ యానంలో తుఫాను బాధితులకు నిత్యవసరాలు పంపిణీ
### ఎమ్మెల్యే ఆనందరావు

ప్రజాభూమి ప్రతినిధి ఉప్పలగుప్తం

నియోజకవర్గం ఉప్పల గుప్తం మండలం ఎస్.యానం గ్రామంలో తుఫాను బాధితులకు నిత్యావసరాలు సరఫరా చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు .ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దివాకర్. ప్రత్యేక అధికారి రాంబాబు .దేశంశెట్టి లక్ష్మీనారాయణ మాజీ జెడ్పిటిసి.లంకె భీమరాజు అయితాబత్తుల రాజశేఖర్ .దంగేటి చిట్టిబాబు .ఉలిశెట్టి దొరబాబు. పినిశెట్టి నరసింహారావు , పలచోళ్ల బుజ్జి .సత్తి చిన్న మరియు తదితరులు పాల్గొన్నారు,



## మొంథా సైక్లోన్ బాధితులకు కూటమి ప్రభుత్వం అండ

**-మంత్రి కందుల దుర్గేష్**

**-మొంథా తుఫాన్ బాధితులకు ఉచితంగా నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్**

**-తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి నేతృత్వంలో మొంథా తుఫాన్ కట్టడికి అధికార యంత్రాంగం అద్భుత పనితీరు కనబర్చిందని ప్రశంస**

నిడదవోలు ప్రజా భూమి ప్రతినిధి



ముందస్తు ప్రణాళికతో మొంథా తుఫాన్ ధాటికి ప్రాణ, ఆస్తి నష్టం కట్టడి చేయడంలో, తుఫాన్ తీవ్రతను తగ్గించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారాలోకేష్, సహచర మంత్రులు వ్యవహరించిన తీరు స్ఫూర్తిదాయకం అని మంత్రి దుర్గేష్ అన్నారు. శుక్రవారం నిడదవోలు మండలంలోని పెండ్యాల



గ్రామంలో మొంథా తుఫాన్ బారిన పడిన 44 మంది బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున మంత్రి కందుల దుర్గేష్ నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ తీరం దాటిన సమయంలో ఎర్రకాలువ పరిసర ప్రాంతాలతో పాటు అన్ని గ్రామాల్లో జాగ్రత్తగా ఉండాలని విస్తృత ప్రచారం చేయడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.. మొత్తంగా నిడదవోలు నియోజకవర్గంలో 23 గ్రామాల్లోని 312 కుటుంబాలను తద్వారా 640 మంది కుటుంబ సభ్యులను పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందన్నారు. ఇళ్లకు, వారి పనులకు దూరమై పునరావాస శిబిరాల్లో నాలుగైదు రోజులు ఉన్న బాధిత ప్రజల ఆదాయ మార్గాలకు ఇబ్బంది కలిగిందని గ్రహించి వారిని ఆదుకునేందుకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, లీటర్ ఆయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ ఆలుగడ్డ, కేజీ పంచదార అందించామని వెల్లడించారు. మత్స్యకారులు, చేనేత కార్మికులకు అదనంగా 50 కిలోల బియ్యం అందించామన్నారు. తొలి నుండి పెండ్యాల గ్రామంపై ప్రత్యేక దృష్టిసారించామని మంత్రి దుర్గేష్ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో చర్చించి పంచాయతీరాజ్ శాఖ, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గ్రామంలో రూ. కోటితో రోడ్ల నిర్మాణాల పనులు చేపట్టామన్నారు. ఎస్సీ వర్గానికి అవసరమైన మంచి నీటి సదుపాయం కల్పించామన్నారు. క్రమ పద్ధతిలో నియోజకవర్గాన్ని, పెండ్యాల గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కొత్త పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాలపై దృష్టిసారించామన్నారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందుతున్న లబ్ధిని వివరించారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి నేతృత్వంలో మొంథా తుఫాన్ కట్టడికి అధికార యంత్రాంగం అద్భుత పనితీరు కనబర్చిందని మంత్రి దుర్గేష్ అభినందించారు. కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, ఎమ్మార్వో కృష్ణనాయక్, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు బియ్యం, నిత్యవసరాలు పంపిణీ

**-బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది**

**-ఆర్డిఓ అఖిల, మంత్రి సుభాష్ తండ్రి సత్యం**

రామచంద్రపురం, ప్రజా భూమి ప్రతినిధి:



ప్రకృతి విపత్తు సమయాలలో బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రామచంద్రపురం ఆర్డీవో అఖిల, మంత్రి సుభాష్ తండ్రి సత్యంలు పేర్కొన్నారు. మొంథా తుఫాన్ పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న బాధితులకు ఆర్డీవో అఖిల, సత్యంలు శుక్రవారం బియ్యం, నిత్యాసర వస్తువులు పంపిణీ చేశారు.



రామచంద్రపురం మండలం నరసరావుపేట, కె. గంగవరం మండలం దంగేరు, కోటిపల్లి గ్రామాల్లో తుఫాను బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. బాధితులకు 25 కేజీల బియ్యం, మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీలు చొప్పున, కేజీ కందిపప్పు, లీటర్ పామాయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళాదుంపలు, కేజీ పంచదార తదితర నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో అఖిల మాట్లాడుతూ తుఫాను పునరావాస శిబిరాల్లో ఆశ్రయం పొందిన కుటుంబాలకు కూటమి ప్రభుత్వం బియ్యం,నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ఆదేశించింది అన్నారు. ఈసందర్భంగా సత్యం మాట్లాడుతూ తుఫాను వల్ల ఉపాధి కోల్పోయి పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారిని ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడు బాధితులు ఇబ్బందులు పడకుండా బియ్యం, నిత్యవసరాలు పంపిణీకి ఆదేశించారన్నారు. నియోజవర్గంలో తుఫాను కారణంగా నష్టపోయిన అన్నదాతలను ఆదుకునేందుకు మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి చేస్తున్నారని, పంట నష్టం వివరాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారన్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, రామచంద్రపురం తాసిల్దార్ మృత్యుంజయరావు, గంగవరం తాసిల్దార్ శ్రీరామ్, ఎమ్మెస్ ఓ సోనీ ప్రియదర్శిని, రామచంద్రపురం రూరల్ టిడిపి మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, కే గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛభారత్ డైరెక్టర్ సలాది రమేష్, కవల నానాజీ, కర్రి చిట్టిబాబు, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, కంచుమర్తి బాబురావు, ఆయా గ్రామాల సర్పంచులు, రేవు శ్రీను పలువురు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కండక్టర్ రామిశెట్టి నాగ భజంగరావు (బుజ్జి) పదవి విరమణ సన్మాన సభ

**పదవి విరమణ అనంతరం సమాజ సేవ చేయాలి...డిపో కార్యదర్శి యుబిఎం కుమార్**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ప్రతి ఉద్యోగి పదవి విరమణ అనంతరం తాను పనిచేసిన సంస్థకు, సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ ఏలేశ్వరం డిపో కార్యదర్శి యు బి ఎం కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఏపీఎస్సి ఆర్టిసి లో 37 సంవత్సరాలు 37 సంవత్సరాలు కండక్టర్గా



కండక్టర్ గా విధులు నిర్వహించిన రామిశెట్టి నాగ భుజంగరావు(బుజ్జి) పదవి విరమణ సన్మాన సభను ఆర్టీసీ డిపో ఆవరణలో శుక్రవారం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీనియర్ కార్మికుడు బి వి రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి యుబిఎం కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆర్ ఎన్ బి రావు (బుజ్జి)ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బుజ్జి కండక్టర్ గా 37 సంవత్సరాలు విధులు నిర్వహించడం అంటే సామాన్యమైన విషయం కాదన్నారు. తన సర్వీస్ కాలంలో ఎటువంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేసిన ఆర్ ఎన్ బి రావు ( బుజ్జి)ని ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు. ఆర్ ఎన్ బి రావు(బుజ్జి) పదవి విరమణ అనంతరం సంస్థకు తన యొక్క అమూల్యమైన సూచనలను సలహాలను అందించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపు నిచ్చారు. తొలిత ఇటీవలే అనారోగ్యంతో అకాల మరణం పొందిన కండక్టర్ లు వి.రామారావు, కుక్కల రాంబాబు ల ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జి వి సత్యనారాయణ, జీవి రామారావు, విశ్వనాథం, ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ మెంబర్ ఎంఆర్ కృష్ణ, డిపో అధ్యక్షుడు నాని బాబు, ఎన్ ఎన్ రావు, ఎల్ వి ఎస్ నారాయణ,కేఎస్ కే రావు,చిన్నారావు,వెంకట్రావ ఎల్ ఎన్ రావు, తోట గంగారావు, వీరవరం శ్రీను, జక్కా శ్రీను, ఎన్ వి రావు, పివిడి దేవి,అమ్ములు తదితరులు ఉన్నారు.

## రోడ్లపై మురికి నీరు పట్టించుకోని మేజర్ పంచాయితీ..



కూనవరం ప్రజాభూమి ప్రతినిధి

మండలంలోని మేజర్ పంచాయతీ పరిధిలో మురికి నీరు వ్యవస్థ అర్ధానంగా ఉంది ఎక్కడ చూసినా రోడ్లపైకే మురికి నీరు వాహనదారులు పాదాచారులు పలు ఇబ్బందులకు గురికావలసిన పరిస్థితి ఏర్పడుతుంది పంచాయతీ పరిధిలోని టేకులబోరు గ్రామం ప్రధాన కూడలి నుండి సినిమా హాల్ వరకు డ్రైనేజీ మీద శాశ్వత కట్టడాలు నిర్మించడంతో మురికి నీరు పోయే డ్రైనేజీ వ్యవస్థ మొత్తం మూసుకుపోవడంతో మురికి నీరు మొత్తం రోడ్డుపై ప్రవహిస్తుంది ప్రతిరోజు నిత్యం మండల స్థాయి అధికారులు అదే రహదారి మీద ప్రయాణిస్తూ ఉంటారు కానీ వారు కారులో తిరుగుతారు కనుక వారికి మురుకి నీరు కనిపించదు సామాన్య ప్రజలు కాలి బాటన వెళ్తారు కనుక వారికి మురికి నీరు కారణంగా ప్రజలకు ఇబ్బంది గురి అవుతున్నారు అలాగే ఆ మురికి నీరు కారణంగా స్థానిక ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు కనుక పై స్థాయి అధికారులు స్పందించి డ్రైనేజీ పై నిర్మించిన శాశ్వత కట్టడాలను తొలగించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగు మెరుగుపరిచేలా చూడాలని, అలాగే పాత బస్టాండ్ ఆవరణంలోని రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయడంతో రోడ్డుపై వర్షం నీరు ఒక చిన్న చెరువుల కనిపిస్తూ ఉంటుంది ప్రతిరోజు అక్కడే గంటల కొద్ది అధికారులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు మాట మంచి చర్చించుకుంటూ ఉంటారు అది వారికి కనిపించదు మేజర్ పంచాయతీ పరిధిలోని మురికినీటి వ్యవస్థను తక్షణమే మెరుగుపరిచి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని పై స్థాయి అధికారులను మేజర్ పంచాయతీ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆర్వోబీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**అధికారులకు మంత్రి కందుల దుర్గేష్ ఆదేశం**

**నిడదవోలు పట్టణంలో జరుగుతున్న ఆర్వోబీ నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్**



నిడదవోలు ప్రజా భూమి ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిడదవోలు పట్టణంలో రూ.184.74 కోట్లతో శరవేగంగా జరుగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణ పనులను మంత్రి కందుల దుర్గేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్వోబీ నిర్మాణ మ్యాప్ ను సునిశితంగా చూశారు. పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడగగా 65 శాతం మేర పూర్తయ్యాయని తెలిపారు. ప్రస్తుతం డ్రైన్ వర్క్స్ జరుగుతున్నాయని, అనంతరం సర్వీస్ రోడ్ల నిర్మాణం చేపడతామని అధికారులు తెలుపగా పనుల్లో జాప్యం లేకుండా మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆర్వోబీ నిర్మాణాన్ని నాణ్యతతో నిర్మించి నిడదవోలు నియోజవర్గ ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం అందించాలన్నదే తమ ప్రధాన ఉద్దేశమన్నారు. మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో ఆర్వోబీ సకాలంలో అందుబాటులోకి వస్తుందని, కొన్నేళ్లుగా నిత్యం పడుతున్న కష్టాలకు తెరపడుతుందని, ప్రయాణం సుగమం అవుతుందని ప్రజలు, వాహనచోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పేదలకు వాటర్ ఫిల్టర్లు పంపిణీ చేసిన కృప భారతి చారిటబుల్ ట్రస్ట్



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.

మండలంలోనీ బి సి కాలనిలో కృప భారతి చారిటబుల్ ట్రస్టు ద్వారా పేద ప్రజలకు ఉచితంగా వాటర్ ఫిల్టర్లు శుక్రవారం పంపిణీ చేశారు. ఒక ఫిల్టర్ ఖరీదు 9000 వేల రూపాయలు ఇలాంటివి మొత్తం 60 కుటుంబాలకు ఉచితంగా సహాయం చేసారు. అలాగే ఈ ఫిల్టర్లు ఎలా వాడుకోవాలో ఒక డెమో చేసి చూపించారు. వర్ష కాలం గోదావరి వరదల సమయంలో ఈ ఫీటర్స్ ప్రజలకు బాగా ఉపయోగపడతాయి అని కృపభారతి చారిటబుల్ ట్రస్ట్ చెర్మెన్ పాస్టర్ మరియు రెవరెండ్ కె కృపారావు తెలియ చేశారు. అలాగే ఈరోజు పాస్టర్స్ ఫెలోషిప్ లో 70 మంది పాస్టర్లకు డిజిటల్ ఆడియో బైబిల్ ను ఉచితంగా అందించారు. ఈ బైబిల్ చార్జింగ్ కరంట్ ద్వారా మరియు సోలార్ ద్వారా ఛార్జింగ్ చేసుకోవచ్చు. దీని ఖరీదు 5000 వేల రూపాయలు ఉంటుంది ఇది జాగ్రత్తగా వాడుకోవాలి అని కె బి సీ ట్రస్ట్ చెర్మెన్ పాస్టర్స్ కు తెలియ చేశారు. కృపభారతి చారిటబుల్ ట్రస్టు అనేక విధాలుగా సమాజంలో కుల మతాలకు భిన్నంగా, సమాజంలో సహాయక చర్యలు చేపట్టాలని ఈ కార్యక్రమనికి వచ్చిన పాస్టర్స్ అందరూ ప్రార్థనలు చేసి కృపభారతి చారిటబుల్ ట్రస్ట్ చెర్మెన్ కెకృపారావు ను అభినందించారు.




Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

ప్రజాభూమి

జనరల్ 13

శనివారం 1, నవంబర్ 2025

# రేపటి నుంచి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నార్వే పర్యటన

- నవంబర్ 2- 8 వరకు నార్వేలో పర్యటించనున్న భారత ఎంపీల బృందం.
- లింగ సమానత్వంపై నాలెడ్జ్ ఎక్ఛేంజ్" ప్రోగ్రాం
- ఇ ఎఫ్ టి ఏ దేశాలతో వాణిజ్యం పెరుగుదలకు దోహదం.
- ఆక్వా, అరకు కాఫీ సహా రాష్ట్రం నుంచి ఎగుమతులకు కల అవకాశాలను పరిశీలించే సువర్ణావకాశం అన్న ఏలూరు ఎంపీ




ప్రజా భూమిప్రతినిధి-ఏలూరు జిల్లా

లింగ సమానత్వం, మహిళా సాధికారతపై ఐక్యరాజ్యసమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో నార్వే ప్రభుత్వ సహకారంతో, ఆదేశ రాజధాని ఓస్లో లో నవంబర్ 2నుంచి 8వరకూ జరగబోయే సదస్సు, నార్వే ప్రభుత్వం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హాజరవుతున్నారు. ఈ సదస్సుకు భారతదేశం తరపున ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా ఏడుగురు ఎంపీల బృందాన్ని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన విషయం తెలిసిందే. "నాలెడ్జ్ ఎక్ఛేంజ్" ప్రోగ్రాంలో భాగంగా జరిగే ఈ పర్యటనలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా భారత ప్రతినిధి బృందం వారం రోజుల పాటు నార్వే లోని ఓస్లో, ట్రోంసో నగరాల్లో పర్యటించనుంది. ప్రపంచంలోనే లింగ సమానత్వం ఎక్కువగా ఉన్న దేశాల్లో నార్వే ఒకటి అనేది తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా నార్వే పార్లమెంట్ తో పాటు, వివిధ ప్రభుత్వ విభాగాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశం అయ్యే భారత ఎంపీల బృందం ఆ దేశంలో లింగ సమానత్వం, మహిళ సాధికారత అమలవుతున్న తీరును పరిశీలించనుంది.

మహిళా సాధికారత అమలు విధానాలను పరిశీలించడంతోపాటు నార్వే దేశంతో వాణిజ్య సంబంధాలను మెరుగు పరచుకోవడం కూడా భారత ఎంపీల బృందం పర్యటన వెనుక ముఖ్య ఉద్దేశం. గత ఏడాది కుదిరిన ఇండియా-యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్టనర్షిప్ ఒప్పందం (టీ ఈ పి ఏ) 01 అక్టోబర్ 2025 నుండి అమల్లోకి వచ్చింది. ఈ సందర్భంగా ఈఎఫ్టిఏ దేశాల్లో ఒకటైన నార్వే పర్యటన వాణిజ్య పరంగా ప్రాధాన్యత సంతరించుకుంది. భారతీయ ఎగుమతులపై ఇటీవల అమెరికా భారీగా సుంకాలు విధిస్తున్న పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ మార్గాల వైపు భారత్ దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది.

ఈ పర్యటన కోసం శనివారం రాత్రికి నార్వే బయలుదేరనున్న సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేస్తూ.. మహిళా సాధికారత అంశంతోపాటు, మన రాష్ట్రానికి చెందిన అరకు కాఫీ, ప్రాసెస్ చేసిన పండ్లు, కూరగాయలు, ఆక్వా వంటి ఉత్పత్తుల ఎగుమతికి నార్వే లో కల అవకాశాలను పరిశీలించేందుకు కూడా నార్వే పర్యటన ఒక మంచి అవకాశంగా ఉపయోగపడుతుందని భావిస్తున్నానని తెలిపారు. ఇటువంటి కీలకమైన పర్యటనకు తనను ఎంపిక చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలులకు ఈ సందర్భంగా ఎంపీ ధన్యవాదాలు తెలిపారు.

## అల్లూరు గ్రామంలోమంతా తుఫాన్ కారణంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన చల్లగుల్ల శోభనాద్రి చౌదరి



ప్రజాభూమి ప్రతినిధి-ముదినేపల్లి

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం అల్లూరు గ్రామంలో మొంధా తుఫాన్ కారణంగా నిరుపేదలైన మూడు కుటుంబాలకు ముదినేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెల్లగుళ్ళ శోభనాద్రి చౌదరి ఆధ్వర్యంలో ప్రభుత్వం నుంచి వచ్చిన నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొర్రా చలమయ్య బొంగు రవికుమార్ దావు నాగరాజు నీలిపల్లి సన్యాసిరావు ముంద్రు బాలరాజు నీలపాల మధుసూదన్ రావు బొమ్మనబోయిన వెంకటరత్నం దాసరి శ్రీను శీలం సురేష్ కులమట్ల రాము పరస ఏడుకొండలు ఎమ్మార్వో లతీఫ్ భాష ఆర్ ఐ రాజశేఖర్ వీఆర్వో శ్రీరాములు బర్ల రామ్మోహన్ పెరుమాళ్ళ జయలక్ష్మి శీలం సీతామహాలక్ష్మిసచివాలయం సిబ్బంది రెవిన్యూ సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వరి పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

పేరంపేట గ్రామంలో ఎమ్మెల్యే పర్యటన జంగారెడ్డిగూడెం మండలంలో తుఫాను ప్రభావంతో నష్టం వాటిల్లిన వరి పంట పొలాలను పరిశీలించేందుకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ శుక్రవారం పేరంపేట గ్రామాన్ని సందర్శించారు ఎమ్మెల్యేతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు స్థానిక రైతులు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు మోంథా తుఫాను ప్రభావం తో వరి పంటలు నేలకొరిగిన పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్ రైతులతో మాట్లాడి వారి నష్టాన్ని అర్థం చేసుకున్నారు పంట నష్టాలను వాటి తీవ్రతను బట్టి అంచనా వేయాలని నష్టపరిహార ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల కారణంగా నష్టపోయిన ప్రతి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని న్యాయమైన పరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అంతేకాకుండా తుఫాను ప్రభావాన్ని ఎదుర్కోవడంలో ప్రభుత్వం ఎటువంటి ప్రాణ నష్టం లేకుండా కాపాడుకోగలిగామని మొంథా



తుఫాను ఎదుర్కోవడంలో ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయడంతో నష్టపరిహారాన్ని తగ్గించుకోగలిగామని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ రావూరి కృష్ణ పరిమి సత్తిపండు పేరంపేట టిడిపి నాయకులు గోలి రామకృష్ణారెడ్డి పంచాయతీ ప్రెసిడెంట్ పంపన పాపయ్య ఏఎంసి డైరెక్టర్ ఇంద్రాణి పద్మ తో పాటు అగ్రికల్చర్ రెవెన్యూ అధికారులతో పాటు కూటమి నాయకులతో పాల్గొన్నారు



ప్రజా భూమి ప్రతినిధి-ఆకివీడు

## బాధిత రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

మొంథా తుఫాను ప్రభావంతో చేతికి అంది వచ్చిన పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే అంచనా వేసి పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఉండి నియోజకవర్గ వైఎస్ ఆర్సీపీ ఇంచార్జ్ పి.వి.ఎల్ నరసింహ రాజు డిమాండ్ చేశారు. ఉండి నియోజకవర్గం ఆకివీడు మండలం మందపాడు గ్రామంలో వైఎస్ ఆర్సిపి ఇంచార్జ్ పి.వి.ఎల్ నరసింహ రాజు స్థానిక మండల నాయకులతో కలిసి నేలమట్టమైన పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విత్తనాల దగ్గర నుంచి ఎరువుల వరకు అనేక విధాలుగా రైతులు ఈ ప్రభుత్వంలో కష్టాలు ఎదుర్కొని ఆరుగాలం కష్టపడి పండించిన పంట మరికొద్ది రోజుల్లో కోత దశకు వస్తున్న నేపధ్యంలో ఈ తుఫాను కారణంగా నియోజకవర్గం అనేకచోట్ల వరిచేను నేలమట్టం కావడం రైతులు, స్థానిక పార్టీ నాయకుల ద్వారా తన దృష్టికి వచ్చిందన్నారు. అనంతరం బాధిత రైతులతో మాట్లాడారు. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పంట నష్టం కారణంగా రైతులు ఆవేదనకు గురవుతున్నారని ఆరుగాలం పండించిన పంట వర్షం కారణంగా నష్టపోవడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారికి నష్ట పరిహారాన్ని చెల్లించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు. పంట నష్టపోయిన బాధిత రైతులకు తక్షణ సహాయం అందజేసి వారిని ఆదుకోవాలని అధికారులను కోరారు. లిఈ కార్యక్రమంలో రైతులతో పాటు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు సీతారామయ్య, ఐ భీమవరం సర్పంచ్ గాలి సామ్రాజ్యం, అట్లూరి సంజయ్ కుమార్, నెంబర్ సుబ్బరాజు, కొట్టు మాణిక్యాలరావు, మెంట లక్ష్మయ్య , దాసరి వెంకటేష్, తమ్ము రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే మంత్రుల రాక! ఇప్పుడైనా నిర్వాసితుల కష్టాలు వీడేనా?

## కొండంత ఆశతో ఎదురుచూస్తున్న నిర్వాసితులు

ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

నేడు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఛైర్మన్లు తదితర ప్రజా ప్రతినిధులు అంతా పోలవరం ముంపు మండలమైన వెలేరుపాడులో పర్యటించనున్నారు. ఇప్పుడైనా ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న తమ సమస్యలు పరిష్కారం అవుతాయి అన్న కొండంత ఆశతో ఎదురు చూడటం నిర్వాసితుల వంతయింది. శనివారం మన మండలానికి పోలవరం నిర్వాసితుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు, బాధితులతో మాట్లాడి సమస్యలను తెలుసుకొని బాధితులను పరామర్శించి, చెక్కులు అందజేయుటకు నీటిపారుదల శాఖ మంత్రివర్యులు శ్రీ నిమ్మల రామానాయుడు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, పౌరసరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జడ్పీ ఛైర్పర్సన్ గంట పద్మశ్రీ, ఏలూరు ఎంపీ శ్రీ పుట్ట మహేష్ కుమార్ , పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు , రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష , దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మన మండలానికి వస్తున్నారు వీరి రాకతో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తమ సమస్యలు పరిష్కారం అవుతాయి అన్న కొండంత ఆశతో మండలంలోని నిర్వాసిత ప్రజలు ఉన్నారు. గత పాలకులు నిర్వాసితుల విషయంలో రకరకాల మోసాలకు పాల్పడ్డారని ఇప్పటికే పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో ముఖ్యంగా అర్హులను ఎంతోమందిని అనార్హులుగా పేర్కొనడంతో వారి



పరిస్థితి అగమే గోచరంగా మారింది. గృహ నష్టపరిహారాల విషయంలోనూ గత వైసిపి ప్రభుత్వం వారికి అనుకూలమైన వారికి పరిహారాలు పెంచి ఇతర పార్టీల వారికి కోతలు పెట్టటం జగమెరిగిన సత్యం. ఈ విషయంపై కూటమి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకొని అర్హులందరికి న్యాయం చేస్తుందన్న దృఢ సంకల్పంతో నిర్వాసిత ప్రజలు ఉన్నారు. దీనికి నేడు అమాత్యుల రాకతో ఈ సమస్యలన్నీ పరిష్కరించబడతాయి అన్న ఆశ అందరిలో నెలకొంది. దీనితో నేడు జరిగే మంత్రుల పర్యటనకు,పోలవరం నిర్వాసితులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా వల్లభాయ్ పటేల్ 150వ జయంతి



ప్రజా భూమిప్రతినిధి-బుట్టాయగూడెం

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఘనంగా నిర్వహించారు. మండలంలోని మెట్టగూడెంలో బిజెపి జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షురాలు వంకా కాంచనమాల, మండల అధ్యక్షుడు కోసూరి నరేష్ తదితరులు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంచనమాల మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడని,ఆయనను ఉక్కుమనిషిగా పిలుస్తారని అన్నారు. దేశ స్వాతంత్రానంతరం దేశంలోనే వివిధ సంస్థానాలను ఏకీకృతం చేయడంలో ఆయన చూపిన తెగువ, చొరవ నేటి తరం నాయకులకు, యువతకు స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు. దేశానికి పటేల్ చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జయంతిని జాతీయ ఏక్తా దివస్ గా జరుపుకుంటామని చెప్పారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సంకల్పం, నాయకత్వ సామర్థ్యం, నిస్వార్థ సేవ గుణం, దేశం పట్ల అంకితభావం మనందరికీ ప్రేరణదాయకం అన్నారు. దేశంలో అసమానతలను దూరం చేయడానికి పటేల్ కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు పులపర్తి స్వరాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



ప్రజాభూమిప్రతినిధి-చింతలపూడి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో షెడ్యూల్డ్ కులాల సంఘం కమిటీ క్రియాశీల సభ్యుడిగా ఎన్నికైన యువకెరటం,నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, చింతలపూడి నియోజకవర్గ శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్ ని చింతలపూడి లోని వారి స్వగృహంలో కలిసి, సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ ఈ సందర్భంగా బోడా అనీష్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా చింతలపూడిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం ,అదేవిధంగా మినీ బస్టాండును వాడుకలోకి తీసుకురావడమే కాకుండా, పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చి ప్రజాక్షేమమే తన ధ్యేయం అని, రోషన్ నిరూపించారని, త్వరలో జరగబోయే క్యాబినెట్ విస్తరణలో మంత్రిస్థానం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి టౌన్ అధ్యక్షులు తాటి అప్పారావు, జిల్లా రైతు కార్యదర్శి కొత్తపూడి శేషగిరిరావు, అర్బన్ హెల్త్ సెంటర్ చైర్మన్ సొంగ ఏసుపాదం, ఏఎంసి డైరెక్టర్ చీలపురెడ్డి ఇంద్రాణి,టౌన్ ఎస్సీ సెల్ కార్యదర్శి కర్లపూడి రాజారత్నం,టౌన్ తెలుగు యువత అధ్యక్షులు నత్త రవి, కొవ్వూరు గూడెం గ్రామ టిడిపి నాయకులు మద్ద ఆనంద్ (పండు),నాయకులు టోకూరి ఏబు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేశ సమైక్యత కోసం పాటు పడాలి

-ఎంఎల్ఏ రోషన్ కుమార్




ప్రజాభూమిప్రతినిధి-చింతలపూడి

దేశ సమైక్యత కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్ఏ సొంగ రోషన్ కుమార్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా చింతలపూడి పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివాస్ యూనిటీ ఫర్ రన్ కార్యక్రమాన్ని ఎం ఎల్ ఎ రోషన్ సిఐ క్రాంతి అధ్వర్యంలో చింతలపూడిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు దేశ సమైక్యత ,ఐక్యత కోసం కృషి చేయాలని,సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను కొనియాడారు. దేశ ఉప ప్రధానిగా,హెూం మంత్రిగా దేశానికి చేసిన సేవలు ఐక్యతకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

- వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ చర్యలు
- ఉప్పుటేరులో పడవ ప్రయాణం.. ఆక్రమణల తొలగింపు, శాశ్వత పరిష్కారాలపై ఆదేశాలు

# భీమవరం రూరల్‌లో కలెక్టర్ నాగరాణి పర్యటన

ప్రజా భూమి ప్రతినిధి-భీమవరం

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం రూరల్ మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలను శుక్రవారం పరిశీలించారు. గూట్లపాడు, కొత్తపూసలమ్మర్రు, డోంగపిండి, నాగిదిపాలెం, తొకతిప్ప గ్రామాల్లో నీరు నిలిచిన కారణాలు, ఉప్పుటేరు వెనుకనీటి ప్రభావం, ప్రజల ఇబ్బందులు పరిశీలించారు. వెంటనే ఉపశమన చర్యలు, భవిష్యత్తులో శాశ్వత పరిష్కారాల కోసం అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

**ఉప్పుటేరు స్లూయిస్ పరిశీలన - పడవలో ప్రయాణం**

కలెక్టర్ నాగరాణి ఉప్పుటేరు కాలువలో పడవలో గంట పాటు ప్రయాణించి, లక్ష్మీపురం సమీపంలోని బొండడా డ్రైన్ వద్ద స్లూయిస్‌ను పరిశీలించారు. వెంటనే స్లూయిస్ పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని నీటిపారుదల అధికారులకు ఆదేశించారు. అవసరమైన నిధులు వెంటనే విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ స్లూయిస్ సక్రమంగా పనిచేస్తే బొండడా, పరిసర ప్రాంతాల్లో నీటిమునిగే సమస్య తగ్గుతుందని చెప్పారు.

**ఆక్రమణల తొలగింపు, కాలువల పునరుద్ధరణపై దృష్టి**

గూట్లపాడు పరిసరాల్లోని కొతిమొగ్గ డ్రైన్ వద్ద నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్న ఆక్రమణలను స్థానికులు చూపించారు. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి, కాలువల అసలు వెడల్పు గుర్తించి ఆక్రమణలను తొలగించాలని తహసీల్దార్, నీటిపారుదల అధికారులకు ఆదేశించారు. "ఇతరులకు ఇబ్బంది కలిగించే ఆక్రమణలను సహించం" అని స్పష్టంగా తెలిపారు.



**ప్రజల సమస్యలు - తాగునీరు, విద్యుత్ సమస్యలపై చర్యలు**

కొత్తపూసలమ్మర్రు కాలనీలో ప్రజలు నీరు నిల్వ ఉండడం, తాగునీరు లేకపోవడం, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్న విషయాలను ప్రజలు వివరించారు. సర్పాల బెడద, స్లూయిస్ పనిచేయకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. కలెక్టర్ తక్షణ చర్యలు ప్రారంభించమని అధికారులకు ఆదేశించి, పరిస్థితి సాధారణం అయ్యే వరకు పునరావాస కేంద్రాన్ని కొనసాగించాలని ఆర్డీవోకు సూచించారు.

**పాఠశాలలు, గ్రామాల్లో స్థల పరిశీలన**

డోంగపిండి జెడ్పీ హైస్కూల్‌లో నీటి మట్టం, కాలువల పరిస్థితిని కలెక్టర్ పరిశీలించారు. తర్వాత నాగిదిపాలెం లాక్ వద్ద పునరుద్ధరణ పనులను పరిశీలించి, అత్యవసరంగా మరమ్మత్తులు చేయమని నీటిపారుదల అధికారులను ఆదేశించారు. నాగిదిపాలెం, రెడ్డిపాలెం, నాగేంద్రపురం గ్రామాల ప్రజలు తాగునీటి ట్యాంకులు నిర్మించాలని, అమృత సరోవర్ పథకంలో మైక్రో ఫిల్ట్రేషన్ పనులు పూర్తి చేయాలని కోరారు. కలెక్టర్ ఆ సమస్యను వారం రోజుల్లో పరిష్కరించాలని ఆర్వీడబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు.

**ఆరోగ్య, విద్యుత్, మౌలిక వసతులకు ప్రాధాన్యం**

గొల్లవారితిప్ప గ్రామంలో స్థానికులు ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, వైర్లు మార్చాలని కోరారు. కలెక్టర్ సంబంధిత శాఖలను వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తొకతిప్పలో తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండడాన్ని పరిశీలించి, శాశ్వత ఇంజనీరింగ్ పరిష్కారం సిద్ధం చేయమని నీటిపారుదల శాఖకు సూచించారు. ఈ పర్యటనలో ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ రవి రాంబాబు, నీటిపారుదల ఈఈలు యు. రమేష్, రుద్ర నరసింహ అప్పారావు, హౌసింగ్ ఏఈ వి. శశికుమార్, భీమవరం ఎంపీడీవో, డోంగపిండి సర్పంచ్ బొద్దు రేవతి, మాజీ సర్పంచ్ నాగిడి ముత్యాలరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ గొంతుక ఏఐటీయూసీ

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు డేగా ప్రభాకర్




**ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు**

కార్మికుల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక గొంతుక గా ఏఐటియుసి నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ పేర్కొన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఏఐటియుసి 106వ వ్యవస్థాపక దినోత్సవం వివిధ ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. 16వ డివిజన్ నందు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ యూనియన్ వద్ద అధ్యక్షులు తమ్మిశెట్టి రమణయ్య,ఏరియా కార్యాలయం వద్ద డేగా ప్రభాకర్ ఏఐటియుసి పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డేగా ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో కార్మిక సంఘాల నిర్మాణానికి దిశ నిర్దేశం చేసింది ఏఐటియుసి అన్నారు.దేశంలో ఏఐటీయూసీ ఆవిర్భవించి 105 సంవత్సరాలు పూర్తి చేసుకుని 106వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా కులాలకు మతాలకు అతీతంగా కార్మికులందరూ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నారని తెలిపారు.దేశంలో ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి ఆనాటికే దేశంలో స్వాతంత్ర్య ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న నేపథ్యంలో కార్మికులు 16 గంటల నుండి 18 గంటల పని, పనికి తగిన వేతనాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడుతూ వారందరినీ సంఘటితపరిచి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వామ్యం చేసిన గొప్ప కార్మిక సంఘం ఏఐటియుసి అని కొనియాడారు. మోతిలాల్ నెహ్రూ,లాలా లజపతిరాయ్, ఎస్.ఏ.డాంగే, శింగార్ వేల్ చెట్టియార్, వంటి జాతీయ నాయకత్వం కార్మికుల పక్షాన నిలబడి వారికి హక్కులు సాధించడం కోసం పోరాడుతూ,ఈ కార్మిక సంఘాలను ఏర్పాటు చేయడానికి పెద్ద ఎత్తున కృషి చేశారని తెలిపారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని తెలిపారు. కార్మికులను సంఘటితపరచి దేశంలో సంఘాలు ఎలా పెట్టుకోవాలో నేర్పిన సంఘం ఏఐటీయూసీ అని కొనియాడారు. ఆస్ఫూర్తితోనే దేశంలో అనేక సంఘాలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు.అనేక మంది నాయకుల రక్తతర్పణలతో, ప్రాణత్యాగాలతో దేశంలోని కార్మికులకు 44 చట్టాలను సాధించి పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క కలం పోటుతో కార్మిక హక్కులను హరిస్తూ నాలుగు కోడ్లుగా మార్చి,కార్మిక రంగానికి తీరని ద్రోహం చేస్తుంటే దానికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సహకరిస్తున్నారని విమర్శించారు. 106వ వ్యవస్థాపక దినోత్సవం నుండి ఇటువంటి కార్మిక ఉద్యోగ వ్యతిరేక చట్టాల పై పోరాడుతూ వ్యతిరేక చట్టాలపై పోరాడుతూ కార్మిక హక్కుల రక్షణ కోసం మరిన్ని ఉద్యమాలను చేయాలని పిలుపునిచ్చారు.సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో కార్మికులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి కార్మికుల రక్షణకు చట్టాలు చేయించడానికి 1920 అక్టోబర్ 31వ తేదీన ఎఐటియుసి ఏర్పడిందని తెలిపారు.ఆనాటి నుండి కార్మిక హక్కుల రక్షణ కోసం,వారికి అనేక చట్టాలను చేయించడం కోసం ఎఐటియుసి నిర్విరామంగా పోరాడిందని కొనియాడారు. ఏఐటియుసి ద్వారా కార్మికులందరినీ సమీకరించి వారిలో దేశభక్తిని రగులుకొల్పి దేశ స్వాతంత్ర్య పోరాటంలో వారిని భాగస్వామ్యం చేయడం ద్వారా ఈ దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని తెలిపారు. ఎఐటియుసి 106వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా చేసిన పోరాటాలను,ఉద్యమాలను మననం చేసుకుంటూ భవిష్యత్తు పోరాటాలు మరింత ఉధృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, కార్యవర్గ సభ్యులు మావూరి విజయ,కొండేటి బేబీ,బళ్ల కనకదుర్గారావు, ది ఏలూరు ఆటోమొబైల్ ఆల్ ట్రేడ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఉప్పులూరి కేశవరావు, కార్యదర్శి బొండాడ హరి నారాయణ మూర్తి,అబ్దుల్ ఆసిఫ్, మరకాల సందీప్,బండారు రమేష్, బోసెట్టి పవన్ కుమార్, మేకల శివకుమార్, మోరు చెన్నకేశవ,మోరు అమర్నాథ్, 16వ డివిజన్ నందు శాఖ కార్యదర్శి కొల్లూరి సుధా రాణి, ఉప్పులూరి లక్ష్మీ,జుజ్జువరపు సురేంద్ర, శేఖర్,ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ యూనియన్ సభ్యులు ఆదినారాయణ, శ్రీను,ఎర్రయ్య, వేముల వెంకటేష్, లక్ష్మణ, అబ్రహం, బక్కయ్య, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాభూమి ప్రతినిధి – జంగారెడ్డిగూడెం**

బసవతారకం రెండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న క్యాన్సర్ నిర్ధారణ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ ప్రతినిధులు కోరారు ఈ మేరకు లైన్స్ క్లబ్ ప్రతినిధులు అట్లూరు సురేష్ మద్దిపాటి నాగేశ్వరరావు దాసరి శేషు కుమార్ కొండపల్లి పండు లు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ నవంబర్ ఒకటవ తేదీన జంగారెడ్డిగూడెం లోని విద్యా వికాస్ కళాశాల ప్రాంగణంలో రెండవ తేదీన బుట్టాయిగూడెంలోని విద్యా రోహిణి పబ్లిక్ స్కూల్ ఆవరణలో మూడవ తేదీ కొయ్యలగూడెంలోని వివిఎన్ కళాశాల ప్రాంగణంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాలు జరుగుతాయి అన్నారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు అవసరమైన క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా చేస్తారన్నారు వైద్య పరీక్షలకు సంబంధించిన మిషనరీతో కూడిన ప్రత్యేక వాహనంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేపడతార న్నారు. ఈ అవకాశాన్ని ఆయా ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాములకు భిక్షా కార్యక్రమం



**ప్రజాభూమి ప్రతినిధి – దెందులూరు**

మండలంలోని పోతునూరు గ్రామంలోని శ్రీ గౌరీ శంకర కమిటీ హాల్లో శుక్రవారం అయ్యప్ప మాలదారులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అందరూ సుఖశాంతులతో ఉండేలా ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం దాత పిన్నంశెట్టి రవి దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు ,భక్తులకు భక్తి శ్రద్ధలతో భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. దాతలు స్వయంగా బిక్ష వడ్డించి స్వాముల ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గంగరాజు ,కొండ గురుస్వామి ,ప్రసాద్ గురుస్వామి, బిల్లా వీర్రాజు, బుద్ధ సాంబశివరావు, నున్న శివ భవాని స్వాములు తదితరులు ఉన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్ళాలి



**ప్రజాభూమి ప్రతినిధి – జీలుగుమిల్లి**

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి అన్నారు. జీలుగుమిల్లి మండలంలోని దర్భ గూడెం గ్రామంలో స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పరిష్కరించుకొని దర్భగూడెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే గారు ఎమ్మెస్ రాజు భగవద్గీత పై ఆయన చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరం. హిందువులందరినీ కించపరిచే విధంగా ఆయన మాట్లాడిన మాటలకు బిజెపి మండల కమిటీ తీవ్రంగా ఖండించింది . మంచి చేయాల్సిన పాలకులు ఈ విధంగా మాట్లాడటం సమంజసం కాదు అని ఆయనకు హితవు పలికారు . భగవద్గీత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెస్ రాజు తక్షణం ఆయన తిరుపతి దేవస్థానంలో బోర్డు మెంబర్ గా తొలగిపోవాలి. కనుక ఆయనను తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ నుంచి తక్షణం ఆయన తీసివేయాలని మండల కమిటీ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమానికి జిల్లా సీనియర్ నాయకులు చాట్రాతి లీలా ప్రసాద్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొండపల్లి దుర్గాప్రసాద్, మండల బిజెపి ఉపాధ్యక్షులు బి .ఎస్. వి. ప్రసాద్ రెడ్డి, మండల కార్యదర్శి పులగం సుబ్బారెడ్డి, ఊకా సూర్యచంద్రరావు, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, అలవాల కోటిరెడ్డి, సోమిరెడ్డి, కేతిరెడ్డి రాజకుమారి, పరెడ్డి దేవి, నాగలక్ష్మి మరియు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బ్రిటిష్ వారిని గడగడలాడించిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

- ప్రధానోపాధ్యాయుడు ఎల్. సత్యనారాయణ
- పోలవరం హైస్కూల్లో ఏకతా దివాస్ కార్యక్రమం



**ప్రజాభూమి ప్రతినిధి – పోలవరం**

స్వతంత్ర భారత ప్రథమ హోమ్ మినిస్టర్ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పోలవరం మండలం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎల్. సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం ఏకతా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశ ఏకతా కోసం చేసిన కృషిని స్మరించుకుంటూ ఆయన త్యాగాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు దేశ సమైక్యత, క్రమశిక్షణ , దేశభక్తి విలువలను తమ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. దేశ ఏకతాను కాపాడేందుకు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం హెచ్ఎం సత్యనారాయణ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో ఎన్నో త్యాగాలు చేసిన మహా నాయకులలో పటేల్ ఒకరిని అన్నారు. దేశ సమైక్యత కోసం ఆయన కృషి అపురూపమైన దని అన్నారు. బ్రిటిష్ వారిని గడగడలాడించి ఉక్కుమనిషిగా పేరు సంపాదించారన్నారు.. సర్దార్ పటేల్ నడిచిన బాటలో యువత అంతా నడిచి దేశ సమైక్యతను, సమగ్రతను,శాంతి సౌభాగ్యాలను కాపాడడంలో వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో యువత అంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె. లక్ష్మీకాంతం, నగేష్, సురేష్, శ్రీనివాస్, ప్రసాద్, కొండయ్య, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం కృషి

### మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దుర్గా పార్వతి



**ప్రజాభూమి ప్రతినిధి – చింతలపూడి**

రైతుల సంక్షేమమే లక్ష్యంగా చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్ఏ సొంగ రోషన్ కుమార్ అధ్వర్యంలో కృషి చేస్తాం అని చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన చీదరాల దుర్గ పార్వతి ,కార్యవర్గం అన్నారు. శుక్రవారం చింతలపూడి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఆమె ఎం ఎల్ ఎ రోషన్ కుమార్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఎ రోషన్ కుమార్ మాట్లాడుతూ రానున్న కాలంలో వ్యవసాయ మార్కెట్ ను అభివృద్ధి చేసి,రైతుల సంక్షేమమే కోసం పాటు పడాలని కోరారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ దుర్గా పార్వతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రైతులకు అందించే సంక్షేమ పథకాలు అందేలా కృషి చేసి, చింతలపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తాం అని అన్నారు.జన సేన మండల పార్టీ అధ్యక్షుడు చీదరాల మధుబాబు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్,జన సేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కె గోవిందరావు,నియోజవర్గ కన్వీనర్ మేక ఈశ్వరయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ గా నియమితులైన మారిశెట్టి వీర వెంకట సత్యనారాయణ తో పాటు మెంబర్ లు బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి షేక్ మెహరాజ్ పాషా ,సిబ్బంది సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు వీధి గంగా నమ్మ జాతరకుకు పందిరి రాట



**ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా**

ఏలూరు తూర్పు వీధిలో జరుగుతున్న శ్రీ గంగానమ్మ అమ్మవార్ల జాతర 2025 26 సందర్భంగా శుక్రవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో జరిగిన ముడుపు కట్టుట మరియు పందిరి రాటవేసే కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని శ్రీ గంగానమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర నిర్వాహక కమిటీ సభ్యులు, భక్తులు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ శతాబ్ద కాలం పైగా ఏలూరు పురప్రజల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న ఏలూరు తూర్పు వీధి శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర అంటే ఎంతో ప్రఖ్యాతి కలిగిన జాతర అని , తాను గతంలో జరిగిన 2018– 19 జాతరలో సైతం పాల్గొనడం జరిగిందని, ఈరోజు అమ్మ వారికి ముడుపుకట్టుట కార్యక్రమంలో జాతరను మొదలుపెట్టి జనవరి 26వ తేదీన అమ్మవారిని సాగనంపే వరకు కూడా జాతర ఘట్టాలను అత్యంత ఘనంగా నిర్వహించడానికి జాతర కమిటీ చర్యలు చేపట్టడం ఎంతో అభినందనీయమని , భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాతరను దిగ్విజయంగా నిర్వహించాలని ఆశిస్తున్నట్లు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

## జాబ్ మేళాల ద్వారా ఐటి రంగంలో అవకాశాలు



**ప్రజా భూమి ప్రతినిధి – అమలాపురం**

జాబ్ మేళాల ద్వారా ఐటీ రంగంలో అవకాశాలను అన్వేషించే యువతకు నిర్దేశిత సమయంలో తగిన ఉద్యోగ అవకాశాలు కల్పిం చడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ మహేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.వికాస ఆధ్వర్యంలో ఐటీ కంపెనీల సహకారంతో మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. నవంబర్ 4 వ తేదీ మంగళవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో గల వికాస కార్యా లయంలో మినీ జాబ్ మేళా నిర్వహించబడుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరపడి నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ అంచెలంచెలుగా పరిశ్రమలు సేవా రంగాల సమన్వయంతో ఉన్నతస్థానం పొందాలని ఆయన ఆకాంక్షించారు. టాటా ఎలక్ట్రానిక్స్ కంపనీకి సంబంధించి ఇంటర్వ్యూలు మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగును. కావున జిల్లాలోని 30 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన మహిళ అభ్యర్థులు మీ విద్యార్హతలు, బయోడేటాతో హాజరు కావాలని వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ ను సహాయకులు రవితేజలను సంప్రదించాలని తెలిపారు ఈ ముఖాముఖి ఇంటర్వ్యూలు వెంటనే ఎంపిక చేసిన అభ్యర్థులకు అదే వారంలో కంపెనీలో జాయినింగ్ పంపించడం జరుగుతుందన్నారు ఈ జాబ్ మేళాలో వివిధ ప్రముఖ ఐటీ కంపెనీలు పాల్గొనబోతున్నాయన్నారు. ఈ మేళా ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంపొం దించడమే కాకుండా, ఐటీ రంగంలో నైపుణ్యాల అభివృద్ధికి కూడా ప్రోత్సాహం లభిస్తుందన్నా రు.మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు వికాస కార్యాలయాన్ని కార్యాలయ పని వేళ్ళలో సంప్రదించవచ్చున్నారు.తగిన అర్హత కలిగిన అభ్యర్థులు నవంబర్ 4న తమ బయోడేటా విద్యా సర్టిఫికేట్లతో హాజరు కావాలని ఆయన ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఏఐటియుసి వేడుకలు



**ప్రజాభూమి ప్రతినిధి – కుక్కునూరు**

మండల కేంద్రమైన కుకునూరులో ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుక్కునూరు సీతారాం నగరంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కుకునూరు మండల కన్వీనర్ కొన్నే లక్ష్మయ్య సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వరక శ్యామల కూరాకుల బాబురావు రమణయ్య మహేష్ శ్రీను హుస్సేన్ రాములమ్మ గంగా తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నేత కామ్రేడ్ చింతకాయల బాబురావుకి నివాళులు



**ప్రజా భూమి ప్రతినిధి – పోలవరం**

కార్మికనేత సిపిఎం మాజీ రాష్ట్రకమిటీ సభ్యులు అప్ ల్యాండ్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ చింతకాయల బాబురావు అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోయ నాగంపాలెంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుడు చింతకాయల బాబురావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేసిన పోరాట యోధుడు చింతకాయల బాబురావు అని ఆయన కార్మిక లోకానికి ఆశాజ్యోతి అని కొనియాడారు. కార్మిక నేతగా సిపిఎం జిల్లా కార్యదర్శి గా అనేక పోరాటాలలో ముందుండి పోరాటం చేసారని ఆయన మరణం తీరని లోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు మడివి చలపతి రావు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు, బియ్యం పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి – రాజోలు**

రాజోలు నియోజకవర్గం నాలుగు మండలాలలో శాసన సభ్యులు దేవ వరప్రసాద్ చేతుల మీదుగా మొంథా తుఫాన్ బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు మరియు బియ్యం పంపిణీ చేశారు. రాజోలు మండలం నందు రాజోలు బాయ్స్ హైస్కూల్ నందు, సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెం తూఫాన్ షెల్టర్ భవనం నందు, మలికిపురం మండలం కేశనపల్లి తూఫాన్ షెల్టర్ భవనం నందు, మామిడికుదురు మండలం కరవాక తూఫాన్ షెల్టర్ భవనం నందు నిత్యవసర సరుకులు, బియ్యం అందచేశారు. అదేవిధముగా తూఫాన్ ఆశ్రయ భవనంలో ఆశ్రయం పొందిన మత్స్యకార కుటుంబాలకు 3000 చొప్పున నగదును అందించారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ మొంథా తుఫాన్ వలన ప్రజలు ఇబ్బంది పద్దారని మత్స్యకారుకు వేటకి వెళ్లకుండా ఇంటికే పరిమితం అయ్యారని ఈ సందర్భంగా వీరందరిని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆదుకొందని అన్నారు. ప్రభుత్వం ముందస్తు చర్యలు వలన చేపట్టడం వలన ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం పనితీరు బావుంది అని అన్నారు. అన్ని చోట్ల కరెంట్ సరఫరా వెంటనే పునరుద్ధరించాం అని విరిగిన స్థంబాలు, తెగిన వైర్లను స్థానంలో క్రొత్త వాటిని యుద్ధ ప్రాతిపదికన అమర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్ 15

శనివారం 1, నవంబర్ 2025


# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజా భూమిప్రతినిధి–అనంతపురము




సమాజంలోని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు సామాజిక బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డా. కృష్ణయ్య (రిటైర్డ్ ఐఏఎస్ అధికారి)తో కలిసి సర్క్యులర్ ఎకనామి, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) 2025-2030పై సిమెంటు ప్లాంట్లు స్టీల్ పరిశ్రమలు టైర్ పైరోలిసిస్ యూనిట్లో ప్లాస్టిక్ వేస్ట్ రీసైక్లింగ్ యూనిట్ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్ లు వివిధ ప్రాంతాల నుండి పలువురు పరిశ్రమల యజమాన్య ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి శాఖ,డి ఆర్ డి ఏ, పరిశ్రమల శాఖ, మెప్మా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పారిశ్రామిక వాడలను రీసైక్లింగ్ చేయడానికి అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. భావితరాలకు పచ్చని వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని కొనసాగించాలని కోరారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కూడావాతావరణ కాలుష్యం ప్రాధాన్యత గురించి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. సమాజంలో కాలుష్య నియంత్రణకు ప్రజలు చైతన్యవంతులు కావలసిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర, జిల్లా స్థాయిలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. చెత్త వ్యవసాయ, రబ్బరు, ఔషధ వ్యర్ధాల వలన పర్యావరణ కాలుష్యానికి ప్రధానంగా ఆటంకాలు ఎదురవుతున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో గ్రైనేట్ వ్యర్థాలను రీసైకిల్ చేసి విలువ ఆధారిత ఆదాయ వనరులుగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో ఉత్పత్తి చేసే మొత్తం ఘన వ్యర్థాలను సిమెంట్ బట్టీ లలోని వ్యర్థాలను కోప్రాసెసింగ్ ద్వారా రీసైకిల్ చేయడమే ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ విధానం అమలు కోసం రాష్ట్ర, జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలో ఏర్పాటు అవుతున్నట్లు తెలిపారు. అనంతపురం పట్టణంలో ప్లాస్టిక్ రహిత విభాగాలను చేర్చడం, జిల్లాలో ఒకేసారి వాడి పడేసిన ప్లాస్టిక్ నిషేధాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. తాడిపత్రి ప్రాంతంలో ఉన్న గ్రానైట్, స్లాబ్ కటింగ్, పాలిషింగ్ వ్యర్థాలను రసాయన లక్షణాలను విశ్లేషించిన తర్వాత సిమెంట్ ప్లాంట్లలో ముడి పదార్ధంగా ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ కృష్ణయ్య మాట్లా డుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో దూర దృష్టితో తెచ్చిన ఈ పర్యావరణ పరిరక్షణ విధానం ద్వారా భవిష్యత్తు రోజుల్లో ఎంతో మేలు జరగనున్నదని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా సర్క్యులర్ ఎకనామి వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ ని క్రమ పద్ధతిలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో కూడా ఈ కార్యక్రమాన్ని సమర్థవం తంగా అమలు చేయాలని కోరారు. డిఆర్డిఏ ఉద్యానవన శాఖ స్వచ్ఛంద సంస్థల మద్దతుతో వ్యర్థాల నిర్వహణలో ఉపాధి కల్పన కోసం పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పరిశ్రమల శాఖ ద్వారా రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలు పర్యావరణ పరిరక్షణ ప్రక్రియలో ప్రధాన భూమిక వహిస్తున్నట్లు కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ తెలిపారు. ఉపాధి కల్పన వ్యర్థాల నిర్వహణ రీసైక్లింగ్ కోసం స్వచ్ఛంద సంస్థలు సహకారాలు అందించాలన్నారు. మంత్రులు, చైర్మన్లు, పరిశ్రమల శాఖ అధికా రులు జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి కమిటీలలో సభ్యులుగా ఉంటారని, అలాగే పెట్టుబడి అవ కాశాలను గుర్తించడానికి సిఎస్ఆర్, పి 4 .0 సూత్రాల ఫ్రేమ్ వర్క్ లను అమలు చేయడానికి సమన్వయం జరుగుతోందని తెలిపారు. దేశంలో సర్క్యులర్ ఎకనామిక్ కాన్సె ప్టను తీసుకొచ్చిన మొదటి రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ కావడం విశేషం అన్నారు. రాష్ట్ర ప్రభు త్వం జారీ చేసిన జీవో నెంబర్ 149 ప్రకారం వ్యర్థాల పునర్వినియోగం అమలయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపా రు. అనంతరం సింగల్ యూస్డ్ ప్లాస్టిక్ విని యోగంపై ఉక్కు పాదం మోపాలని సూచిం చారు. ఈ సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకుముం దు మినీ కాన్ఫరెన్స్ హాల్ వివిధ పరిశ్రమల యాజమాన్యాలతో పలు అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ కార్యక్రమంలో కాలు ష్య నియంత్రణ మండలి కిషోర్ రెడ్డి, ఏఈ కృష్ణా రెడ్డి, డిఆర్డిఏ పిడి శైలజ, జిల్లా పరిశ్రమ ల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 393 అంబాసిడర్ తో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న సీఎం సీబీఎన్



ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను మూడు దశాబ్దాల క్రితం ఉపయోగించిన అంబాసిడర్ కారును పరిశీలించి, ఆ కారుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 393 నెంబరుతో ఉండే ఈ అంబాసిడర్ కారు చంద్రబాబు నాయుడు సొంత వాహనం. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా 393 నెంబర్ ఉన్న అంబాసిడర్ కాన్వాయిలో ముఖ్యమంత్రి రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించేవారు. 393 అంబాసిడర్ అంటేనే సీబీఎన్ బ్రాండ్ కార్ అనేలా ఈ కారు గుర్తింపు పొందింది. ప్రస్తుతం నాలుగోసారి సీఎంగా ఉన్న చంద్రబాబు నాయుడు... భద్రతా పరంగా ఆధునిక వాహనాలు వినియోగిస్తున్నా... తన సొంత కారు అయిన నాటి అంబాసిడర్‌ను మాత్రం అపురూపంగానే చూసుకుంటున్నారు. ఇప్పటి వరకు హైదరాబాదులో ఉన్న ఈ కారును అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇకపై ఉంచనున్నారు. పార్టీ కార్యాలయానికి వచ్చి... తిరిగి వెళ్తున్న సమయంలో ఆనాడు తాను వాడిన అంబాసిడర్ కారును చంద్రబాబు పరిశీలించి... ఆ కారులో తన ప్రయాణ స్మృతులను గుర్తు చేసుకున్నారు.

## పోలీసు అమరవీరులకు జోహార్లు

- పోలీసుల అమరవీరుల వారోత్సవాల ముగింపు రోజున భారీగా కొవ్వొత్తుల ర్యాలీ
- జిల్లా ఎస్పీ ఆదేశాలతో అమర వీరులకు ఘనంగా నివాళు లర్పించిన జిల్లా పోలీసు యంత్రాంగం



ప్రజా భూమిప్రతినిధి–అనంతపురము

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తుల ప్రదర్శనతో జిల్లా పోలీసు యంత్రాంగం ఘనంగా నివాళులర్పించింది. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు మేరకు... పోలీసు అమరవీరుల సంస్మరణ ఉత్సవాలలో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది శుక్రవారం రాత్రి నగరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక క్లాక్ టవర్ వద్ద ప్రారంభమైన ర్యాలీ సుభాష్ రోడ్డు, గిల్డ్ ఆఫ్ సర్వీస్ రోడ్డు మీదుగా జిల్లా పోలీసు కార్యాలయం చేరుకుంది. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పోలీసు అమర వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా మాట్లాడుతూ, రాష్ట్ర డిజిపి, రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన మా పోలీస్ అమరవీరులకు నివాళులర్పించామన్నారు. అక్టోబర్ 21వ తేది నుంచి జిల్లాలో అమర వీరుల స్మారకోత్సవాలు విజయవంతంగా నిర్వహించామన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఓపెన్ హౌస్, రక్తదాన శిబిరాలు, వ్యాస రచన పోటీలు, ఉచిత వైద్య శిబిరాలు, తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వ రరెడ్డి, సి.ఐలు ధరణీ కిశోర్, క్రాంతికుమార్, వెంకటేశ్వర్లు, రాజేంద్రనాథ్ యాదవ్, శ్రీకాంత్, జగదీష్, దేవానంద్, శేఖర్, ఆర్ ఐ పవన్ కుమార్, పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్ ఎస్ ఐ జాఫర్, సిబ్బంది మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో మహా కలశ ప్రతిష్ట

### పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజా భూమిప్రతినిధి–అనంతపురము





అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం మహా కలశ ప్రతిష్ట కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, స్థానిక ఎమ్మెల్యే గుమ్మలూరు జయరాంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎంపీని సత్కరించి, ప్రత్యేక పూజ చేసి ఆశీర్వచనాలు అందజేశారు. శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ఆశీర్వాదాలతో ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు ఎంపీ తెలిపారు.భారత దేశంలో ప్రముఖ ఆంజనేయస్వామి పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం ఆవరణలో ఈ రోజు కనివిని ఎరుగని రీతిలో వేలాది మంది భక్తుల మధ్య మహా కలశ స్థాపన కార్యక్రమం నిర్వహించడం ఆనందదాయకమని, ఇందులో తాను పాల్గొనడం తన పూర్వ జన్మ సుకృతమని అన్నారు. గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, ఆలయం నూతన ఈ.ఓ., అందరిని కలుపుకొని ఈ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా మహా కలశ స్థాపన నిర్వహించడం శుభసూచకమని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.మనమందరం కూడా భారతీయ సంస్కృతి – సంప్రదాయాలను కాపాడుకోవాలని ఎంపీ ఆకాంక్షించారు. భవిష్యత్తు తరాల వారికి దేవస్థానాల అభివృద్ధి చేసి దర్శన భాగ్యం కల్పించాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేమకల్లులోని ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం రూ.3 కోట్లను కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. తాను ముఖ్యమంత్రితో మాట్లాడి ఈ నెట్టికంటి ఆలయానికి కూడా నిధులు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. చాలామంది దాతలు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా ఆలయ అభివృద్ధికి తోడ్పడుతున్నారని అభినందించారు. ఈ ఆలయ ప్రాంగణాన్ని అత్యంత అందంగా, వైభవంగా తీర్చిదిద్దుతూ అన్ని రహదారులను విస్తరించడం హర్షనీయమన్నారు. శాసన సభ్యులతో చర్చించి ఈ ఆలయాన్ని మరింతగా ఎలా అభివృద్ధి చేయాలో ఆలోచించి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

## ప్రజాసేవ, సామాజిక ప్రభావంలో నారా భువనేశ్వరి కృషికి గుర్తింపు

- ప్రతిష్టాత్మక సంస్థ ఐఓడీ నుంచి డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డు
- కార్పోరేట్ రంగంలోనూ దార్శనిక నాయకత్వానికి గోల్డెన్ పీకాక్ అవార్డు
- లండన్‌లో ఈ రెండు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకోనున్న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ భువనేశ్వరి

ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ప్రజాసేవ–సామాజిక ప్రభావం అంశంలో చేసిన కృషికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందారు. భారత్‌లోని ప్రముఖ సంస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ ఆమెను డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డుకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది. ప్రజా సేవ, సామాజిక ప్రభావం, నాయకత్వం వంటి అంశాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులకు ప్రతీ ఏటా ఈ అవార్డులకు ఐఓడీ ఎంపిక చేస్తుంది. 2025 ఏడాదికి గానూ డిస్టింగ్విష్డ్ ఫెలోగా ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా ఉన్న నారా భువనేశ్వరిని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును ఇవ్వాలని నిర్ణయించింది. నవంబర్ 4 తేదీన లండన్‌లో జరిగే గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్ లో నారా భువనేశ్వరి ఈ అవార్డును స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపార, సామాజిక, పరిపాలనా రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొననున్నారు. ఇంతకు ముందు ఈ ప్రతిష్టాత్మక అవార్డును భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కో–చైర్మన్ గోపీచంద్ హిందూజా, ఆదిత్య బిర్లా గ్రూప్ కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ చైర్‌పర్సన్ రాజశ్రీ బిర్లా వంటి ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తులు అందుకున్నారు. ఈ అవార్డుతో అలాంటి విశిష్ట వ్యక్తుల జాబితాలో ఇప్పుడు నారా భువనేశ్వరి చేరనున్నారు. ప్రస్తుతం ఆమె నేతృత్వం వహిస్తున్న ఎన్టీఆర్ ట్రస్టు, విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, విపత్తు సహాయం లాంటి అంశాల్లో సేవ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రజలకు సేవలందిస్తోంది. ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు, ఎన్టీఆర్ విద్యార్థి సహాయ పథకాలు, విపత్తు నిర్వహణ సేవలు, మహిళల ఆర్థిక స్వావలంబన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందాయి. ప్రత్యేకించి తలసేమి యారోగులకు ఉచితంగా బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్స్ నిర్వహించటంతో పాటు దీనిపై పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా సమాజానికి చేరువైన సీఎం సతీమణి నారా భువనేశ్వరి ప్రజాసేవా నాయకురాలిగా పేరు తెచ్చుకున్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల యందు డా. ఎన్టీఆర్ వైద్య సేవలు యధాతధం

– డా.పి.ప్రియాంక

ప్రజా భూమిప్రతినిధి–రాజమహేంద్రవరం




గత కొన్ని రోజులుగా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించిన సమ్మె ప్రభుత్వం తో చర్చలు సఫలమవడంతో, శనివారం నుండి డా. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద అన్ని వైద్య సేవలు ప్రైవేట్ ఆసుపత్రుల యందు యథావిధిగా కొనసాగుతున్నాయని ఎన్టీఆర్ వైద్య సేవా జిల్లా సమన్వయాధికారి పి. ప్రియాంక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి, ఉచిత వైద్య సేవలను యథావిధిగా పొందగలరనీ పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 45 ప్రైవేట్ ఆసుపత్రులు డా. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఉచిత వైద్య సేవలను అందిస్తున్నాయనీ వెల్లడించారు.ప్రజలు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా, తమకు సమీపంలోని గుర్తింపు పొందిన ఆసుపత్రులను సంప్రదించి ఉచిత చికిత్స పొందగలరు. మరిన్ని వివరాలకు సంబంధిత ఆసుపత్రులలోని వైద్యమిత్ర సిబ్బందిని సంప్రదించగలరనీ తెలియ చేశారు.

## మాల గట్టు సమీపంలో చిరుత పిల్ల సంచారం

–గొర్రెల మందు పైకి దాడికి యత్నం

ప్రజా భూమిప్రతినిధి–కామవరపుకోట



రామవరపుకోట ,బొర్రంపాలెం వీరభద్రారం మధ్యన గల మాల గట్టు సమీపంలో గొర్రెలు పైకి పులిని పోలిన జంతువు ప్రయత్నం చేసింది. దీంతో పక్కనే ఉన్న గొర్రెలు కాపరి గొర్రెను పక్కకు తోలికి వెళ్ళడానికి ప్రయత్నం చేశాడు. అతను వద్ద ఉన్న సెల్ కెమెరాతో క్లిక్ మెంట్ ఇచ్చాడు. ఈ ఈ విషయం ధావాలైన వ్యాపించడంతో చుట్టుపక్కల ప్రాంతాల రైతులు, పశువుల కాపరులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని మండల స్థాయి అధికారులకు, ఫారెస్ట్ అధికారులకు తెలిపారు.

## వృత్తి ధర్మాన్ని అనుసరించిన సోమశేఖరరావు ఆదర్శనీయులు



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా, కోనసీమ డి ఐ ఈ ఓ గా రెండు పదవులు నిర్వహించి , వృత్తికి అంకితమై పదవీ విరమణ చేస్తున్న వనము సోమశేఖరరావు ఉపాధ్యాయ గురు ధర్మాన్ని కాపాడడంలో ఆదర్శనీయులని పలువురు వక్తలు కొనియాడాలు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఏ.వీరన్న మాస్టారు అధ్యక్షతన ప్రిన్సిపల్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వనుము సోమశేఖర రావు శ్రీలక్ష్మి సత్య మురళి దేవి దంపతులను ఘనంగా సత్కరించారు .ఈ సందర్భంగా పూలమాలలతోనూ శాలువాలతోను ఘన సత్కారచేసి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ జగదీశ్వరరావు పాకా చంద్రరావు మండపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రస్తుత ప్రిన్సిపాల్ అప్పలరాజు సోమ శేఖర రావు ,కుటుంబ సభ్యులు రాజు ,గాయత్రి నాగ సత్యనారాయణ ,కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కల్పన సుబ్బారావు సునీత్ సునీత లలిత జ్యోతి శ్రీదేవి అసేన్ వెంకటేష్, ఎం శ్రీనివాస్ ,వెంకటరెడ్డి సాయి మాస్టారు, అనుపమ , దిలీప్ కుమార్, రోషిణి ,కృష్ణమూర్తి గణేశ్వరి ,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీకి ఘన నివాళులు అర్పించిన తలపా దామోదరం రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

భారతరత్న భారతదేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు. శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ..అతి చిన్న వయసులోనే భారతదేశ తొలి మహిళా ప్రధానిగా భారతరత్న పొందిన తొలి మహిళగా భారత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినటువంటి ముఖ్యనేత దేశంలో పేదరిక నిర్మూలన కొరకు 20 సూత్రాల పథకం అమలు చేసిన ఏకైక వ్యక్తి బ్యాంకులను జాతీయ చేసి దేశ ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టిన గొప్ప నాయకురాలు, దేశంలోని ఆనాడు ఉన్నటువంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం కనుగొన్న ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండలం యువజన అధ్యక్షులు నవీన్, నాగరాజు, మహేష్, అరుణ్, సారధి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న భౌతిక కాయానికి ఎంపీ అంబికా నారాయణ తనయుడి నివాళి

అనంతపురము



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ సభ్యుడు, నార్పల మండలం గూగూడు గ్రామానికి చెందిన ఆర్.రాజన్న భౌతికకాయానికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కుమారుడు అంబికా వీక్షిత్ నివాళులర్పించారు.రోడ్డు ప్రమాదంలో ఆర్.రాజన్న మరణించగా, ఆయన భౌతికదేహాన్ని శుక్రవారం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలిం చారు. అక్కడికి చేరుకున్న అంబికా వీక్షిత్, మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలిపారు. మార్చురీలో ఉన్న రాజన్న భౌతికకాయాన్ని సందర్శించి వివరాలు ఆరా తీశారు.

## తెలుగుదేశం పార్టీ ఆఫీసులో కార్యకర్తే అధినేత కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వర్మ



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో రాజుగారు కోటలో తెలుగుదేశం పార్టీ ఆఫీసులో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ కార్యకర్తే అధినేత కార్యక్రమానికి పార్టీ కార్యకర్తల నుండి అర్జీలు తీసుకోవడం వ జరిగింది. పిఠాపురం టౌన్, పిఠాపురం మండలం కుమాపురం గ్రామం నుండి తమ సమస్యలను పరిష్కారం చేయమని కోరారు. వర్మ మాట్లాడుతూ పిఠాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రతి శుక్రవారం కార్యకర్తే అధినేత కార్యక్రమం జాతీయ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు నిర్వహించడం జరుగుతుంది. పిఠాపురం పాడ కమిషనర్ వారికీ సంభందిత అధికారులకు పంపించి చర్యలు తీసుకుని, సమస్య పరిష్కారంచవలసిందిగా కోరడం జరిగింది అని, సమస్య పరిష్కారం వివరములు మాకు తెలియపరిచవలసిందిగా కోరడం జరిగింది అని అన్నారు. చోరగాటి బాల త్రిపుర సుందరి పిఠాపురం టౌన్ వంగలవారి వీధికి చెందినా అను వారు 2022లో భర్త మరణించడం జరిగిందనీ అప్పటి నుండి వితంతు పెన్షన్ రావడం లేదని తెలియజేసారు. కుమారపురం గ్రామం నుండి నాళం రాఘవ రావు, వయస్సు 79, పెన్సన్ కోసం అర్జి కోరారు. కుమాపురం గ్రామం తానారి లక్ష్మి, కోలుని కుమారి అను వారికీ జగన్ పాలనలో ఇండ్ల పట్టాలు ఇచ్చారు కానీ, ఇండ్ల స్థలం ఎక్కడ ఉందో చూపించలేదని, ఈ ఇరువురు కూడా స్థలం చూపించమని కోరడం జరిగింది. పై తెలిపిన సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తామని వర్మ కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ బొజ్జా సతీష్, టెంపుల్ చైర్మన్ కొండేపూడి ప్రకాష్, మడికి ప్రసాద్, నెక్కల సత్యనారాయణ, గుండా అప్పారావు, అద్దూరి శ్రీను గుత్తుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో ఆర్ఆర్ బీహెచ్ఆర్ జూనియర్ కాలేజీ లో శుక్రవారం ఘనంగా భారతదేశపు ఉక్కు మనిషిగాసమైక్యతా శిల్పిగా గౌరవించబడిన స్వతంత్ర భారత ప్రధమ హోమ్ మినిస్టర్ శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పిఠాపురం ఆర్ఆర్బి హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీ వి కేశవరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమాల్లో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి కేశవరావు మాట్లాడుతూ భారతదేశాన్ని నిర్మించిన మహా నాయకులలో శ్రీ పటేల్ ఒకరిని దేశ సమైక్యత కోసం ఆయన కృషి అపురూపమైనదని అందువలననే జాతి యావత్తు ఆయనను ఉక్కుమనిషిగా స్లాగించిందని తెలిపారు. భారతదేశ విభజన సమయంలో ఎంతో క్లిష్టమైన పరిస్థితిలలో దేశ సమైక్యత కోసం బ్రిటిష్ పాలకుల కుయుక్తులతో దేశాన్ని ముక్కలు కాకుండా ఆయన ఏకం చేశారు. ఆధునిక భారతదేశ నిర్మాణంలో గాంధీ నెహ్రూలతో పాటు ఆయన కృషి మరువలేనిది. సర్దార్ వల్లభాయ్ పటేల్ తక్షణమే కేంద్ర సైనిక దళాలను మన రాష్ట్రానికి పంపించి రజాకారులను అణిచివేసి శాంతియుతమైన సుస్థిర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడంలో ఆయన చేసిన సేవ మరువలేనిది. ప్రతి ఆంధ్రుడు ఈ విషయంలో ఆయనకు రుణపడి ఉంటారు. సర్దార్ పటేల్ నడిచిన బాటలో యువత అంతా నడిచి దేశ సమైక్యతను, సమగ్రతను, శాంతి సౌభాగ్యాలను కాపాడడంలో వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో యువత అంతా ముందుకు రావాలని ప్రిన్సిపాల్ కేశవరావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పి ఓలు డి కాశీ విశ్వనాథం, శోభన్ బాబు, కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ ఈజె డేనియల్, డాక్టర్ శారద, ఫిజిక్స్ లెక్చరర్ లక్ష్మీనారాయణ, సివిక్స్ లెక్చరర్ నాగేశ్వరరావు రెడ్డి, కళాశాల ఏజీఎంసి షేక్ హుస్సేన్ మోయుద్దిన్, కళాశాల ఆఫీస్ హెడ్ పల్లా సురేష్ కుమార్ మరియు ఇతర అధ్యాపక అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

## అన్నవరం బ్రిడ్జి లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.

అన్నవరం బ్రిడ్జి వర్షాలకు కొట్టుకుపోవడం వల్ల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టి ప్రజల కష్టాలను తీర్చాలని శుక్రవారం చింతూరు వద్ద ఐటీడీఏ పీవో శుభం లోకవాలకు టిడిపి నాయకులు వినతి పత్రాన్ని అందించారు. అన్నవరం బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని బ్రిడ్జి లేకపోవడం వల్ల వృద్ధులు వికలాంగులు విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని, బ్రిడ్జికి అవతల చాలా గ్రామాలు ఉన్నాయని బాలింతలు గర్భవతులు 108 మరియు 104 వాహనాలు వెళ్లే సౌకర్యం లేక నాన్న అవస్థలు పడుతున్నారని, అలాగే విద్యార్థులు, ఉద్యోగస్తులు, వ్యవసాయం చేసే రైతులు ప్రతిరోజు చాలా అగచాట్లు పడుతున్నారని పిఓ కి వివరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ పురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, కూనవరం మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు, కూనవరం మాజీ ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నా రావు, నీయోజక వర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, తెలుగు మహిళ అధ్యక్షురాలు అకోజు భాగ్య లక్ష్మి, బోదేబోయిన సురేష్ రావు, బూత్ కన్వీనర్ ఆకోజు రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి దర్పణం ప్రజాదర్బార్

**44దఫాలుగా ప్రజాదర్బార్ నిర్వహణ - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**



ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి

కొత్తపేట - ప్రజలే నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవడానికి అవకాశం కల్పిస్తున్న ప్రజాదర్బార్ నిజమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి పిర్యాదులు, వినతులను స్వీకరించారు. మొత్తం 99 వినతులు ప్రజల నుంచి అందగా పలు సమస్యలను అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, పాలూరి సత్యానందం, కొప్పిశెట్టి ప్రసాద్, కొనాల అంబేద్కర్, జక్కంపూడి బాలాజీ, పడాల బుల్లి కొండారెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఠాపురం శివారు టోల్ ప్లాజా ఏలేరు గొర్రిఖండి కాలువ పడిన గండ్లులను రైతులతో కలిసి పరిశీలించిన వర్మ



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో శివారా గోరిగడ్డి కాలువ పడిన గండ్లను రైతులతో పరిశీలించి మాజీ ఎమ్మెల్యే ఎస్ వీ ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం వలన పిఠాపురం మండలం జములపల్లి, గోకివాడ మాధాపురం, గొల్లప్రోలు వద్ద పిడిందొడ్డి గండ్లు మరియు యు.కొత్తపల్లి మండలం రమణక్కపేట వద్ద చిన్న గండ్లు పడ్డాయని, అల్లూరి సీతారామరాజు జిల్లా వద్ద వరద నీరు ఇంఫ్లో ఎక్కువగా ఉంది అని, ఇప్పటికి అవుట్ ఫ్లో 10 వేలకు వచ్చింది అని, అవుట్ ఫ్లో పెంచడం వలన, ఏలేరు ప్రాజెక్ట్ నుండి 8500 క్యుసెక్కులు నీరు నిన్న హెచ్చు తగ్గులు చూసి దిగువకు విడుదల చేసారని, అందులో 3వేలు పెద్దాపురం కంటి కాలువ, దెబ్బ కాలువకు మళ్ళించడం జరిగింది. ఈ నాలుగు రోజుల్లోనే రైతులు అంతా దెబ్బతిన్నారని, పంటకు అయితే నీరు పంచుకుంటూన్నారు, వరదలు వస్తే పంచుకోవడం లేదని చెప్పి జిల్లా కలెక్టర్ దృష్టిలో పెట్టడం జరిగిందని, ఇరిగేషన్ అధికారులు కలెక్టర్ సూచనలు మేరకు పెద్దాపురం మళ్ళించడం వలన ఈ రోజు మునగకుండా ఉంది.



నిన్న వచ్చిన ఏ ఎస్ ఆర్ జిల్లాలో ఇన్ఫ్లో పెరగడం వలన అటు, ఇటు రెండు వైపులు పెంచారు కాబట్టి, కొన్ని చోట్ల బలహీనంగా ఉన్న వద్ద గండ్లు పడ్డాయని,, అందులో పిడిందొడ్డి ఒకటని, త్వరలోనే బాగు చేస్తారని తెలిపారు. గతంలో గౌరవ నారా చంద్రబాబు నాయుడు పిఠాపురానికి పంటలు పండదానికి పురుషోత్తపట్నం ఇచ్చారని, ముంపుకు గురి కాకుండా ఉండుటకు ఏలేరు ఆధునీకరణ ఫేస్ -1, 2 ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఏలేరు ఫేస్-1 80శాతం పనులు పూర్తీ చేసామని, ఏలేరు వరద నీరు నేరుగా సముద్రంలోకి వెళ్ళుటకు డ్రైన్ కోసం ఏలేరు ఫేస్ -2 శంకుస్థాపన చేసి రమణక్కపేటలో పనులు మొదలు పెట్టిన తర్వాత ప్రభుత్వం మారడంతో అప్పటి ఉన్న ప్రజా ప్రతినిధులు ఎంపీ, ఎమ్మెల్యే, ఇద్దరూ కూడా జగన్ రెడ్డికి ఒక లేఖ ద్వారా అవసరం లేదని చెప్పి కెన్సల్ చేయమని పెట్టడం జరిగంది. రైతాంగాని పాడు చేసి, మోసం చేసి, అన్యాయం చేసింది వైసిపి నే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మడికి ప్రసాద్, మూర్తి మరియు రైతులు పాల్గొన్నారు.

## తుఫానులో నష్టపోయిన బాధితులకు కుటుంబాలకు కూరగాయలు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ పిఠాపురం పట్టణం స్థానిక జగ్గయ్య చెరువు కాలనీలో జనసేన నాయకులు జిలకర గోవిందు నిరాశ్రయులైన పేదలకు కూరగాయలు పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నియోజకవర్గం లో జనసేన నాయకులుగా పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఆయన చేసిన సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కాలేకపోయినా జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ఆదేశాలతో మొంథా తుఫాన్ కారణంగా నిరాశ్రయులైనరెండు వందల కుటుంబాలకు కూరగాయలు పాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి నాగేశ్వరరావు, గుండు బోయిన సూరిబాబు, మైనవరపు ఈశ్వరరావు, నాగేశ్వరరావు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మహిళా అయినా రాత్రులు పగలు కష్టకాలంలో నియోజకవర్గం అంతా తిరిగి సేవలందించడం అభినందినీయం....

**నియోజకవర్గ ఉన్నతాధికారులు ప్రశంసలు...**

**మొంథా తుఫాన్లో రాత్రింబవళ్లు పనిచేసిన ప్రభుత్వ అధికారులు ఘనంగా సత్కరించిన ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే సత్య ప్రభ ఆధ్వర్యంలో నియోజకవర్గ అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గంలో చోటుచేసుకున్న నష్టాలపై కష్టాల పై నియోజకవర్గం లోని నాల్గు మండలలోని వివిధ శాఖల అధికారులు వివరమైన నివేదికలను ఎమ్మెల్యేకు సమర్పించారు.

తుఫాన్ ప్రభావంతో పత్తిపాడు నియోజకవర్గం లోని అనేక గ్రామాల్లో ఇళ్లు పాక్షికంగా, కొన్నిచోట్ల పూర్తిగా ధ్వంసమయ్యాయని తెలిపారు. వందల ఎకరాలలో వరి, ప్రత్తి వంటి ఆహార, వాణిజ్య పంటలు ,అరటి, బొప్పాయి, జీడిమామిడి వంటి ఉద్యాన పంటలు, కూరగాయ పంటలు కూడా ఈదురుగాలులు, వర్షాల కారణంగా దెబ్బతిన్నయన్నారు. ఎమ్మెల్యే సత్య ప్రభ ఇప్పటికే వివిధ గ్రామాలలో పడిపోయిన ఇళ్లు, నీట మునిగిన పంటలు, ఏలేరు జలాశయం వద్ద వచ్చిన వరదనీరు, విద్యుత్ సమస్యలు వంటి అంశాలను ప్రత్యక్షంగా ఆమె పరిశీలించారు. ఈ క్రమంలో అర్ధరాత్రి వరకూ పనిచేస్తూ తుఫాన్ బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా ఎమ్మెల్యే సత్య ప్రభ చర్యలు తీసుకున్నారని సమీక్షా సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు మాట్లాడుతూ, మహిళా ఎమ్మెల్యే అయినప్పటికీ వరుపుల సత్య ప్రభ అత్యంత సమర్థవంతంగా, కష్ట కాలంలో ప్రజల కోసం శ్రమించిన తీరు అభినందనీయమని ఆమెని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ, తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబం, ప్రతి రైతు వరకు ప్రభుత్వ సహాయం చేరేలా చూడాలని, అధికారులు మరింత సమగ్రంగా నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు. అలాగే కష్ట కాలంలో అద్భుతంగా పనిచేసిన నియోజకవర్గ ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులను ఎమ్మెల్యే అభినందించి, ఏలేశ్వరం మండలానికి చెందిన ఎంపీడీవో రవి వర్మ కి అలాగే ఎలక్ట్రి కల్ సబ్ స్టేషన్ ఏఈ గా పనిచేస్తున్న సూర్యనారాయణలకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

## ఘనంగా ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ...

**మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కు వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్య పోరాటాలు నిర్వహించాలని కార్మికుల లోకానికి పిలుపు...**

**జిల్లా ఎఐటియుసి కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్**




ప్రజాభూమి ప్రతినిధి,రాజాం:

దేశ స్వాతంత్ర పోరాటంలో కార్మిక వర్గాన్ని చైతన్యం చేసి అగ్ర భాగాన నిలబడి బ్రిటిష్ వారిని తరిమికొట్టడంలో కీలక పోరాట భూమిక పోషించిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని. ఏఐటియుసి 1920 అక్టోబర్ 31న ఏర్పడిందని ఇప్పుడు 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటుందని శుక్రవారం పాత బస్టాండ్ ఆవరణంలో మోటార్స్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద లో జెండా ఆవిష్కరణ ను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలలో భాగంగా బ్రిటిష్ కాలంలో కార్మికుల చేత రోజుకు సుమారు 15 గంటలు పని చేయించుకుని వారి శ్రమను దోచుకున్న బ్రిటిష్ వారి విధానాలను అవలంబిస్తూ కార్మికుల శ్రమని కార్పొరేట్ శక్తులకు ధారాధత్వం చేయడానికి తీసుకున్న నిర్ణయానికి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వత్తాసు పలకడం కార్మిక వర్గం మోసగించడమేనని దౌర్భాగ్యమని అన్నారు. ఎనిమిది గంటల పని దినాలానే కొనసాగించాలని నేను యెడల ఏఐటీయూసీ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కనకరాజు, తౌడు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## నరసింహమూర్తిని పరామర్శించిన కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్



ప్రజాభూమి ప్రతినిధి ఉప్పలగుప్తం

అమలాపురం నియోజకవర్గ ఉప్పలగుప్తం మండలం, కిత్తనచెరువు లోకాలికి మరియు చేతి సర్జరీ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న మట్టా నరసింహ మూర్తి ని కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు దేవరపల్లి నాని ,రాయుడు కేశవ మూర్తి ,చిల్ల లక్ష్మణరావు ,పరమట నాని ,పోతుల బద్రి ,బీర సత్యనారాయణ చిల్లా శ్రీకాంత్ కుంచే సుదీర్ తతితరులు పాల్గొన్నారు ,

## గోపవరంలో రచ్చబండ కోటి సంతకాల సేకరణ

**కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్**



ప్రజాభూమి ప్రతినిధి ఉప్పలగుప్తం

అమలాపురం నియోజక వర్గంఉప్పలగుప్తం మండలం గోపవరం గ్రామంమెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమాన్ని అమలాపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ స్వామి ఆధ్వర్యంలో "రచ్చబండ" కార్యక్రమం రూపంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పలగుప్తం మండల అధ్యక్షులు బద్రి బాబ్జి ,జడ్పీటీసీ గెద్దం సంపదరావు , గోపవరం సర్పంచ్ కుంచె బాబులు ,గ్రామ కమిటీ అధ్యక్షులు కుంచె స్వామి ,ఎంపీటీసీ ఏడుకొండలు ,జిల్లా సెక్రటరీ పొగాకు శ్రీను ,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గెద్దం కిరణ్ కుమార్ ,మరియు కార్యకర్తలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు ,

## రక్తదానం చేస్తే పలువురు ప్రాణాలు కాపాడుతారు...

**రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి...వివేకనంద సేవాసమితి సభ్యులు**



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం


ఏలేశ్వరం మండలంలోని కొండ తిమ్మాపురం గ్రామానికి చెందిన మన్నేపల్లి లక్ష్మి అనే గర్భిణీస్త్రీ కి డెలివరీ ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరం అయింది. ఈ మేరకు వివేకానంద సేవా సమితి సభ్యులు వెంటనే స్పందించి రక్తదాతను ఏర్పాటు చేశారు. మాదాల భార్గవ్ కుమార్ అనే రక్త దాతను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో భార్గవ్ నుండి రక్తం సేకరించి డెలివరీ సమయానికి మన్నేపల్లి లక్ష్మికి రక్తం అందజేయడం జరిగింది. దీనితో ఆయన ఆమె ప్రణాలను రక్షించ గలిగారు.



రక్తదానం చేసిన మాదాల భార్గవ్ కుమార్ న్ని పలువురు అభినందించారు. అలాగే వివేకానంద సేవ సమితి సభ్యులు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను కూడా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు పెండ్యాల రాజు,సారా శ్రీను, ప్రభుత్వ ఆసుపత్రి ఏఎన్ఎం మంగ,లక్ష్మి,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఆదిత్య ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే రాష్ట్రీయ ఏకతా దివాస్ ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




స్వాతంత్ర్య భారత తొలి హోమ్ మంత్రి భారతదేశాన్ని ఏక ఖండంగా తీర్చిదిద్దిన స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని రాజమహేంద్రవరం ఆదిత్య డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు రాష్ట్రీయ ఏకతా దివాస్ ర్యాలీ నిర్వహించారు. ఐకమత్యమే మన బలం విడిపోతే పడిపోతాం, కలిసినడుద్దాం. సమగ్రతే మన గుర్తింపు వంటి నినాదాలతో ప్రారంభమైన ఈ ర్యాలీని ఆదిత్య డిగ్రీ కళాశాలల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, ముఖ్య అతిథి సోషల్ ఎక్టివిటిస్ట్,రెడ్ క్రాస్ సభ్యులు, పి.ఎం.పి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ సిహెచ్ ఫణికుమార్, రెహమాన్,వైస్ ప్రిన్సిపాల్ కే ఆనందరావు, ఎన్ఎస్ఎస్ డీన్ డాక్టర్ జి వి ఎస్.నాగేశ్వరరావు, శిరీష,సునీత లు పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఘనతను గుర్తు చేసుకున్నారు, జాతి మొత్తం సమగ్రతతో ఐకమత్యంగా మెలగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రాం అధికారులు పోలుకొండ సాయి,ఆకుల శిరీష, డాక్టర్ బీహెచ్వీ రమాదేవి సహకరించారు.

# ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్ఎస్ఎంఈల స్థాపనతో యువతకు ఉపాధి.
## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.




ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

ఆత్రేయపురం – ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం డిఆర్డిఏ వెలుగు కార్యాలయంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్ఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమంలో ఆయన ఆర్డీవో శ్రీకర్, డీఆర్డీఏ పీడీ సాయి జయచంద్ర, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, పీఎంఈజీపీ,



పీఎంఎఫ్ఎమ్ఈ జోనల్ మేనేజర్ శ్రీనివాస్, నాబార్డ్ బ్యాంకు మేనేజర్ స్వామి నాయుడు, ఎంపీడీవో వెంకట రమణలతో కల్సి పాల్గొన్నారు. స్థానికంగా లభిస్తున్న ముడి సరుకులతో వ్యాపార యూనిట్లను నెలకొల్పడం వల్ల ఉపాధి లభిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత యువతీ, యువకులు, రైతులు మహిళలు మెరుగైన ఉపాధి అవకాశాలు పొంది స్వయం శక్తితో రాణించినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఆత్రేయపురం పూతరేకులు, మామిడి తాండ్ర మొదలైన యూనిట్ల వల్ల గుర్తింపు లభించిందని వ్యాఖ్యానించారు. మన చుట్టూ లభించే ముడి సరుకు, వనరులకు అనుగుణమైన పరిశ్రమలు స్థాపించడం ద్వారా ఉపాధి అవకాశాలు పొందవచ్చుని, తమతో పాటు మరింతమందికి ఉపాధి కల్పించవచ్చుని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువకులు, మహిళలు, రైతులు గ్రామీణ హస్త కళాకారులను ప్రోత్సహిస్తూ మండలాల వారీగా అవగాహన సదస్సులు నిర్వహిస్తుందని, ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# సమాజ రక్షణకు పోలీసులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయం

## విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.
## అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – సమాజానికి అవసరమైన ప్రతీ సందర్భంలోనూ పోలీసులు అందిస్తున్న సేవలు, చేస్తున్న త్యాగాలు మరువలేనివని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం ఎంకేఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్, అదనపు ఎస్పీ అడ్మిన్ ఏవీఆర్ పిడి ప్రసాద్, కొత్తపేట డిఎస్పీ సుంకరమురళీ మోహన్, సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన పోలీసు




అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో ఎమ్మెల్యే బండారు, ఆకుల రామకృష్ణ కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దేశ సమగ్రత కోసం, రక్షణ కోసం, శాంతి భద్రతల కోసం, ప్రజల ధన, మాన ఆస్తి, ప్రాణ రక్షణ కోసం విధినిర్వహణలో అశువులు ధారపోసిన పోలీసు అమరవీరుల త్యాగానికి సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామని, వారి త్యాగాలకు ఏమి ఇచ్చినా వెలకట్టలేమన్నారు.వారి కుటుంబాలను సైతం లెక్కచేయకుండా మనందరి రక్షణ కోసం పనిచేస్తున్న ఘనత పోలీసులదే అన్నారు. దాడులు జరిగినా, ప్రమాదాలు జరిగినా, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు ఎదురైనా మేమున్నాం ప్రజల రక్షణ కోసం అని ముందు నిలబడేది పోలీసులేనన్నారు. విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు నివాళులర్పించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్త దాన శిబిరంలో ఎస్పీ రాహుల్ మీనా స్వయంగా రక్తదానం చేశారని ప్రశంసించారు. రక్తదాన శిబిరంలో రక్తాన్ని దానం చేసిన పోలీసులను, విద్యార్థులను ప్రశంసించారు. రెండు రోజులు క్రితం వచ్చిన తుఫాను ఇబ్బందుల్లో సైతం పోలీసులు చేసిన సేవలను ఆయన గుర్తుచేశారు. విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఆలమూరు ఎస్సై దివంగత అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ సేవలను గుర్తుచేసుకుని కొనియాడారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ మౌనం పాటించారు. పోలీసు అమరవీరులను స్మరించుకునే కార్యక్రమంలో తనను భాగస్వామిని చేసినందుకు పోలీసుశాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విఆర్ పురంలో ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం

ప్రజాభూమి, ప్రతినిధి, వి. ఆర్.పురం

మండల కేంద్రం విఆర్ పురం గ్రామంలోని స్థానిక ఇందిరా గాంధీ సెంటర్లో దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇందిరాగాంధీ సెంటర్లోనీ ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అండిమేని లీలా కృష్ణ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం అమెరికాకు సామంతరాజ్యం కాదు అని అమెరికన్ వైట్ హౌస్ లో నిక్సన్ కే చెప్పగలిగిన నేతవు నువ్వు, పాకిస్తాన్ సైన్యాన్ని ఆయుధాలను విడిచిపెట్టి మోకాళ్ళపై కూర్చోబెట్టింది నీ ధీరత్వమే, దేశానికి కడుపునిండా అన్నం పెట్టిన హరిత విప్లవం నీవల్లనే సాధ్యం, బ్యాంకులను జాతీయం చేసి, రాజభరణాలను రద్దుచేసి, భూసంస్కరణలను అమలు చేసి పేదలందరికీ కూడు,గుడ్డ, నీడలను కల్పించిన మహానేతవు, ఎదురు ప్రశ్నించి అదే అంగ రక్షకుని తుపాకి గుళ్ళకు బలైపోయిన తల్లివి నీవు, నీకు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నా అని ఇందిరాగాంధీ సేవలను కొనియాడారు. నాడు పేదల అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారనీ, ప్రతి కార్యకర్త ఇందిరాగాంధీ ఆసియా సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంజ రమేష్, మడకం జానయ్య, కడుపు సత్యనారాయణ, తెల్లం సాయిబాబు, మడకం ముత్తయ్య, కుంజా గాంధీ, కారం అశోక్, కారం దేవరాజు, కుంజ దుర్గారావు, సోడి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# రామచంద్రపురంలో మెన్ అండ్ ఉమెన్ బాస్కెట్బాల్ సెలక్షన్

## మంత్రి సుభాష్ తండ్రి సత్యం చేతులమీదుగా ప్రారంభం



రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి.

రామచంద్రపురం బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకృతివెంటి పెర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సీనియర్స్ మెన్ అండ్ ఉమెన్ సెలక్షన్స్ అండ్ ఛాంపియన్షిప్ పోటీలును రాష్ట్ర మంత్రి సుభాష్ తండ్రి సత్యం ప్రారంభించారు. ఈమేరకు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రామచంద్రపురం అసోసియేషన్ , ఏపీ బాస్కెట్బాల్ జాయింట్ సెక్రెటరీ గన్నమని చక్రవర్తి క్రీడాకారులు ఎదుర్కోనే పలు సమస్యలును సత్యం దృష్టికి



తీసుకొచ్చారు.ప్రధానంగా సాయంత్రం వేళలో చీకటి కారణంగా ఇక్కడ పలు ఇబందులు ఎదుర్కొంటున్నారని అందుకు విద్యుత్ లైట్లు కావాలని ఆయనని కోరారు.వెంటనే స్పందించిన సత్యం మైధానంలో లైటింగ్ సమస్య పరిష్కారానికి సత్యం 2 లక్షలు రూపాయలు విరాళంగా ఇస్తానని పనులు ప్రారంభించాలన్నారు.క్రీడాకారులును ప్రోత్సహించే గన్నమని చక్రవర్తి సేవలను ఆయన ఈసంధర్భంగా కొనియాడారు, శుక్రవారం చక్రవర్తి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ కి ఆయన తండ్రి సత్యానికి క్రీడాలపై ఉన్న ఆసక్తితో అడగడమే తరువాయి అన్ని రీతిలో రెండు లక్షలు వెంటనే ఇస్తానని ప్రకటించడంతో అసోసియేషన్ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ,ఆనందంతో క్రీడా స్థలం చప్పట్లుతో మారుమ్రోగింది.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం జనసేన ఇంచార్జీ పోలిశెట్టి చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్,అసోసియేషన్ సభ్యులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యమత్యంతో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

## మంత్రి సుభాష్ తండ్రి సత్యం కూటమి పార్టీ శ్రేణులకు పిలుపు



రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు ఐక్యమత్యంతో సిద్ధం కావాలని కూటమి నేత మంత్రి సుభాష్ తండ్రి సత్యం ఆపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రామచంద్రపురం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రామచంద్రపురం నియోజవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొంథా తుఫాన్



సహాయక చర్యల్లో మంత్రి సుభాష్ ఆదేశాలు మేరకు పార్టీ శ్రేణులంతా సహాయక చర్యలో పాల్గొని సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఇదే ఐక్యత,నూతన ఉత్సాహంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కష్టపడి పని చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోట్లాది రూపాయలు వెచ్చించి చేసిన అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను త్రిప్పి కొట్టాలని సూచించారు. కార్య సాధకుడు, అపార అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మొంథా తుఫాను వల్ల ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా కాపాడుకున్నామని అన్నారు. మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమం గ్రామస్థాయిలో ప్రజలందరికీ తెలిసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే హామీలన్నీ నెరవేర్చి ప్రజల మన్ననలు పొందామని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం, రామచంద్రపురం రూరల్, కాజులూరు, కె గంగవరం మండలాల టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, కొత్తపల్లి శ్రీను బాబు, చావ్వాకుల నారాయణ మూర్తి, మేడిశెట్టి రవి కుమార్, స్వచ్ఛభారత్ డైరెక్టర్ సలాది రమేష్, డిసీలు కృష్ణ చైతన్య, విజయ గోపాలరాజు, నిడదవోలు సుబ్రహ్మణ్యం, పేపకాయల బాబ్జి, పార్టీ నాయకులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

## ముందస్తు ప్రణాళికతో ప్రభుత్వం అప్రమత్తత వల్లే నష్ట తీవ్రత తగ్గింది ....జ్యోతుల నెహ్రూ.



జగ్గంపేట ప్రజాభూమి ప్రతినిధి.

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ యంత్రాంగం ముంతా తుఫాన్ పై ముందస్తు ప్రణాళికలో తో నష్ట తీవ్రత తగ్గిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి తో కలిసిజగ్గంపేటనియోజకవర్గంలో కృష్ణవరం, ఎస్ తిమ్మాపురం, శృంగరాయనిపాలెం, రాజుపాలెం, ముక్కొల్లు గ్రామాలలో పర్యటించి మునిగిపోయిన పంట పొలాలను పరిశీలించి వాలు కాలువ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నన్ను అనేకసార్లు అప్రమత్తం చేయడం జరిగిందని ముఖ్యంగా ఏలేరు ఆయకట్టు ఎలా ఉందని నన్ను అడగడం జరిగిందని గత సంవత్సరం ఇక్కడ భారీ వరదల కారణంగా ఎక్కువ నష్టం జరగడంతో ముఖ్యమంత్రి దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టారని నేను కూడా ఇక్కడ అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ముందస్తు ప్రణాళికలతో నష్ట నివారణ తగ్గించామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏలేరు ఆధునికరణకు కృష్ణావరం నుంచి గోనేడ వరకు రిటర్నింగ్ వాలు కట్టించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, తోట రవి, వీరం రెడ్డి కాశి బాబు, తోట గాంధీ, తూము కుమార్, చదరం చంటిబాబు, కుర్ల చిన్నబాబు, కాళ్ల వెంకటేష్, జ్యోతుల రాంబాబు, బో సుబ్బారావు, ఇరిగేషన్ అధికారులు, పాల్గొన్నారు.



# ప్రత్తిపాడులో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఘనంగా నిర్వహించిన బి జె పి మండల బిజెపి ఇన్చార్జ్ కంద వీరస్వామి



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జన్మ దినోత్సవ పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవం గా ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమం పత్తిపాడు బిజెపి కార్యాలయంలో పత్తిపాడు మండల బిజెపి ఇన్చార్జ్ కందా వీరాస్వామి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సింగిల్ దేవి సత్తిరాజు పాల్గొనడం జరిగింది. భారతదేశ మొట్ట మొదటి హోం శాఖ మంత్రి ప్రధానమంత్రి పదవి ని తృణప్రాయంగా కాదని వదిలేసిన మహనీయుడు దేశంలోని 565 సంస్థానా లని విలీనం చేసి భారతదేశాన్ని ఐక్యం చేసిన మహానుభావుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆయనకి భారతీయ జనతా పార్టీ మండల శాఖ నివాళులర్పిస్తుంది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు తేజేమూర్తుల ఉషారాణి మండల ఉపాధ్యక్షులు ఇంటి వీర నాగేశ్వరరావు సీనియర్ నాయకులు చింతాకుల రామకృష్ణ మోరా కృపానందం కొండి సత్తిబాబు ఇంటి రాంబాబు నక్క శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి మండల కార్యదర్శి పెనుపోతుల రమేష్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సింగిల్ దేవి లక్ష్మి మండల ఉపాధ్యక్షులు మదిని సూర్యప్రకాష్ మహేష్ అనేక మంది కార్యకర్తలు నిర్మాణంలో పాల్గొనడం జరిగింది

# మొంథా తుఫాను పునరావాస దారులకు ప్రభుత్వ సహాయం పంపిణీ

## ఆత్రేయపురంలో పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి నగదు, నిత్యావసరాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
## ఊబలంకలో మత్స్యకారులకు నిత్యావసరాల పంపిణీ




ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

ఆత్రేయపురం – మొంథా తుఫాను కారణం చేత పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు ఆర్థిక సాయం, నిత్యావసర వస్తువులు పంపిణి కార్యక్రమం శుక్రవారం ఆత్రేయపురం మండలంలో ఆత్రేయపురం గ్రామంలో కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందం చేతుల మీదగా జరిగినది. ఈ కార్యక్రమంలో 16 మంది భాదిత కుటుంబాలకు ఆర్థిక సహాయంగా కుటుంబంలో ఒక వ్యకి ఉంటే 1000/- అంతకంటే ఎక్కువ కుటుంబ సభ్యులు ఉంటే 3000/- పంపిణి చేశారు, నిత్యావసర వస్తువులు అయిన 25 కేజీ ల




బియ్యం, ఒక కేజీ కంది పప్పు, 1 కేజీ పంచదార, ఒక లీటరు ఆయిల్, ఒక కేజీ బంగాళా దుంపలు, ఒక కేజీ ఉల్లిపాయలు పంపిణి చేశారు, అదేవిధంగా ఊబలంక గ్రామానికి చెందిన 76 మంది మత్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం, ఒక కేజీ కంది పప్పు, 1 కేజీ పంచదార, ఒక లీటరు ఆయిల్ పంపిణి చేశారు, ఈ కార్యక్రమంలో కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి పి. శ్రీకర్, వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకట రాజు, గ్రామ సర్పంచ్ గెడ్డం సుధారాజు, తహశీల్దార్ టి. రాజేశ్వరరావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యం.భాను గ్రామ రెవెన్యూ అధికారి, రేషన్ షాపు డీలర్లు పాల్గొన్నారు.

# పారిశ్రామిక నైపుణ్య అభివృద్ధి శిక్షణకు సి.ఎస్. సి ఇండియాతో అవగాహన ఒప్పందం




రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామచంద్రపురంలో విద్వాన్ ఆయోగ్ గుర్తింపు పొందిన కౌన్సిల్ ఫర్ స్కిల్స్ కాంపిటెన్సీస్ ఇండియా మధ్య పరస్పర పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అవగాహన ఒప్పందం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. రామకృష్ణ పేర్కొన్నారు . ఈమేరకు శుక్రవారం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విషయాన్ని తెలియజేశారు. కౌన్సిల్ ఫర్ స్కిల్స్ కాంపిటెన్సీస్ సలహాదారు వై. రామ్మోహనరావు ,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ అవగాహన పత్రాలను ఈసందర్భంగా మార్చుకున్నారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ వై. రామ్మోహనరావు మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అంశాల పైన ఇంటర్నెట్ ఆఫ్ థింకింగ్. త్రీడి ప్రింటింగ్, డేటా ఇంజనీరింగ్ రోబోటిక్స్, ఆఫీస్ ఆటోమేషన్ వర్చువల్ రియాల్టీ ,అడ్మిటెడ్ రియాల్టీ తదితర అంశాలపై అవగాహనలో భాగంగా శిక్షణ కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ ఇస్తారని "విద్వానీ ఫౌండేషన్" ద్వారా 21వ శతాబ్దపు ఉపాధి నైపుణ్యాలను ,పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. రామకృష్ణ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని ,భావి భారత పౌరులుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై .పద్మజ గారు, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్. శ్రీనివాస్ , ఎకనామిక్స్ అధ్యాపకులు బి. రవికుమార్ అలాగే సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎన్వి. రమణ విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షునిగా గుత్తా హరి



## ఏపీ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎంపిక

### -ఆమో దించిన అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్

### -జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీభూషణం వెల్లడి

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి, అనంతపురము

అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ "శ్రీశ్రీ కళావేదిక" ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. ప్రముఖ సాహితీవేత్త, అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఆదేశాల మేరకు ఈ కమిటీని నియమించినట్లు శుక్రవారం ఆ సంస్థ జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీభూషణం వెల్లడించారు. అన్ని జిల్లాలకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వివరించారు. ఈ మేరకు జాతీయ కోర్ కమిటీ చర్చించి అనుభవం, సేవాభావం, సమర్థత, నిబద్ధత ప్రాతిపదికన రాష్ట్ర నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏపీ రాష్ట్ర అధ్యక్షునిగా ప్రముఖ కవి, సామాజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్ గుత్తా హరి సర్వోత్తమ నాయుడుకు రెండోసారి అవకాశం కల్పించామన్నారు. జాతీయ ఉపాధ్యక్షునిగా కూడా ఆయన సేవలు కొనసాగిస్తారని స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో అనుబంధ విభాగాలను కూడా పటిష్టం చేసేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపా రు. నూతనంగా ఎంపికైన పూర్తి కార్యవర్గాన్ని ఈశ్వరీభూషణం ప్రకటిం చారు. కొత్త కమిటీ సభ్యుల పూర్తి జాబితాను మీడి యాకు విడుదల చేశారు.



ఆంధ్రప్రదేశ్ లో శ్రీశ్రీ కళావేదిక నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఘనతతో ఏర్పాటు చేసినట్లు సగర్వంగా ప్రకటిస్తున్నామన్నా రు. ఈ కార్యవర్గం ఏకగ్రీ వంగా, సభ్యుల సంపూర్ణ అనుమతితో, సీనియర్, ప్రతిభావంతుల సహకారంతో ఏర్పడిందన్నారు. ఈ కొత్త రాష్ట్ర కమిటీలో సాహిత్య, సాంస్కృతిక, సామా జిక రంగాల ప్రఖ్యాత సీనియర్ నాయకులు చేరడం గొప్ప అదృష్టమన్నారు. వారు తమ ప్రతిభ, అనుభవం, సృజనాత్మక శక్తితో శ్రీశ్రీ కళావేదిక అభ్యుదయానికి, సాహిత్య విస్తరణకు మార్గదర్శకులుగా నిలుస్తారని పేర్కొన్నారు.

రెండోసారి గుత్తా హరి సర్వోత్తమ నాయుడు ఏకగ్రీవంగా ఎన్నిక జాతీయ ఉపాధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమ నాయుడు (అనంతపురము)ను రెండో సారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించారు. రాష్ట్ర గౌరవాధ్యక్షునిగా ప్రముఖ న్యాయవాది, సీనియర్ కవి నరహరి నారాయణ రెడ్డి (కర్నూలు), రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ప్రముఖ విద్యావేత్త, అనువాదకులు డా. పి. రమే ష్ నారాయణ (అనంతపురము), రాష్ట్ర మహి ళా విభాగం అధ్యక్షురాలిగా కవయిత్రి మలేకర్ నాగజ్యోతి (కర్నూలు) ని ఎంపిజేశారు. రాష్ట్ర గౌరవ సలహాదారుగా విద్యాసంస్థల అధినేత కామకోటి ప్రసాదరావు (మదనపల్లి), రాష్ట్ర క్రమశిక్షణా మండలి అధ్యక్షుడిగా ప్రముఖ విద్యావేత్త, రచయిత కొలచిన రామ జగన్నాథ్ (శ్రీకాకుళం), రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గా ప్రముఖ న్యాయవాది, కవి మరువాడ భానోజీ (విశాఖపట్నం) నియమితులయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాయలసీమ ప్రాంతీయ అధ్యక్షుడిగా అరవ జయపాల్ (తిరుపతి), ఉత్తరాంధ్ర ప్రాంతీయ అధ్యక్షునిగా ప్రముఖ విద్యావేత్త, రచయిత డబ్బీరు గోవిందరావుకు అవకాశం దక్కింది.



రాష్ట్ర సమన్వయకర్తగా సి.హెచ్. రవికుమార్ (కృష్ణా), రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా. కె.ఆర్.జి. శేషుకుమార్ (విజయవాడ) లకు చోటు కల్పించారు.

రాష్ట్ర కార్యదర్శులుగా నల్లా నరసింహమూర్తి (కోనసీమ), బివివి సత్యనారాయణ (అమలాపురం), 'అమ్మకవి' కొండేపూడి తాతబ్బాయి (కాకినాడ), ఎస్.వి.వి.ఎస్. ప్రసాద్ (పశ్చిమ గోదావరి), యనమదల సూర్యనారాయణ రాజు (విశాఖపట్నం), సుజయ్ కృష్ణ (ఏలూరు), గొట్టుముక్కల నాసరయ్య (ప్రకాశం), వివిస్ ప్రసాద్ (తణుకు), నూనె రమేష్ (అల్లూరి జిల్లా), రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులుగా బోగెల ఉమా మహేశ్వరరావు (శ్రీకాకుళం), జి.ఎల్.ఎన్. శాస్త్రి (అనకాపల్లి), నియమితులయ్యారు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా బైరపోగు బెన్నమ్మ (కర్నూలు), మహిళా కార్యదర్శులుగా శ్యామల శ్రీహరికోటి (ఏలూరు), సువర్ణ జోషి (కర్నూలు), కరణం విమల (చిత్తూరు), ఇల్లిపిల్ల నాగపావని (విజయవాడ), ఏలూరు ధర్మవతి (భీమిలి) లను ఎంపికజేశారు. రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యదర్శులుగా హరిత (పీలేరు), కోలకొండ వీర నాగేశ్వరయ్య (కర్నూలు) లను నియమించారు.

# నేటి నుండి తులశంబాదేవి వార్షికోత్సవాలు

ప్రజాభూమి, లేపాక్షి:



మండల పరిధిలోని గోపిందేవరపల్లిలో శనివారం నుండి తులసాంభాదేవి వార్షిక మహోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ అర్చకులు చంద్రస్వామి,గ్రామ పెద్దలు తెలిపారు. శనివారం ఉదయం తొమ్మిది గంటలకు ఉపవాస దీక్షతో మహిళలు కలశాల తో గ్రామోత్సవము నిర్వహించి అమ్మవారికి గంగా భిషేకం చేయడం జరుగుతుందన్నారు. 10:30 గంటలకు అమ్మవారికి పంచామృత అభిషేకము నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం 12:30 గంటలకు మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం చేస్తామన్నారు. రాత్రి 8 గంటలకు పౌరాణిక నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. ఆదివారం ఉదయం ఏడున్నర గంటలకు దీపారాధన, మహాగణపతి పూజ, కలశస్తాపన, మహాగణపతి, ఆదిత్యాది నవగ్రహారాధన, పంచామృతాభిషేకాలు ఉంటాయన్నారు. అనంతరం గణపతి, నవగ్రహ, లక్ష్మీనారాయణ, మహాలక్ష్మి స్వరూపిని తులసి దేవి ఆవాహన, మూల మంత్ర హోమాదులు, మహా పూర్ణాహుతి కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉదయం 11:30 గంటలకు మర బొమ్మలు, కీలు గుర్రాలు, మేళ తాళాలు, గురవయ్యల నాట్యాల మధ్యన తులసాంభాదేవి బ్రహ్మరథోత్సవము నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమం చేపడతామన్నారు. రాత్రి ఏడున్నర గంటలకు ఉపవాస దీక్షతో అమ్మవారికి కార్తీక దీపోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత్రి 8:30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సోమవారం ఉదయం ఏడు గంటలకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. తులసాంబా దేవి బంగారు పల్లకి ఉత్సవం ఉంటుందన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు తెలిపారు.

# పట్టుదలతో కృషిచేసి లక్ష్యాన్ని సాధించాలి

### -వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఏదైనా సాధించాలన్న కోరిక గట్టిగా ఉండాలి, అప్పుడే విజయాన్ని సాధించడం తేలిక అవుతుందని స్థానిక వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు పేర్కొన్నారు. లక్ష్యానికి పట్టుదల తోడైతే విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. మార్చి 16వ తేదీ నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో శుక్రవారం పాంచజన్య పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు భవిష్యత్తు ప్రణాళిక, రానున్న పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, క్రమశిక్షణ, పట్టుదల అనే అంశాలపైన పాఠశాల అధ్య క్షులు పాంచజన్య శ్రీనివాసులు ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సీఐ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రపంచంలో చీకటి ఎంత ఏకమైన కూడా ఒక్క దీపం వెలుగును అపలేదని, . అలాగే లక్ష్యానికి సాధించాలన్న పట్టుదల తోడైతే విజయాన్ని ఆపడం ఎవరి తరం కాదన్నారు. బలవంతులుగా చేసే ప్రతి ఆశయాన్ని స్వీకరిస్తూ బలహీనపరిచే అలోచనలు తిరస్కరించాలన్నారు. విజయం సాధించే క్రమంలో ఎన్నో అవాంతరాలు వచ్చినప్పటికీ వాటిని స్వీకరిస్తూ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ముఖ్యంగా నేటి విద్యార్థులు, యువకులు అబ్దుల్ కలాం. స్వామి వివేకానంద లాంటి గొప్ప వ్యక్తులను అదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మరో నాలుగు నెలల్లో విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమవుతాయని, ఈ పరీక్షల్లో విజయం సాధించడానికి పట్టుదలతో కృషి చేయాలన్నారు. పట్టుదలతో కృషి చేసిన వారు లక్ష్యాలకు దగ్గరగా వెళుతూ, పట్టు పట్టి గట్టిగా నిలిచి ప్రతి ఒక్కరి మన్ననలు పొందుతారన్నారు. విద్యార్థి దశ నుండి కష్టపడి చదివే ధ్యాసను పెంచుకోవాలని, అంకితభావంతో, అకుంఠిత దీక్షతో, సమయపాలనతో, ఏకాగ్రచితంతో, క్రమశిక్షణతో ఎంతటి కష్టమైనా లక్ష్యాన్నైనా సాధించవచ్చునని తన జీవితాన్ని ఉదాహరణగా వివరించారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే పదవ తరగతి చాలా కీలకము, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన మార్గంలో కష్టపడి చదవాలని సూచించినారు. రాబోయే నాలుగు నెలల కాలం చాలా విలువైనదని, సక్రమంగా వినియోగించుకుంటే మంచి ఫలితాలతో పై చదువులకు వెళ్లడానికి దోహదపడుతుందని వివరించారు. పాఠశాల యాజమాన్యం ఎంతో కష్టపడి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను, సాంకేతిక విజ్ఞానంతో కూడిన విద్యను అందించడం జరుగుతోందన్నారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నందకుమార్, హె చ్ఎం గాయత్రి, ఏఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏహెచ్ఎంలు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ ఆపరేటర్ చంద్రశేఖర్ కు ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో చంద్రశేఖర్ కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తూ మునిసిపల్ శుక్రవారం పదవీ విరమణ చేయగా ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపల్ కార్యాలయంలో ఇప్పటి వరకు చంద్రశేఖర్ చేసిన సేవలు మరువరానివని, విధుల పట్ల నిస్వార్థ భావం, క్రమశిక్షణతో ఆయన చేసిన సేవలు ఆదర్శమని కొనియాడారు. మిగిలిన శేష జీవితం సుఖ శాంతలతో ఉండాలని, వారి కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఈ. దస్తగిరి, ఆర్.ఓ.విజయ భారతి, జె.ఏ.ఓ. మనోహర్, మేనేజర్ సుధాకర్, విశ్రాంత టి.ఓ. ఆనంద్ రాజ్, ఎంజీఎం హెచ్.ఎం. రంగనాయకులు, మున్సిపల్ ఉద్యోగులు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పట్టణంలోని పలు చోట్ల శుక్రవారం ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అలాగే మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ డీఈ రమేష్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు బండి ఆనంద్ రాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ పాల్గొని మాట్లాడారు. కార్మికుల హక్కుల సాధనలో ఏఐటీయూసీ కృషి ఎనలేనిదన్నారు. స్వాతం త్య్ర సమరయోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఏఐటీయూసీ ఏర్పడిందన్నారు. నాటి నుంచి నేటి వరకు కార్మిక వర్గాల హక్కుల కోసం రాజీ లేని పోరాటాలు చేస్తోందన్నారు. భవిష్యత్తులో కార్మికుల పక్షాన పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు. అలాగే చిలమత్తూరు మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ లో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు.

# గోశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి: డా. జి. శివకుమార్

ప్రజాభూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం మండలం మొహిద్దిన్ సాహెబ్ పల్లె సమీపంలోని శ్రీ పెంచల నరసింహస్వామి గోశాల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆర్ఎంపి వైద్యుడు మరియు గోశాల ట్రస్ట్ సభ్యుడు డాక్టర్ జి. శివకుమార్ అభిలషించారు శుక్రవారం గోశాల ఆవరణలో ఆయన మాట్లాడుతూ, "దాతల సహకారంతో ఇప్పటివరకు గోమాతల కోసం మంచినీటి బోరు, విద్యుత్, ట్రాన్స్ఫార్మర్ వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేశాము. అయితే వర్షాకాలంలో గోమాతలకు సరైన వసతి సౌకర్యం లేక అవి ఇబ్బందులు పడుతున్నాయి. అందుకే రేకుల షెడ్ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలి" అని తెలిపారు ఈ సందర్భంగా ట్రస్ట్ అధినేత నరసింహ స్వామి మాట్లాడుతూ, "గోశాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందిస్తున్నారు. వర్షాకాలంలో గోమాతల సంరక్షణకు తగిన వసతులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రేకుల షెడ్ నిర్మాణం కోసం గుట్ట మైదానంలో చదును పనులు జరుగుతున్నాయి. ఈ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి" అని కోరారు.

# శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థి ప్రతిభ

### - జిల్లా స్థాయి చెస్ పోటీల్లో విజయం

### - కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

అక్టోబర్ 30న నిర్వహించిన ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి అండర్–17 బాలికల చెస్ పోటీలలో స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థిని తలారి తనుశ్రీ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యిందని పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి ప్రతిభను ప్రశంసిస్తూ మనీ ప్రైజ్ ను బహుమతిగా అందజేశారు. అనంతరం చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 7 నుండి 9 వరకు పార్వతీపురం మన్యం జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ టోర్నమెంట్లో తలారి తనుశ్రీ పాల్గొననుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లోనూ రాణించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విజయంలో సహకరించిన ఉపాధ్యాయులు మరియు పిఈటీ మాస్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# పాఠశాల ఆట స్థలంలో కిచెన్ షెడ్ నిర్మాణం చేపట్ట రాదు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆట స్థలంలో సెంట్రల్ కిచెన్ షెడ్ నిర్మాణం చేపట్ట రాదని ఆయా విద్యార్థుల సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, రాజకీయ నాయకులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంకు సంబంధించి ఒకే చోట వంటలు చేసి ఆయా పాఠశాలలకు భోజనం పంపేందుకు సెంట్రల్ కిచెన్ షెడ్లు నిర్మించేందుకు అక్షర పాత్ర సంస్థకు ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు శుక్రవారం సెంట్రల్ కిచెన్ షెడ్ నిర్మాణ కమిటి సభ్యులు స్థల సేకరణకు వేంపల్లెకు వచ్చారు.

వేంపల్లెలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు సంబంధించిన ఆట స్థలంలో సెంట్రల్ కిచెన్ షెడ్ నిర్మాణం చేపట్టాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉపాధ్యాయ సంఘాల నేతలు, విద్యార్థి సంఘాల నేతలు, టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి కలిసి సెంట్రల్ కిచెన్ షెడ్ కమిటీ సభ్యులైన డిఇఓ షంషుద్దీన్, పిడి విజయ కుమార్, ఎంఇఓ స్టాలిన్ ఐజాక్ లతో చర్చించారు.

వేంపల్లెలోని జిల్లా పరిషత్ ఆట స్థలంలో జోనల్ మీట్ లకు సంబంధించిన క్రీడా పోటిలు జరుగుతుంటాయని చెప్పారు. పులివెందుల నియోజకవర్గంలోనే ఇంత ఆట స్థలం ఎక్కడ లేదని కాబట్టి ఇలాంటి ఆట స్థలంలో సెంట్రల్ కిచెన్ షెడ్ నిర్మిస్తే విద్యార్థులకు ఆటంకంగా ఉంటుందని చెప్పారు. వేంపల్లె ప్రజల తరుపున పాములూరులో కిచెన్ షెడ్ నిర్మాణం చేయాలని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అధికారుల దృష్టికి తెచ్చారు. పాములూరు, తాళ్లపల్లె గ్రామాల్లో ఉన్న పాఠశాలలో సెంట్రల్ కిచెన్ షెడ్ నిర్మాణంకు అనువైన స్థలం ఉందని చెప్పారు. పాములూరు గ్రామంలోని పాఠశాలలో నిర్మాణం చేపట్టితే అక్కడ నీటి వసతి కూడ ఉందని కాబట్టి అప్రాంతంలో సెంట్రల్ కిచెన్ షెడ్ నిర్మాణం చేపట్టాలని కోరారు.

# ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

### పోలీసుల ఆధ్వర్యంలో త్రీ కే రన్

ప్రజాభూమి, పులివెందుల



ఉక్కుమనిషిగా పేరుగాంచిన ఒకే ఒక వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ట్రాఫిక్ సిఐ హాజీవలి అన్నారు. శుక్రవారం స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ని పురస్కరిం చుకొని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్,పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సీఐ హాజీవల్లి త్రీ కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా స్థానిక జేఎన్టీయూ కళాశాల నుంచి సీఐ హాజీవ్ వలీ, ఎస్ఐ విష్ణు నారాయణ, ట్రైనీ ఎస్ఐ సుబహాన్ లు విద్యార్థులతో కలిసి త్రీకే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ త్రీ కే రన్ కార్యక్రమం జేఎన్టీయూ కాలష కళాశాల నుంచి రింగ్ రోడ్ మీదుగా సాగింది. అనంతరం సిఐ హాజీవలి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధు డు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ని రాష్ట్రీయ ఏకతా దీవస్ గా జరుపుకుంటారని ఆయన గుర్తు చేశారు గుర్తుచేశారు. స్వాతంత్ర పోరాటంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించాడని, దేశ సమగ్రతకు పటేల్ చేసిన కృషి వలన ఆయనకు ఉక్కు మనిషి అనే బిరుదు లభించిందని ఆయన తెలిపారు.ఆయన ధైర్యం, క్రమశిక్షణ,దేశభక్తి భారతదేశ చరిత్రలో చిరస్మరణీయముగా నిలిచిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ అధ్యాపకులు విద్యార్థులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు చిన్న వయసులోనే దేశ భక్తిని అలవరచుకోవాలి

### - సీఐ టి.నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె



విద్యార్థులు చిన్న వయసులోనే దేశ భక్తిని, ఐక్యతా స్ఫూర్తిని అలవరచుకోవాలని సీఐ.టి. నరసింహులు తెలిపారు. శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని వేంపల్లిలో ఐక్యతా పరుగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు సీఐ. నరసింహులు తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ నుండి హనుమాన్ జంక్షన్ వరకు ఐక్యతా పరుగును నిర్వహించారు. అనంతరం సీఐ. నరసింహులు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచారని, ఆయన చూపిన మార్గంలో నేటి తరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు దేశ భక్తి, ఐక్యతా స్ఫూర్తిని మనసులో నింపుకోవాలని, చిన్న వయసులోనే సమాజ సేవా భావం పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం సీఐ. నరసింహులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు కలిసి పోలీస్ స్టేషన్ వద్ద సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# చేనేత మగ్గం గుంతలను పరిశీలించిన జనసేన నేత



జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శికి వినతి పత్రాన్ని అందిస్తున్న చేనేత కార్మికులు

ప్రజాభూమి ఒంటిమిట్ట:

సిద్ధవటం మండలంలోని మాధవరం-1 పరిధి పార్వతీపురంలోని చేనేత కార్మికుల మగ్గం గుంతలను శుక్రవారం జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాలరామయ్య పరిశీలించారు. బాధితుల వినతి మేరకు చేనేత కార్మికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మగ్గం గుంతల్లోకి నీరు చేరింది.

దీంతో సామాగ్రి దెబ్బతినడమే కాకుండా కూలి పనులు కూడా నిలిచిపోయాయన్నారు. ఈ కారణంతో కుటుంబ పోషణ భారంగా మారి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి చేనేత కార్మికులను ఆదుకునే దిశగా చర్యలు చేపడతామని రామయ్య తెలిపారు.

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఐక్యతా సారథి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా శుక్రవారం బాల యేసు డిగ్రీ ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామి రెడ్డి తదితరులు పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత హోం శాఖ మంత్రిగా 562 దేశీయ రాచరిక రాష్ట్రాలను భారత దేశంలో విలీనం చేసిన ఐక్యతా సారథి పటేల్ అని, ఆయన ఐకమత్య భావనలను ప్రతి గుండెల్లో నిండుగా, మెండుగా నిలుపుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రిన్సిపాల్ డాక్టర్. జియావుల్లా ఖాన్ ప్రోగ్రాం అధికారి అశ్వర్థ నారాయణ విద్యార్థులచే భారత దేశ ఏకత, అభివృద్ధి, శాంతి కోసం నా వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే రెండవ యూనిట్



ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం సంజీవ రాయని పల్లెలో కూడా పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయులు దేవి ప్రసన్న, ఉపాధ్యాయురాలు రజని, పటేల్ కు నివాళులు అర్పించారు.

ప్రోగ్రాం అధికారి హరీష్ ఆధ్వర్యంలో గ్రామంలో ఐక్యతా ర్యాలీని నిర్వహించారు. గ్రామంలోని దేవాలయం వద్ద, నీటి ట్యాంకుల దగ్గర స్వచ్ఛతను చేపట్టి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ పనితీరుపై మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష

## బెల్ట్‌షాపులపై దాడులు మరింత బలంగా చేయాలని ఆదేశం సురక్షా యాప్‌కి ప్రజల నుండి విశేష స్పందన లభించిదన్న మీనా



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పనితీరు పట్ల మంత్రి కొల్లు రవీంద్ర సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల్లో అవగాహన పెంచడంలో, అక్రమ మద్యం నిర్మూలనలో శాఖ తీసుకుంటున్న చర్యలను మంత్రి ప్రశంసించారు.మంత్రి మాట్లాడుతూ, "ప్రభుత్వం చేపట్టిన సురక్షా యాప్ ద్వారా ప్రజలు స్వయంగా తమ మద్యం నిజమైనదో కాదో తెలుసుకుంటున్నారు. ఇది మంచి మార్పు. అక్రమ మద్యం, బెల్ట్‌షాపులపై దాడులు మరింత తీవ్రంగా చేయాలి" అని అన్నారు. అన్ని జిల్లాల్లో కఠినంగా చట్టాన్ని అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు.సురక్షా యాప్‌కి ప్రజల విశేష ఆదరణ: మీనా సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ( జి ఏ డి- పొలిటికల్, అబ్కారీ, మైనింగ్) ముఖేష్‌కుమార్ మీనా, అబ్కారీ కమీషనర్ చామకూరి శ్రీధర్ ఎక్సైజ్ శాఖ పనితీరు గురించి వివరించారు. ప్రభుత్వం ప్రారంభించిన ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ కి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని చెప్పారు. అక్టోబర్ 30 నాటికి ఈ యాప్ 1.69 లక్షల డౌన్‌లోడ్లు, 4,60,415 బాటిల్ స్కాన్లు నమోదయ్యాయని తెలిపారు. ప్రతి మద్యం దుకాణం, బార్‌లలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి షాపు ద్వారా 1,000 కర పత్రాలు పంపిణీ చేయడంతో పాటు రెండు పోస్టర్లు ప్రదర్శించారని అధికారులు వివరించారు. యాప్ ద్వారా స్కాన్ చేసిన తర్వాతే బాటిల్ విక్రయం జరగాలని అన్ని రీటైల్ దుకాణాలకు సూచనలు జారీ చేసినట్టు తెలిపారు.25 జిల్లాలు ఐడీ మద్యం రహితంగా ప్రకటింపుఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ నావోదయం 2.0 కార్యక్రమం పురోగతిని వివరించారు. రాష్ట్రంలోని 25 జిల్లాలను ఇప్పటికే ఐడీ లిక్కర్ రహితంగా ప్రకటించినట్టు తెలిపారు. త్వరలో కాకినాడ జిల్లా కూడా అదే స్థాయిని చేరుకుంటుందని చెప్పారు. ఇటీవల బయటపడిన కల్తీ మద్యం రాకెట్ కేసు దర్యాప్తు కూడా కొనసాగుతుందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.అధికారుల కృషికి మంత్రి ప్రశంసమంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, న్యాయబద్ధమైన వ్యాపార రక్షణే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. టెక్నాలజీ ఆధారంగా పారదర్శకతను పెంపొందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ఎక్సైజ్ శాఖ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో కార్తిక మాస పూజలు.. అందరినీ ఆకట్టుకున్న కోలాట ప్రదర్శనలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:

కడప జిల్లా పోరుమామిళ్ల మండలం బ్రాహ్మణవీధిలో వెలసిన శ్రీ బాల త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానమునందు కార్తీకమాసం పురస్కరించుకొని ప్రదోష వేళలో శ్రీ బాల త్రిపుసుందరి కోలాట బృదంచే నృత్య ప్రదర్శన ఆంగరంగా వైభావంగా నిర్వహించడం జరిగినది ఆలయ అర్చకులు ప్రధాన కార్యదర్శి కె. మధుశర్మ మాట్లాడుతు కార్తీక శుక్రవారం కావున ప్రాతః కాలము సుప్రభాతసేవ,స్వామి వారికీ సామూహిక పంచామృతాలతో అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించడం జరిగినది తదుపరి స్వామి అమ్మవార్ల దర్శనం ప్రారంభం అయినది భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు భక్తులకు కోలాట నృత్య ప్రదర్శన ఎంతో కనివిప్పుగా జరిగింది దింతో ఆలయం ఓం నమః శివాయ అనే నామంతో శైవ క్షేత్రం భక్తి భావనతో విరాజిలింది అనేకమంది మహిళలు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించుకొని తమ మనసులోని భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సత్యనారాయణ రెడ్డి, చిలేకాంపల్లి నాగేశ్వర్ రెడ్డి, ద్వారకచర్ల విజయభాస్కర్ రెడ్డి గొంగల్ రెడ్డి రామిరెడ్డి, ఆలమూరి మురళి, శ్రీకాంత్, శ్రీను, సునీల్ పాల్గొనడం జరిగింది.



## వైద్య కళాశాల ప్రైవేటీకరణతో పేద విద్యార్థులు కు వైద్య విద్యను పొందే అవకాశం కోల్పోతారు

-వైఎస్ఆర్సిపి కన్వీనర్ నాగేళ్ళ సాంబశివారెడ్డి

ప్రజాభూమి ,వేముల

వైఎస్ఆర్సిపి అధినేత మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేర కు, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు , మండలంలోని నల్లచెరువు పల్లె గ్రామంలో మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని , మండలంలోని కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి, మండలం జడ్పిటిసి బైపు రెడ్డి, ఎంపీపీ చల్ల గంగాదేవి వెంకటనారాయణ, ఆధ్వర్యంలో నిర్వహించారు. నల్లచెరువు పల్లెలో ప్రజలతో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే జరిగే నష్టాల గురించి వివరించి వారితో స్వచ్ఛందంగా సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా సాంబశివారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులు భవిష్యత్తు కోసం 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఐదు మెడికల్ కాలేజీలు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం పాలనలో మిగతా మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి,గంగిరెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి. కంబటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యత సంబరాలు -ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారముగా వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో జరిగే ప్రత్యేక శిబిర కార్యక్రమాలలో భాగంగా మూడవ రోజు తంగేడుపల్లి గ్రామం లో జాతీయ ఐక్యత సంబరాలు జరిపినట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.ఓబుల్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్




కార్యదక్షత, కార్యదీక్షత, దృఢసంకల్పం, దార్శనికతను అలవర్చుకోవాలని తెలియజేశారు. అనంతరం స్కూల్ అధ్యాపకుడు రాఘవరెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత విశేషాలను, ఆయన చేసిన త్యాగాలను, ఆయన దేశ ఐక్యత కొరకు చేసిన కార్యములను తెలియజేశారు. గ్రామ ప్రజలతో కలసి పురవీధుల గుండా ఐక్యత ర్యాలీని జరిపించి ప్రజలను ఉత్తేజపరచారు.ఈ కార్యక్రమంలో భాగంగా పురవీధులలో మొక్కలను నాటడము జరిగినది. ఈ కార్యక్రమంలో హెచ్ఎమ్ షమీనా భాను, ఎమ్మెల్ హెచ్పి. సంధ్య తదితర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ గౌరీదేవి కార్తీక మహోత్సవాలు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలో వెలసిన శ్రీ గౌరీదేవి ఆలయంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 1వ తేది నుండి 5వ తేది వరకు కార్తీకమాసం మహోత్సవాలు ఘనంగా జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కులాయప్ప, కటిక చంద్రశేఖర్ లు మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు శ్రీ గౌరీదేవి వివిధ దేవతా అవతారంలో దర్శనమిస్తారని తెలిపారు. ఇందులో భాగంగా ఆలయంలో నేడు ఉదయం గౌరీదేవికి భక్తీ శ్రద్దలతో అభిషేకం నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున మండల ప్రజలు శ్రీ గౌరీదేవి ని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని కోరారు.

## అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఘనంగా కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాభూమి పోరుమామిళ్ల :




కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోరుమామిళ్ల పట్టణంలో శుక్రవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.వి. కొండారెడ్డి పోలీస్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది, విధి నిర్వహణలో భాగంగా తన ప్రాణా త్యాగం చేసినటువంటి పోలీసు అమరవీరుల గౌరవార్థం పోరుమామిళ్ల పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణంలోని యువత, ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగులు, మాజీ ఆర్మీ సభ్యులు గ్రామ పెద్దలు వ్యాపారస్తులు రాజకీయ ప్రముఖులందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ పోరుమామిళ్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాస సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.వి. కొండారెడ్డి ధన్యవాదములు తెలియజేశారు.

## అట్టహాసంగా పి.ఏ నవీన్ వివాహ వేడుకలు

### వేడుకలలో పాల్గొన్న జగ్గయ్యపేట,నందిగామ వైసిపి ఇన్చార్జీలు తన్నీరు నాగేశ్వరరావు, మొండితోక జగన్మోహనరావు లు

ప్రజాభూమి ,జగ్గయ్యపేట

జగ్గయ్యపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు వ్యక్తిగత కార్యదర్శి నవీన్ వివాహ వేడుకలలో జగ్గయ్యపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు, నందిగామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మొండితోక జగన్మోహన్రావు లతో సహా పలువురు ప్రముఖులు నేతలు పాల్గొని నూతన వధూవరులు నవీన్ దంపతులకు శుభాకాంక్షలు అందించారు.జగ్గయ్యపేట పట్టణం నేషనల్ హైవే పక్కన పి.వి.ఆర్. ఫంక్షన్ హాల్ నందు జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు గారి పి.ఏ జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన మోరే వెంకటేశ్వరరావు (ఛత్రాజీ) - ధనలక్ష్మి గార్ల దంపతుల కుమారుడు నవీన్ వివాహ వేడుకకు మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావు రాష్ట్ర స్టూడెంట్ విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ రవిచంద్ర , జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జి తన్నీరు నాగేశ్వర రావు, తన్నీరు సుధారాణి దంపతులుఅక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ విభాగా అధ్యక్షులు కొమ్మినేని రవిశంకర్, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజున్నిసాబేగం, రాష్ట్ర ఎం.పీ.పీల సంఘం అధ్యక్షులు మార్కపూడి గాంధీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పసుపులేటి సత్య శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు,రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కాటేపల్లి రవి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్, ప్రముఖ న్యాయవాది నెల్లిబండ్ల రాజు జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు, ఎం.పీ.టీ.సీ కాకాని స్రవంతి-హరి స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పరారీలో ఉన్న ముద్దాయి అరెస్టు బంగారు సరుడు మోటార్ బైకులు స్వాధీనం

సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు




ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని మల్లకత్తువ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తున్న సందర్భంగా అనుమాన స్పదంగా ఉన్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్దాయిని విచారించగా ప్రకాశం జిల్లా ఈతముక్కల గ్రామానికి చెందిన దర్శినాల ఏడుకొండలు గా గుర్తించామని పేర్కొన్నారు. ముద్దాయి వద్ద 35 గ్రాముల బంగారు సరుడు తో పాటు హీరో గ్లామర్ మోటార్ బైక్ లో గిద్దలూరు వైపు వస్తూ ఉండగా పోరుమామిళ్ల మల్ల కత్తువ చెక్ పోస్ట్ వద్ద నేను కలసపాడు సబ్ ఇన్స్పెక్టర్ తిమోది మరియు సిబ్బంది ముద్దాయిని అరెస్టు చేసి అతని వద్దనుండే ఒక బంగారు తాళిబొట్టు సరుడు బరువు సుమారు 35 గ్రాములు, రెండు మోటర్ సైకిల్ సెల్ఫోన్ స్వాధీన పరచుకున్నామని తెలియజేశారు. ఇతను మైదుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య శాఖ ఉద్యోగి కి పులివెందుల ఎన్జీజివోస్ సభ్యత్వం

ప్రజాభూమి, పులివెందుల




ఎన్జీజివోస్ పులివెందుల అసోసియేషన్ సభ్యుని గా పని చేయుటకు గతం లో అసోసియేషన్ నుంచి తొలగించ బడిన పులివెందుల వైద్య శాఖ ఉద్యోగి నరేష్ అభ్యర్థన మేరకు కడప జిల్లా ఎన్జీజివోస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు సభ్యత్వం కల్పించారు. శుక్రవారం కడప జిల్లా ఏపీ ఎన్ జి జి వో కార్యాల యం లో జరిగిన కార్యక్రమంలో నరేష్ మాట్లాడు తూ తాను గత 12 సంవత్స రాల నుండి వ్యక్తి గత కారణాల వల్ల సంఘానికి దూరంగా ఉన్నానన్నా రు. ఎన్జీజివోస్ సంఘము లో పని చెయ్యాలిఅనే ఆసక్తితో గత నెలలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు కు దరఖాస్తు పెట్టాకోవడం జరిగినదన్నారు. జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు నామీద నమ్మకంతో నాకు సభ్యత్వం ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, సెక్రెటరీ నిత్యపూజయ్య,రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్,ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ లకు కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే తనకు ఎలాంటి భాధ్యతలు అప్పగించినా అధిష్టానం సూచనల మేరకు నా కర్తవ్యాలను త్రికరణశుద్ధి గా నిరవేరుస్తానని నరేష్ తెలిపారు.

## వార్డులలో సమస్యలు లేకుండా చూడాలి సామాన్యులపై భారం లేకుండా చూడాలి

### మున్సిపాలిటీకి ప్రభుత్వంనుండి ఒక్క రూపాయి రాలేదు వీధిలైట్లు, యూజీడీ, మంచి నీటి సమస్యలు లేకుండా చూడాలి మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీలోని సామాన్యప్రజలపై భారం లేకుండా చూడాలని..పన్నులను పెంచి ఇబ్బందులకు గురిచేయవద్దని మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో మున్సిపల్ కమీషనర్ రాముడు అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం శుక్రవారంనిర్వంచారు. ఈ సమావేశానికి మున్సిప ల్ చైర్మెన్ వరప్రసాద్ తోపాటు మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ హాఫిజ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎజెండా చదివి వినిపించారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆధాయం పెరిగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సకాలంలో ఇంటిపన్నులు, ఇతర పన్నులను చెల్లించే విధంగ చూడాలన్నారు. సామాన్య ప్రజలపై భారంలేకుండా చూడాలన్నారు. అమాంతంగా ఇన్నుపన్నులు 33శాతం జీఎస్టీ తగ్గిస్తామని చెప్పి పెంచితే ఇబ్బందులు పడుతారన్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. మున్సిపల్ అధికా రులు వార్డుల్లో సమస్యలు ఉంటే ఆవార్డులోని కౌన్సిలర్కు తెలియజేయలన్నారు. యూజీడీ సమస్యలు లేకుండా చూడాలన్నారు. పగిలిపో యిన యు జి డి మూతలను ఏర్పాటుచేయాలన్నా రు. వీధిలైట్ల నిర్వహణ చేపట్టాలన్నారు. మంచినీ టి సమస్యతలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలని సూచించారు. కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్ అడిగిన ప్రశ్నకు కమిషనర్ 2024 నుంచి ఇంత వరకు మున్సిపాలిటీకి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక రూపాయి కూడా ఇవ్వలేదని కమిషనర్ తెలిపారు.